నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 08, జూన్ 2026 16 పేజీలు




2వ పేజీ...

## శ్రీ స్వామి వారిని దర్శించుకున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**యాదగిరిగుట్ట జూన్ 07, (ప్రభాత వార్త):** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం లో ఆది వారం శ్రీ స్వామి అమ్మవార్లను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు పూలమాలతో స్వాగతం పలికారు. ముందుగా ఆయన దయ స్తంభం వద్ద గల బలిపీఠానికి



# వ్యర్థాల నిర్వహణ.. యాజమాన్యాలదే





- మార్గదర్శకాలు జారీ చేసిన ప్రభుత్వం
- సర్వే చేస్తున్న అధికారులు
- నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానా
- ప్రతి ఏటా జూన్ 30న వార్షిక నివేదికలు సమర్పించాలి
- మున్సిపాలిటీల్లో వార్డు అధికారుల కొరత
- ఉమ్మడి నల్గొండ జిల్లాలో 18 మున్సిపాలిటీల్లో 100 వార్డు అధికారుల పోస్టులు ఖాళీ
- ఉన్నవారికే అదనపు బాధ్యతలు

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** పురపాలక సంఘాల పరిధిలో రోజురోజుకు జనాభా పెరిగిపోతుంది. గ్రామాల్లో పనులు దొరకక పట్టణాలకు వలస వస్తున్నారు. పట్టణాల్లో వివిధ రకాల వ్యాపార, వాణిజ్య సంస్థలు, హోటల్స్, పరిశ్రమలు, విద్యా సంస్థలు పెద్ద సంఖ్యలో ఉంటాయి. ఎక్కడో ఒకచోట పనులు చేసుకుంటూ జీవనాన్ని సాగిస్తుంటారు. దీంతో పట్టణాలకు వలస వచ్చే వారి సంఖ్య పెరుగుతుంది. అంతేకాకుండా పురపాలక సంఘాల పరిధిలో వ్యర్థాలు కూడా అధికంగానే విడుదలవుతున్నాయి. ఎక్కడపడితే అక్కడ వ్యర్థాలు వేయకుండా ప్రభుత్వము మార్గదర్శకాలు జారీ చేసింది. పురపాలక సంఘాల్లో ప్రతిరోజు ఎక్కువగా వ్యర్థాలు విడుదల చేసే బహుళ అంతస్తులు, వ్యాపార సంస్థలు ఇకనుంచి స్థానికంగానే కంపోస్టు తయారు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ప్రభుత్వము ఘన వ్యర్థాల నిర్వహణ2026 పై మార్గదర్శకాలు జారీ చేసింది. మున్సిపాలిటీలలో బల్క్ వేస్ట్ జనరేటర్ లను గుర్తించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో బల్దియా అధికారులు బి డబ్ల్యూ జి కింద ఏ ఏ వ్యాపార సంస్థలు, అపార్ట్మెంట్లు వస్తాయో గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు . ఎన్ని బీడబ్ల్యూజిలు ఉన్నాయో సర్వే చేసి ఆన్లైన్లో నమోదు చేస్తున్నారు.పురపాలక సంఘాలలో పెద్ద హోటల్స్, అపార్ట్మెంట్స్, ఆసుపత్రులు,

2 లో..



2 లో..

# ఎవరి వాటాలు వారికి

- యాదాద్రిలో 'నల్ల' మట్టి సామ్రాజ్యం!
- మట్టి మాఫియా రాజ్యం...
- చోద్యం చూస్తున్న శాఖలు!
- నల్ల మట్టితో నల్లధనం...
- ఖజానాకు భారీ గండి!
- పగలు అనుమతులు... రాత్రి దోపిడీలు!
- మట్టిని మింగేస్తున్న మాఫియా...
- మౌనంగా అధికారులు!
- యాదాద్రిలో సహజ సంపద దోపిడీ!
- అక్రమ మట్టి రవాణా... అడ్డుకట్టేదెవరు?
- రోడ్ల ధ్వంసం... ప్రకృతి విధ్వంసం...

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** జిల్లాలో అక్రమ మట్టి తవ్వకాలు, రవాణా వ్యవహారం రోజురోజుకూ విస్తరిస్తూ సహజ వనరుల పరిరక్షణ, ప్రభుత్వ ఆదాయం, పర్యావరణ భద్రత, భూగర్భ జలాల సంరక్షణ వంటి కీలక అంశాలపై తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వ అనుమతుల మాటున, కొన్నిచోట్ల పూర్తిగా అనుమతులు లేకుండానే కోట్ల రూపాయల విలువైన మట్టి రాత్రికి రాత్రే జిల్లా సరిహద్దులు దాటిపోతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో ప్రజలు, రైతులు, ప్రజాప్రతినిధులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధి త శాఖల నుంచి ఆశించిన స్థాయిలో చర్యలు కనిపించకపోవడంతో అక్రమార్కులు మరింత రెచ్చిపోతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.జిల్లాలోని పలు మండలాల్లో వ్యవసాయ భూములు, చెరువుల కట్టలు, వాగుల పరిసరాలు, కుంటలు, ప్రభుత్వ ఖాళీ భూములు, పోరంబోకు



2వ పేజీలో..

# హైటెక్స్‌లో కళకళలాడిన త్రెడ్ పోచంపల్లి

- చివరి రోజు సందర్శకులతో కిక్కిరిసిన చేనేత ప్రదర్శన
- పోచంపల్లి చేనేతకు ప్రపంచ స్థాయి గుర్తింపు
- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిస్టాల్

**నిర్వాహకులకు సర్టిఫికెట్లు ప్రదానం**

## వ్యర్థాల నిర్వహణ యాజమాన్యాలదే

### మొదటి పేజీ తరువాయి..

షాపింగ్ మాల్స్, విద్యాసంస్థలు అధిక మొత్తంలో వ్యర్థాలను విడుదల చేసింది ఇక నుంచి యజమానులే సొంతంగానే వ్యర్థాలను ప్రాసెస్ చేయాల్సి ఉంటుంది. కళ్యాణ మండపాల్లో కూడా భారీగా వచ్చే ఆహార పదార్థాలు మురుగు కాలువల్లో కలపకుండా చర్యలు తీసుకోవాలి. తడి, పొడి, శానిటరీ హానికరమైన చెత్తను వేరు చేయాలి. రిజిస్టర్లు ఏర్పాటు చేసుకొని ప్రతిరోజు వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. నిబంధనలు ఉల్లంఘిస్తే పెద్ద మొత్తంలో జరిమానాలను విధించనున్నారు. చర్యలు తీసుకునే అధికారం మున్సిపల్ కమిషనర్లకు ప్రభుత్వం అప్పగించింది. ప్రతి సంవత్సరం జూన్ 30లోగా వార్షిక నివేదికను మున్సిపల్ కమిషనర్లు ప్రభుత్వానికి సమర్పించాలి. సూర్యాపేట జిల్లాలో ఐదు మున్సిపాలిటీల పరిధిలో 253 బహుళ అంతస్తుల భవనాలు ఉన్నాయి. 93 బార్ అండ్ రెస్టారెంట్లు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 8 మున్సిపాలిటీల పరిధిలో 318 బహుళ అంతస్తులు భవనాలు, 101 బార్ అండ్ రెస్టారెంట్లు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు పురపాలక సంఘాల పరిధిలో 215 బహుళ అంతస్తుల భవనాలు, 93 బార్ అండ్ రెస్టారెంట్లు ఉన్నాయి. పట్టణాలలో అధిక మొత్తంలో వ్యర్థాలు విడుదల చేసే సంస్థల యాజమాన్యాలు వ్యర్థాల నిర్వహణ చేయడంలో నిరక్ష్యం చేస్తున్నారని విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో వ్యర్థాలను మురుగు కాల్వలలో పడవేస్తున్నారు. దీంతో సమస్యలు ఏర్పడుతున్నాయి. ఈ క్రమంలో వ్యర్థాల నిర్వహణలో యాజమాన్యాలనే బాధ్యత చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వము నూతన విధానాన్ని ప్రవేశపెట్టింది. 20వేల చదరపు మీటర్లు అంతకంటే ఎక్కువ విస్తీర్ణంలో ఉన్న వ్యాపార సముదాయాలు, బహుళ అంతస్తుల భవనాలు, ప్రతిరోజు 40 వేల లీటర్ల కు పైగా నీటిని వినియోగించే సంస్థలు, రోజు 100 కిలోల కన్నా ఎక్కువ ఘన వ్యర్థాలను ఉత్పత్తి చేసే సంస్థలు వీటి కిందికి వస్తాయి. అధికారులు పట్టణాలలో వ్యర్థాలు విడుదల చేసే సంస్థలు ఎన్ని ఉన్నాయో సర్వే చేస్తున్నారు. ఆ తర్వాత గుర్తించి యాజమాన్యాలకు తగిన సూచనలు ఇవ్వడంతో పాటు ప్రభుత్వానికి నివేదిక పంపనున్నారు. వ్యర్థాలతో పట్టణాల్లో సమస్యల ఉత్పన్నం కాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా పురపాలక సంఘాల్లో సరిపడా వార్డు అధికారులు లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. 2024 డిసెంబర్లో గ్రూప్ 4 ద్వారా వార్డు అధికారులను ఎంపిక చేశారు. ఒక్కొక్క వార్డుకు ఒక వార్డు అధికారి ఉండాలని నిబంధనలు విధించి నియమించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అన్ని వార్డులకు సరిపడాధికారులు లేరు. దీంతో ఆయా అవార్డులలో సమస్యలు ఏర్పడుతున్నాయి. పురపాలక సంఘాల్లో వార్డుల ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వము వార్డు అధికారుల నియామకం చేపట్టింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నల్లగొండ కార్పొరేషన్ మినహా మిగిలిన 18 మున్సిపాలిటీలలో 416 వార్డులు ఉన్నాయి. 316 మంది మాత్రమే వార్డు అధికారులు ఉన్నారు. 100 పోస్టులు ఖాళీగా ఉండటంతో కొత్తగా వార్డు అధికారులను నియ మించడంలో ప్రభుత్వము జాప్యం చేస్తుంది. వార్డు అధికారులు లేని వార్డుల్లో బిల్ కలెక్టర్లు, ఇతర సిబ్బందికి బాధ్యతలు అప్పగించారు. వారే ఆయా అవార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో 141 వార్డులు ఉండగా 97 మంది మాత్రమే వార్డు అధికారులు ఉన్నారు. నల్లగొండ జిల్లాలో 8 మున్సిపాలిటీలలో 171 వార్డులు ఉండగా 136 మంది వార్డు అధికారులు ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు మున్సిపాలిటీల్లో 104 వార్డులు ఉండగా 83 మంది మాత్రమే వార్డు అధికారులు ఉన్నారు. వార్డు అధికారులకు ప్రభుత్వము పలు రకాల విధులను అప్పగించింది. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో లబ్ధిదారుల ఎంపిక, ట్రేడ్ లైసెన్సుల జారీ, స్థలాల క్రమబద్ధీకరణ, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు జారీ, ఆస్తి పన్నుల వసూళ్లు, తాగునీటి సరఫరా పర్యవేక్షణ, పారిశుద్ధ్య నిర్వహణ, అక్రమ గృహాల నిర్మాణ సమాచారం సేకరించటం తదితర విధులను వార్డు అధికారులు నిర్వహించాలి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 100 పోస్టులు ఖాళీగా ఉండటంతో పనులు ముందుకు సాగడం లేదు. పురపాలక సంఘ కార్యాలయాలకు వెళ్తే వార్డు అధికారులను కలిసి పనులను పరిష్కరించుకోండి అధికారులు దాటవేస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలు కొంతమేరకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఆయా మున్సిపాలిటీల కమిషనర్లు ఖాళీగా ఉన్న వార్డుల అధికారుల వివరాలను రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులకు నివేదించారు. అయినప్పటికీ నియామకంలో ఆలస్యం జరుగుతుంది. దీంతో క్షేత్రస్థాయిలో ప్రజలు సమస్యలు పరిష్కారం కాక వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

## ఎవరి వాటాలు వారికి...

### మొదటి పేజీ తరువాయి..

స్థలాలు మట్టి మాఫియాకు ప్రధాన లక్ష్యాలుగా మారినట్లు స్థానికులు చెబుతున్నారు. పగటిపూట ప్రశాంతంగా కనిపించే ఈ ప్రాంతాలు రాత్రి వేళల్లో మాత్రం భారీ యంత్రాల గర్జనలతో మారుమోగుతున్నాయని గ్రామస్థులు పేర్కొంటున్నారు. జేసీబీలు, ఎక్స్‌కవేటర్లు, లోడర్లు, భారీ టిప్పర్లు అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు నిరంతరాయంగా పనిచేస్తూ మట్టిని తరలిస్తున్నాయని ఆరోపిస్తున్నారు. ఇటీవల జిల్లా పరిధిలోని వలిగొండ, పోచంపల్లి ,యాదగిరిగుట్ట, మోటకొండూర్, ఆత్మకూరు తదితర మండల పరిధిలోని చెరువుల కుంటల నుంచి భారీ ఎత్తున ఇటుక బట్టీలకు, రాజధాని శివారు ప్రాంతంలో గల ఇతర అవసరాలకు భారీ ఎత్తున తరలింపులు జరిగాయి. నిబంధనలకు నీల్లోదు తున్న అక్రమార్కులు...ప్రభుత్వ నిబంధనల ప్రకారం మట్టి తవ్వకాల కోసం ముందస్తు అనుమతి, సీనరేజ్ రుసుము చెల్లింపు, పరిమిత పరిమాణం, రవాణా మార్గాలు, గడువు తదితర అంశాలను ఖచ్చితంగా పాటించాలి. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పరిమిత పరిమాణానికి అనుమతి తీసుకుని, దానికి పలుమార్లు అధికంగా మట్టిని తరలించడం, ఒకే సీనరేజ్ బిల్లును అనేకసార్లు వినియోగించడం, గడువు ముగిసిన అనుమతులతోనూ రవాణా కొనసాగిం చడం వంటి అక్రమాలు జరుగుతున్నా యని స్థానికులు చెబుతున్నారు. ఒకే చెరువుకు రెండు శాఖల అనుమతులా.. !కొన్ని ప్రాంతాల్లో అనుమతి పొందిన స్థలం ఒకటి కాగా తవ్వకాలు మరోచోట జరుగుతున్నాయనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అనుమతుల తనిఖీ కోసం ఏర్పాటు చేసిన వ్యవస్థలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పూర్తిగా కొరవడిందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. కొన్ని మండలాల పరిధిలోని చెరువుల్లో మట్టితో అనుమతిలిస్తున్న అధికారులు ఊటీ పడి ఒకే చెరువుకు రెండు వేరువేరు శాఖలు అనుమతులు ఇవ్వడం పట్ల ఆ శాఖల పనితీరు పట్ల ఆరోపణలు గుప్పుమంటున్నాయి. జిల్లాలో అక్రమంగా తవ్వుతున్న మట్టిలో నల్లమట్టి, ఎర్రమట్టి, నిర్మాణ అవసరాలకు ఉపయోగించే ప్రత్యేక మట్టి పెద్దఎత్తున ఉన్నట్లు సమాచారం. ఈ మట్టిని హైదరాబాద్ నగర శివార్లు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, పరిశ్రమలు, గిడ్డంగుల నిర్మాణాలు, లేఔట్లు, ఇతర జిల్లాల్లోని నిర్మాణ ప్రాజెక్టులకు తరలిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కో టిప్పర్ ట్రిప్‌కు వేల రూపాయల లాభం వస్తుండటంతో ఈ అక్రమ వ్యాపారం కోట్ల రూపాయల స్థాయికి చేరుకుందని స్థానికులు చెబుతున్నారు. రోజుకు వందల సంఖ్యలో ట్రిప్పులు జరుగుతున్నాయని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ప్రభుత్వ రాయల్టీకి భారీగా గండి... అయితే ప్రభుత్వ ఖజానాకు అధికారికంగా జమవుతున్న రాయల్టీ ఆదాయం, వాస్తవంగా తరలిపోతున్న మట్టి పరిమాణం మధ్య భారీ వ్యత్యాసం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయ నష్టం జరుగుతోందనే అభిప్రాయం బలపడుతోంది. అక్రమ రవాణా ప్రభావం పర్యావరణంపైనా తీవ్రంగా పడుతోందని నిపుణులు చెబుతున్నారు. భూమి ఉపరితల నిర్మాణం దెబ్బతినడం, సహజ నీటి ప్రవాహ మార్గాలు మారిపోవడం, వర్షపు నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోవడం వంటి సమస్యలు ఇప్పటికే కనిపిస్తున్నాయని పేర్కొంటున్నారు. చెరువుల పరిసరాల్లో, వాగుల సమీపంలో లోతైన తవ్వకాలు కొనసాగితే భవిష్యత్తులో భూగర్భ జలాల పునరుత్పత్తి వ్యవస్థ తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. వ్యవసాయ రైతుల్లో మొదలైన ఆందోళన..రైతులు వ్యక్తం చేస్తున్న ఆందోళన మరింత తీవ్రంగా ఉంది. సాగుభూముల నుంచి మట్టిని తరలించడం వల్ల భూమి సారవంతమైన పైపొర పూర్తిగా తొలగిపోతోందని, దీనివల్ల పంటల దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందని చెబుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే వ్యవసాయ భూములు పెద్ద పెద్ద గుంతలుగా మారిపోయాయని, వర్షాకాలంలో అవి ప్రమాదాలకు కారణమవుతాయని పేర్కొంటున్నారు. ధ్వంసం అవుతున్న గ్రామీణ రోడ్లు...అసలే అతుకుల బొంతలు, గతుకుల రోడ్లుగా మారిన గ్రామీణ ప్రాంతాల మట్టి రోడ్లు ఓవర్ లోడ్ నల్ల మట్టి అక్రమ రవాణా తో పూర్తిగా ధ్వంసం అవుతున్నాయి. మరోవైపు భారీ టిప్పర్ల రాకపోకలతో గ్రామీణ రహదారులు దెబ్బతింటున్నాయి. కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ, బీటీ రోడ్లు కొద్ది నెలల్లోనే గుంతలమయంగా మారుతున్నాయి. కొన్ని చోట్ల రహదారుల అంచులు కుంగిపోవడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. గ్రామాల్లో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, రైతులు, సాధారణ వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళల్లో జరిగే మట్టి రవాణా వల్ల గ్రామాల్లో దుమ్ము, ధూళి సమస్యలు అధికమయ్యాయి. వృద్ధులు, చిన్నారులు, శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్నవారు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని స్థానికులు వాపోతున్నారు. కొన్నిచోట్ల రాత్రంతా టిప్పర్ల శబ్దాల వల్ల ప్రజలు నిద్రలేక ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు. ఇంత పెద్దఎత్తున అక్రమ రవాణా జరుగుతున్నప్పటికీ మైనింగ్, రెవెన్యూ, ఇరిగేషన్, పోలీసు శాఖల మధ్య సమన్వయం కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామస్థులు పలుమార్లు ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడం, అప్పుడప్పుడు చేసే దాడులు కూడా చిన్నచిన్న వాహనాలకే పరిమితమవడం అనుమానాలకు తావిస్తోంది. పెద్దస్థాయిలో జరుగుతున్న అక్రమ వ్యవహారాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే ప్రశ్నలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.

## హైటెక్స్‌లో కళకళలాడిన 'త్రెడ్ పోచంపల్లి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

హైదరాబాద్ హైటెక్స్ వేదికగా నిర్వహించిన 'త్రెడ్ పోచంపల్లి' చేనేత వస్త్ర ప్రదర్శన ఘన విజయంతో ముగిసింది. మూడు రోజుల పాటు కొనసాగిన ఈ ప్రదర్శన చివరి రోజు సందర్శకులతో కళకళలాడింది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచే కాకుండా హైదరాబాద్ నగర ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి పోచంపల్లి చేనేత ఉత్పత్తులను ఆసక్తిగా వీక్షించి కొనుగోలు చేశారు. సంప్రదాయ చేనేత కళను ఆధునిక మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పరిచయం చేసిన ఈ ప్రదర్శన చేనేత కార్మికులకు కొత్త ఉత్సాహాన్ని నింపింది. ముగింపు కార్యక్రమానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి లు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రదర్శనలో స్టాల్స్ ఏర్పాటు చేసిన చేనేత కార్మికులు, నిర్వాహకులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోచంపల్లి చేనేత కళ తెలంగాణ గర్వకారణమని పేర్కొన్నారు. పోచంపల్లి ఇక్కత్ డిజైన్లు దేశవ్యాప్తంగా మాత్రమే కాకుండా విదేశాల్లో కూడా ప్రత్యేక ఆదరణ పొందుతున్నాయని అన్నారు. చేనేత రంగం వేలాది కుటుంబాలకు జీవనాధారమని, సంప్రదాయ వృత్తిని కాపాడటంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు. చేనేత ఉత్పత్తులకు మార్కెట్ విస్తరణ కల్పించేందుకు ఇలాంటి ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడుతున్నాయని చెప్పారు. పోచంపల్లి చేనేతకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడంలో కార్మికుల కృషి అమోఘమని కొనియాడారు. ప్రదర్శనలో పోచంపల్లి ప్రత్యేక చీరలు, డ్రెస్ మెటీరియల్స్, దుప్పట్లు ,హోమ్ ఫర్నిషింగ్ ఉత్పత్తులు, హ్యాండ్‌మేడ్ వస్తువులు, సంప్రదాయ కళాఖండాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళలు, యువత, ఉద్యోగులు, చేనేత అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కొనుగోళ్లు చేశారు. ముఖ్యంగా సంప్రదాయ రంగుల కలయికతో రూపొందించిన ఇక్కత్ చీరలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. నేరుగా చేనేత కార్మికుల వద్ద నుంచే ఉత్పత్తులు అందుబాటులో ఉండటంతో కొనుగోలుదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యవర్తులు లేకుండా తక్కువ ధరలకు నాణ్యమైన ఉత్పత్తులు లభించడం ఆనందంగా ఉందని పలువురు సందర్శకులు తెలిపారు. పోచంపల్లి చేనేతలో కనిపించే ప్రత్యేక డిజైన్లు, నాణ్యత ఇతర ప్రాంతాల వస్త్రాల కంటే ప్రత్యేకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. చేనేత కార్మికులు మాట్లాడుతూ ఇలాంటి ప్రదర్శనల ద్వారా తమ ఉత్పత్తులకు మంచి మార్కెట్ లభిస్తోందన్నారు. సాధారణంగా గ్రామాలకు పరిమితమయ్యే తమ కళాకృతులు నగర ప్రజలకు చేరుకోవడం వల్ల విక్రయాలు పెరుగుతున్నాయని చెప్పారు. మూడు రోజుల ప్రదర్శనలో ఆశించిన దానికంటే ఎక్కువ అమ్మకాలు జరిగాయని పలువురు స్టాల్ నిర్వాహకులు వెల్లడించారు. ప్రదర్శనలో చేనేత రంగానికి సంబంధించిన అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. చేనేత ఉత్పత్తుల తయారీ విధానం, ఇక్కత్ డిజైన్ ప్రత్యేకత, సంప్రదాయ నూలు నేయడం వంటి అంశాలను సందర్శకులకు వివరిస్తూ ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. దీంతో యువతలో చేనేతపై ఆసక్తి పెరిగిందని అధికారులు పేర్కొన్నారు. చేనేత రంగానికి మార్కెటింగ్ అవకాశాలు కల్పించడం, కార్మికులకు ఆర్థిక భరోసా ఇవ్వడం, సంప్రదాయ కళలను ప్రోత్సహించడం లక్ష ్యంగా ఈ ప్రదర్శన నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన విశేష స్పందనతో భవిష్యత్తులో మరింత విస్తృత స్థాయిలో ఇలాంటి ఎగ్జిబిషన్లు నిర్వహించాలని యోచిస్తున్నట్లు వెల్లడించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ చేనేత రంగం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమైన ఆధారమని అన్నారు. చేనేత కార్మికుల కళా నైపుణ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మూడు రోజుల పాటు విజయవంతంగా సాగిన 'త్రెడ్ పోచంపల్లి' ప్రదర్శనకు ప్రజల నుంచి లభించిన స్పందన చేనేత రంగానికి శుభపరిణామమని అధికారులు పేర్కొన్నారు. పోచంపల్లి చేనేతకు ఉన్న ఆదరణ మరోసారి స్పష్టమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి.నాగిరెడ్డి, ఏడి జౌళి చేనేత అధికారి శ్రీనివాస్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జంగారెడ్డి, ఏపీఎం రమణ సంబంధిత శాఖల అధికారులు, చేనేత కార్మికులు, వ్యాపారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ స్వామి వారిని దర్శించుకున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

నమస్కరించు కుని గర్భాలయం లోని స్వామి అమ్మవార్ల కు ప్రత్యేక పూజలతో పాటు స్వామివారి సువర్ణ పుష్పార్చనను గావించారు. అనంతరం ఆయనకు ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఘనంగా ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో భవాని శంకర్, ఆలయ ప్రధాన అర్చకులు సురేంద్రాచార్యులు, మాధవాచార్యులు శ్రీనాథ్ ఆచార్యులు శ్రీధరాచార్యులు నరేష్ కుమార్ ఆచార్యులు వేద పండితులు, అధికారులు శంకర్ నాయక్ శ్రవణ్ కుమార్, స్థానిక నాయకులు గుంటుపల్లి సత్యనారాయణ లింకలపల్లి శ్రీనివాస్ అశోక్ కుమార్ రంగా సత్యనారా యణ తదితరులు పాల్గొన్నారు.

# ఈదులూరు పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం..



**కట్టంగూర్, జూన్ 7, ప్రభాతవార్త,**

కాలం చక్రంలా తిరిగింది.. పాతికేళ్ల గడిచిపోయాయి. బాధ్యతల నడుమ బాల్యం ఎక్కడో దాగిపోయింది. కానీ, ఆదివారం ఆ జ్ఞాపకాలన్నీ ఒక్కసారిగా సజీవమయ్యాయి. కట్టంగూర్ మండలంలోని ఈదులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా 20002001 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఖిసిల్వర్ జూబ్లీఖి (రజతోత్సవ) ఆత్మీయ సమ్మేళనం అత్యంత ఘనంగా, భావోద్వేగాల నడుమ జరిగింది. పాతికేళ్ల తర్వాత ఒకేచోట కలుసుకున్న మిత్రులు ఒకరినొకరు కౌగిలించుకొని ఆత్మీయంగా పలకరించు కున్నారు. నువ్వేం చేస్తున్నావ్..? ఏ ఊర్లో ఉంటున్నావ్..? అంటూ ఒకరి వృత్తులు, కుటుంబ వివరాలను అడిగి తెలుసు కున్నారు. చదువుకునే రోజుల్లో క్లాస్ రూమ్‌లో చేసిన అల్లరి పనులను, గురువులు క్రమశిక్షణతో బోధించిన విధానాన్ని గుర్తుచేసుకుంటూ నాటి మధుర స్మృతుల్లో విహరించారు.గురుదేవోభవ.. గురువులకు ఘన సన్మానం.. తమను ప్రయోజకులుగా తీర్చిదిద్దిన గురువులను పూర్వ విద్యార్థులు ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో గౌరవించుకు న్నారు. ఈ అపూర్వ వేడుకకు హాజరైన ఉపాధ్యాయులు జగిని కృష్ణయ్య, యుగంధరా చారి, కళింగాచారి, శోభారాణి, శ్రీదేవి, ఆదిమూలం శ్రీనివాసులు, భాస్కర్ రెడ్డి, ప్రస్తుత ఉపాధ్యాయులు వెంకులు వీరందరికీ పూర్వ విద్యార్థులు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, మెమొంటోలను అందజేసి అత్యంత ఘనంగా సన్మానించారు. తమ చేతులతో చదువు చెప్పించుకున్న పిల్లలు నేడు ఉన్నత స్థానాల్లో ఉండి, తమను గుర్తుపెట్టుకుని సన్మానించడంపై ఉపాధ్యాయులు సైతం ఆనందబాష్పాలు రాల్చారు. ఇదొక పునర్జన్మలా అనిపిస్తోంది 25 ఏళ్ల తర్వాత మళ్లీ నా పాత మిత్రులను, నన్ను తీర్చిదిద్దిన గురువులను ఒకే వేదికపై చూడటం మాటల్లో చెప్పలేని అనుభూతిని ఇస్తోంది. ఎవరి జీవితాల్లో వారు ఎంత బిజీగా ఉన్నా, ఈ రోజు కోసం అందరం ఇక్కడికి రావడం ఆనందంగా ఉంది. ఈ రోజు మళ్లీ మేము స్కూల్ పిల్లలం అయిపోయాం.

# . గుండ్రాంపల్లిలో విజయవంతంగా ముగిసిన ధాన్యం కొనుగోళ్లు...



**చిట్యాల రూరల్, జూన్ 7, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను మద్దతు ధరకు కొనుగోలు చేసిందని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్, గుండ్రాంపల్లి పీఏసీఎస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోళ్ల ఆదివారం విజయవంతంగా ముగిశాయి ఈ సందర్భంగా చైర్మన్ దయాకర్ రెడ్డి స్థానిక రైతులు, నాయకులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిల చిత్రాలతో కూడిన ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో రైతులు ధాన్యం విక్రయించేందుకు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారని, ప్రస్తుతం ప్రభుత్వ చర్యల వల్ల కొనుగోలు ప్రక్రియ సులభతరమైందన్నారు. రైతుల వద్ద నుంచి నేరుగా ధాన్యాన్ని సేకరించడం, మద్దతు ధర కల్పించడం, చెల్లింపులను వేగవంతంగా పూర్తి చేయడం వంటి చర్యలు వ్యవసాయ రంగానికి ఎంతో మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి రైతుల అభ్యున్నతి ఎంతో అవసరమని, అందుకే ప్రభుత్వం రైతు అనుకూల విధానాలను అమలు చేస్తోందని చెప్పారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేసిన రైతులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆకుల కృష్ణ, పీఏసీఎస్ డైరెక్టర్ దోర్నాల రామచంద్రయ్య, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ బుస్సు శ్రీనివాస్, మాజీ చైర్మన్ గోపగోని నరసింహ, వార్డు సభ్యులు బడే రవి, కుంభం కిష్టయ్య, కుర్మతి భిక్షపతి, నాయకులు బండ అంజయ్య, బుస్సు నర్సింహ, బొడిగె బాలరాజు, గోపగోని లింగస్వామి, అన్నెబోయిన రమేష్, బుస్సు మధుసూదన్, జవాజి శేఖర్, రైతులు భీమిడి చంద్రారెడ్డి, బత్తుల దేవయ్య, కార్యాలయ సిబ్బంది పైళ్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల విక్రయాలను అరికట్టాలి



**చిట్యాల రూరల్, జూన్ 7, ప్రభాతవార్త**

:వానాకాలం వ్యవసాయ సీజన్ ప్రారంభంకానున్న నేపథ్యంలో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల విక్రయాలను కట్టడి చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు అరూరి శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో ఆదివారం రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులకు సంఘం సభ్యత్వాలను అందజేసి మాట్లాడారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు వరి, పత్తి పంటలకు సంబంధించిన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ ఇన్‌పుట్ల విక్రయంలో దళారుల దోపిడీని అరికట్టి, రైతులకు సరసమైన ధరలకు నాణ్యమైన ఉత్పత్తులు అందేలా పటిష్టమైన పర్యవేక్షణ వ్యవస్థను అమలు చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి నకిలీ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు మెట్టు నర్సింహా, మెట్టు పరమేశ్, ప్రజా సంఘాల నాయకులు మెట్టు బలరాం, జక్కలి సతీష్, మేడి ముత్తయ్య, సంతోష్, బద్దుల యాదయ్య, మేడి శైలజ, మేడి మారెమ్మ, మెట్టు యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి వ్యాఖ్యలు బాధాకరం

**చిట్యాల రూరల్, జూన్ 07, ప్రభాతవార్త**

: మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలంగాణ ఉద్యమకారులు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం, ప్రజా గాయని వేముల పుష్పపై చేసిన వ్యాఖ్యలు బాధాకరమని తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ నాయకులు జోగు లింగస్వామి మాదిగ అన్నారు. తాళ్లవెల్లంల గ్రామంలో ఆదివారం నిర్వహించిన మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వేలాది మంది ఉద్యమకారులు తమ సమయం, శ్రమ, త్యాగాలను అర్పించి పోరాడారని, అలాంటి ఉద్యమకారుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడటం సమంజసం కాదని పేర్కొన్నారు. రాజకీయ భేదాభిప్రాయాలు సహజమే అయినప్పటికీ, ఉద్యమకారుల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన అన్నారు. ప్రజలచే ఎన్నుకోబడిన ఎమ్మెల్యే వీరేశంపై వ్యక్తిగత విమర్శలు చేయకుండా, ప్రజా సమస్యలపై నిర్మాణాత్మక చర్చ జరగాలని సూచించారు. ప్రజా జీవితంలో ఉన్న నాయకులు సంయమనం పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలని, తెలంగాణ ఉద్యమ చరిత్రను, ఉద్యమకారుల త్యాగాలను గౌరవించాలని హితవు పలికారు. భవిష్యత్తులో ఇటువంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా చూడాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో దొడ్డి శ్యామ్, జోగు చిరంజీవి, బింగి లింగస్వామి, జిల్లాపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### రాంగ్ రూట్ లో వచ్చి బైకును ఢీ కొట్టిన కారు..
### .. బైక్ పై ఉన్న వ్యక్తి కి కాలు తెగిపడి, తీవ్ర గాయాలు.

**సూర్యాపేట రూరల్, జూన్ 7 (ప్రభాతవార్త):**



జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన ర్యాపిడో ఉద్యోగి షేక్ అక్బర్ పాష (25) రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటన జూన్ 1వ తేదీ తెల్లవారుజామున సూర్యాపేట మండల పరిధిలోని బాషా నాయక్ తండా సమీపంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, అక్బర్ పాష తన పల్సర్ మోటార్ సైకిల్‌పై తిమ్మాపురం నుంచి సూర్యాపేటకు వస్తుండగా (రాంగ్ రూట్ లో) ఎదురుగా వచ్చిన కారు అతివేగంగా, నిర్లక్ష్యంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అతని కుడి కాలు గజ్జల వరకు తెగిపోవడంతో పాటు ముఖం, దవడ తదితర శరీర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. కింది పళ్లు కూడా విరిగిపోయాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ ద్వారా సూర్యాపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు రిఫర్ చేశారు. ప్రస్తుతం ఆయన ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనపై బాధితుడి బంధువు షేక్ లతీఫ్ జూన్ 3న పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. ప్రమాద సమయంలో కారులో సాకేత్, రాఖీ డేవిడ్, సుహాస్, సాయి, అంతటి అభిరాం గౌడ్ ప్రయాణిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. విచారణతో పాటు సాంకేతిక ఆధారాల సేకరణ చేపట్టిన పోలీసులు కారు నడిపినట్లు గుర్తించిన అనంతుల అభిరాం గౌడ్‌కు నోటీసులు జారీ చేశారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ ఎన్. బాలు నాయక్ తెలిపారు.

## పుట్టినరోజున 100 మందికి అన్నదానం

**నార్కెట్ పల్లి, ప్రభాతవార్త జూన్ 07**

నార్కెట్ పల్లి మండలం మాధ ఏడవెల్లి గ్రామ వాస్తవ్యులు కొప్పు సురేందర్ అర్చన కూతురు కొప్పు ఆరాధ్య పుట్టినరోజు సందర్భంగా నార్కెట్పల్లి మండల కేంద్రంలో 100 మంది నిరుపేదలకు, నిస్సహాయులకు, బాటసారులకు, మనం స్వచ్ఛంద సంస్థలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా 580 రోజున అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అన్నదాతలు కొప్పు సురేందర్ మాట్లాడుతూ తన దృష్టిలో ఆయన కూతురు తన ఇంటి దేవత, కాగా తన ఇంటి అదృష్టం అయిన తన కూతురు పుట్టినరోజున 100 మందికి అన్నదానం చేయండి నాన్న అన్నది, తాను కోరిన విధంగానే అన్నదానం జరిపించాం, ఈ అన్నదానం మా మనసుల్ని గెలిసింది, ఈ గొప్ప పుణ్యకర్యంలో మేము సహాయం అయినందుకు మనసు హాయ్ గా ఉంది అని తెలిపారు. మనకున్నంతలో పదిమందికి అన్నం పెట్టే అవకాశం కల్పించిన సంస్థ నిర్వాహకులు దైద నాగరాజు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొప్పు నాగరాజు, కొప్పు జంగయ్య, కొప్పు ప్రేమ్ కుమార్, దైద అనిల్, మంద మనోజ్, పాల శివ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం లోడు తాకి కూలిన కరెంట్ స్తంభం.

**శాలిగౌరారం జూన్ 7 (ప్రభతవార్త)**



శాలిగౌరారం మండలంలోని రామగిరి గ్రామంలో ధాన్యం లోడు తాకి కరెంటు స్తంభం ట్రాన్స్‌ఫార్మర్ కుప్పకూలిపోయాయి. చిత్తలూరు ఐకెపి సెంటర్ నందు ధాన్యం లోడ్ చేసుకొని హైట్ లోడుతో వచ్చిన లారీ. పైనున్నటువంటి ధాన్యం బస్తాలు వైర్లకు తగలడంతో పక్కనే ఉన్న కరెంటు స్తంభం తో పాటు 15 కె.వి ట్రాన్స్ఫార్మర్ కూడా కుప్పకూలిపోయింది. వెంటనే అప్రమత్తమైన ఆ గ్రామ సర్పంచ్ చాడ చంద్రకళహతిశ రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని నిమిషాల వ్యవధిలో దగ్గరుండి కరెంట్ స్థంభం నటించారు.

## 8 ఆ కాలువ కు అధ్వానంగా కల్వర్టులు



**చిలుకూరు, జూన్ 7, ప్రభాతవార్త :**

చిలుకూరు మండల కేంద్రంలోని వ్యవసాయ భూములకు నీటి పారుదల రెడ్ల కుంట మేజర్ 8ఆ కాలువ కల్వర్టులు అద్వానంగా మారాయని రైతు దశరథ తెలిపారు, గతంలో నీటి సంఘం చైర్మన్ ఆయామంలో నిర్మాణం జరిగి కొన్ని సంవత్సరాలు గడిచిన గోనె వెయ్యడం అధికారులు మరిచారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు, రైతుల రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని పంట పొలాలలోకి వెళ్లే దారి లేక దూరం నుండి మందు కట్టలు మోయలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సీజన్లో ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాలు తీసుకొని పొలాల్లోకి వెళ్ళడానికి కష్టంగా ఉందని నూతనంగా కల్వర్టు నిర్మించి గోనె వేయాలని ఇరిగేషన్ అధికారులు స్పందించి రైతుల సమస్యలను పరిష్కరించాలని రైతులు డిమాండ్ చేశారు.

## క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలి



**నడిగూడెం, జూన్ 7, ప్రభాతవార్త:**

బాల్యం నుండే విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల మక్కువ ఏర్పరచుకొని క్రీడల్లో రాణించాలని శారీరకంగా మానసికంగా ఆరోగ్యం తో పాటు ఉద్యోగ పరంగా మనిషి ఎదుగుదలకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని కోదాడ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, స్థానిక సర్పంచ్ దున్న శ్రీనివాస్ అన్నారు. గత 40 రోజులుగా మండల కేంద్రంలో స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవికాల ఉచిత కబడ్డీ క్రీడల శిక్షణ ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ తిరుపతమ్మ మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా మొబైల్ గేమ్ టీవీలో సినిమా లకు బైక్ మీద వెళ్లడం విద్యార్థులు అలవాటు పడి మైదానంలోకి వచ్చి క్రీడలు ఆడటం రన్నింగ్ వాకింగ్ చేయడం మా మానేశారన్నారు. గతంలో ఎంతోమంది కబడ్డీ, వాలీబాల్ ,క్రికెట్, చెస్ ,క్యారం బోర్డ్, కోకో, లాంగ్ జంప్, హై జంప్, జావలింగ్ త్రో పాటు పలు రకాల క్రీడలలో రాణించి గుర్తింపు పొంది ఎంతోమంది ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలతో పాటు ఇతర రంగాలలో రాణిస్తున్నరని అన్నారు . సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మైదానంలోకి వచ్చి క్రీడలు ఆడాలని విద్యార్థులను కోరారు. గ్రామం తో పాటు చుట్టుపక్కల ఉన్న గ్రామాలలో ఉన్న క్రీడాకారులకు శిక్షణకు ఇచ్చి క్రీడలతోపాటు ఉద్యోగాలలో రాణించటానికి ఎంతగానో కృషి చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు పల్లపు నాగేశ్వరావును చైర్ పర్సన్ ,గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ అభినందించారు. క్రీడల ప్రోత్సాహానికి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని చైర్ పర్సన్ సర్పంచ్ తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ దున్న శ్రీకాంత్, ఉపాధ్యాయులు మీరాజుద్దీన్ , రియాజ్, ఇంతియాజ్, పల్లపు నాగేశ్వరరావు, గోపాల్,కరుణాకర్, విజయ్, దినేష్, రియాజ్, హరీష్ ,మహేష్, గోపి, అంజి ,సమద్, శ్రీకాంత్, విశాల్, సతీష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఆగని అక్రమ మట్టి తోలకాలు

**మునగాల జూన్ 7, ప్రభాతవార్త:**

మునగాల మండల పరిధిలోని కలకోవ, తాడువాయి గ్రామాల చెరువు మట్టి తోలకాలు అక్రమంగా సాగుతున్నాయి. గ్రామస్తులు తెలుపుతున్న వివరాల ప్రకారం గతంలో అధికారులు సీజ్ చేసిన మట్టిని సైతం విచ్చలవిడిగా అమ్మకాలు జరుపుతూ ఇటుక బట్టీలకు మట్టి తోలకాలు చేస్తున్నారన్నారు. దీనిపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ ఫలితం లేకుండా పోతుందని ప్రజలు వాపోతున్నారు. ఏదేమైనాప్పటికీ ప్రభుత్వ భూముల పరిరక్షణలో బాధ్యత తీసుకోవాల్సిన అధికారులు చోటామోటా నాయకుల అండదండలతో మట్టి తోలకాలు జరుపుతున్న పట్టించుకోకపోవడం గమనార్హం. ఇప్పటికైనా జిల్లా అధికారులు సదరు విషయమై చర్యలు తీసుకొని అక్రమ మట్టితోలకాలపై అడ్డుకట్ట వేయాలని పలువురు అధికారులను కోరుతున్నారు.

## వేసవి సెలవులు పొడిగింపు

**నడిగూడెం, జూన్ 7, ప్రభాతవార్త:**

తీవ్ర ఎండల నేపథ్యంలో పాఠశాలలకు వేసవి సెలవులు పొడిగిస్తూ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 12న రాష్ట్రవ్యాప్తంగా వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పున ప్రారంభం కావలసి ఉంది. ఈనెల 12 శుక్రవారం, 13 రెండవ శనివారం, 14 ఆదివారం కావడంతో విద్యాశాఖ అధికారులు పరిస్థితులను సమీక్షించి ఈనెల 15న పాఠశాలలను పున ప్రారంభించాలని ఉత్తర్వులు జారీ చేశారు. జూలై 11 రెండవ శనివారం పాఠశాలలకు వర్కింగ్ డే గా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మూడు రోజులు వేసవి సెలవులను పొడిగించారు. రాష్ట్రంలో ఎండలు కూడా తీవ్రంగా మండుతున్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వము వేసవి సెలవులను పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## వాతావరణ మార్పుల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి :

**చిలుకూరు, జూన్ 7, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్రంలో మారిన వాతావరణ మార్పుల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చిలుకూరు మండల ఎస్ ఐ బి, హనుమాన్ నాయక్ తెలిపారు, ఆదివారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ గాలి దుమారాలు, ఈదురు గాలులు తో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి అవసరం లేకుండా బయటకు రావద్దని పలు జాగ్రత్తలు పాటించాలన్నారు, చెట్లు, విద్యుత్ స్తంభాలు, పాత గోడల సమీపంలో నిలబడవద్దని సూచించారు, ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైన భయపడకుండా వెంటనే డయల్ 100, లేక 112 కు సమాచారం అందించాలన్నారు, పోలీసులు మీకు సహాయం అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని తెలిపారు.

## ప్రభుత్వ రహదారి ఆక్రమించి ముళ్ళకంచ వేసిన రైతు

### మూడు గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు

### విషయం తెలిసినా పట్టించుకోని అధికారులు



**అనంతగిరి జూన్ 07 ప్రభాత వార్త:**

ఓ రైతు ప్రభుత్వ రహదారిని ఆక్రమించి రోడ్డుకు అడ్డంగా ముళ్లకంచి వేసి రాకపోగలను నిలిపివేసిన ఘటన మండల పరిధిలోని బొజ్జగూడెం తండాలో చోటు చేసుకుంది.వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన గుగులోతు సక్రు తండ్రి మాన్సింగ్ అనే రైతు బొజ్జగూడెం తండ గ్రామం నుండి అజ్మీరా తండ ఖానాపురం వెళ్ళే ప్రభుత్వ రహదారిని అక్రమంగా ఆక్రమించి ముళ్ళ కంచతో రాకపోకలను నిలిపివేశాడు.రోడ్డును నుండి అజ్మీరా తండా,ఖాన పురం గ్రామాలకు రాకపోకలకు నిలిచిపోయాయి. వాహనదారులు,రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.సదురు రైతులు,స్థానికులు రోడ్డు ప్రభుత్వానిధని రోడ్డుని మూసివేసి హక్కు నీకు ఎవరు ఇచ్చారని ప్రశ్నిస్తే నా భూమి నా ఇష్టం అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నిత్యం వ్యవసాయ పనుల నిమిత్తం రైతులు వెళ్లాల్సి ఉండగా రోడ్డు నిలిపివేయడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఏదైనా ఆరోగ్య సమస్యలు తలెత్తి ఖానాపురం అజ్మీర తండా నుండి ఖమ్మం ఆసుపత్రులకు వెళ్లాలంటే ఇదే దారి గుండా వెళ్లాల్సి ఉంటుందని ఇప్పుడు ఆధారం మూసివేయడంతో రోగులకు కష్టతరంగా మారింది.ఇట్టి విషయంపై గతంలో అనంతగిరి ఎమ్మార్వో కు బొజ్జగూడెం గ్రామపంచాయతీ నుండి వినతి పత్రం అందజేసినా ఫలితం శూన్యంగా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు.మూడు గ్రామాల ప్రజలు ఆ రహదారి నిలుపు వేయడంతో సమస్యకు పరిష్కారం దొరకక అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేదని వారు అన్నారు.ప్రభుత్వ రహదారి మూసివేసిన సదరు వ్యక్తిపై చట్టపరంగా చర్యలు తీసుకొని రహదారి యొక్క సమస్య పరిష్కారం చేయాలని మూడు గ్రామాల ప్రజలు అధికారులను కోరుతు న్నారు .ఇంత జరుగుతున్న విషయం అధికారులకు తెలిసిన చర్యలు తీసు కోవ డంపై స్థానికుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ రహదారులను ఆక్రమించి కంచె వేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్న తీరుతో అధికారులు ప్రభుత్వ ఆస్తులను ఏ విధంగా కాపాడుకుంటారని ప్రశ్నలు వర్షం కురిపిస్తున్నారు.




## సమస్యల పరిష్కారానికి కృషి



**నడిగూడెం, జూన్ 7, ప్రభాతవార్త:**

మండలంలోని వల్లాపురం గ్రామ సర్పంచ్ కేసగాని సరిత లక్ష్మణ్ గౌడ్ ను ఆదివారం మండల గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గ్రామాల్లో గ్రామీణ వైద్యులు అందిస్తున్న వైద్య సేవలు ఎంతో విలువైనవని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి నిరంతరం వైద్య సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి భాస్కర్, ఉపాధ్యక్షులు కె. రమేష్, గౌరవాధ్యక్షులు ఎస్.కె. బాలేమియా, కార్యదర్శి కె. ఉపేందర్ , నజీర్, రఫీ, నాగేశ్వరరావు, సత్యమూర్తి, సతీష్, పాష, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో విధుల నిర్వహణ



**నడిగూడెం, జూన్ 7, ప్రభాతవార్త:**

మండలంలోని రత్నవరం గ్రామపంచాయతీ కార్యదర్శులు కుంభం శ్రీను, ఏ ఈ ఓ మహంకాళి మోనిక బదిలీపై వెళ్లడంతో ఆదివారం గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దాట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ అంకితభావంతో, చిత్తశుద్ధితో విధులను నిర్వహించి అందరి మన్నలను పొందారన్నారు. ప్రజల, రైతుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారన్నారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ ఇక్కడ పని చేసిన కాలంలో సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తమను ఘనంగా సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాంపల్లి సతీష్ కుమార్, ఏఈఓ ఉమేష్, నాయకులు, ప్రజా ప్రతినిధులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన వైద్యులు

**నడిగూడెం, జూన్ 7, ప్రభాతవార్త:**



మండలంలోని బృందావనపురం గ్రామానికి చెందిన గోలి లక్ష్మమ్మ మృతి చెందగా ఆదివారం తెలంగాణ వైద్యుల సంక్షేమ సంఘం నాయకులు ఆమె దశదినకర్మలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మృతి బాధాకరమన్నారు. మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బ్రహ్మం, జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సరికొండ నాగరాజు, నడిగూడెం మండల గౌరవ అధ్యక్షులు వీరబాబు, అధ్యక్షులు శ్రీరాములు, కోశాధికారి సైదులు, సీనియర్ వైద్యులు ప్రభాకర్, నాగేశ్వరరావు, నరేష్, ఎల్లయ్య, శ్యామ్, నాగన్న పాల్గొన్నారు.

## బుద్ధవనం సందర్శించిన పల్నాడు ఎస్ పి

**హాలియా నాగార్జునసాగర్, ప్రభాతవా జూన్, 7**

నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని ఆదివారంనాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా ఎస్ పి కృష్ణారావు సందర్శించారు. నాగార్జునసాగర్ సందర్శనలో భాగంగా ఆయన నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్ ను సందర్శించిన అనంతరం బుద్ధవనాన్ని సందర్శించారు. బుద్ధవనం సందర్శన లో భాగంగా బుద్ధ చరితవనం, ధ్యానవనం,స్తూపవనాలను సందర్శించి సమావేశ మందిరంలో బుద్ధవనం విశేషాలు తెలిపే లఘు చిత్రాన్ని వీక్షించారు. అనంతరం మహాస్తూపంలోని ధ్యాన మందిరాన్ని



సందర్శించారు. వీరికి బుద్ధవనం ఎస్టేట్ ఆఫీసర్ రవిచంద్ర బుద్ధవనం కండువాలతో, బ్రోచర్లతో సత్కరించారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**హాలియా, ప్రభాతవార్త, జూన్ 7:**



హాలియాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1998 99 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం పెన్షనర్స్ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 27 సంవత్సరాల తర్వాత కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి, ప్రభాకర్ రావు, వెంకట రమణారెడ్డి, రామకృష్ణారెడ్డి, మహమ్మద్ అలీ, వెంకటేశ్వర్లు, చంద్రయ్య, వెంకటరామిరెడ్డి, ప్రోగ్రాం నిర్వాహకులు పూల సైదులు, తలారి పరమేష్, తక్కలపల్లి వెంకటేశ్వర్లు, సురభి రాంబాబు, కొండేటి శ్రీను, శ్రీశైలం, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**గుర్రంపోడు, జూన్ 07, ప్రభాతవార్త :**

గుర్రంపోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 200304 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం దర్వేశిపురం శ్రీ రేణుకా ఎల్లమ్మ సన్నిధిలోని రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అలనాటి ఉపాధ్యాయులైన మంచికంటి కృష్ణయ్య,చింతరెడ్డి కృష్ణారెడ్డి,వెంకటేశ్వర గుప్తా, చామకూరి లింగారెడ్డి,ఖలీం,కవిత,వద్దిరెడ్డి నరసింహారెడ్డి,రావుల వెంకటనారాయణ గౌడ్ లను శాలువా మరియు మేమేంటోలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారి పాఠశాల దశలోని మధుర స్మృతులను జ్ఞాపకం చేసుకుంటూ ప్రస్తుత వారి యొక్క యోగక్షేమాలను పరస్పరం ఒకరినొకరు అడిగి తెలుసుకుని ఆనందోత్సాహాలతో ఆటపాటలతో ఉల్లాసభరితమైన వాతావరణంలో గడిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చాడ చక్రవర్తి,కుప్ప మహేష్, ముష్టిపల్లి లింగస్వామి, పర్సనబోయిన వెంకన్న,వెంకన్న, మాదనబోయిన నరసింహ, బొడ్డుపల్లి నరేష్ చారి,మిట్టపల్లి శ్రీనివాస్,పోలేపల్లి ఏడుకొండలు,పోలేపల్లి అంజిబాబు,పోలేపల్లి నాగులు, తూటుపల్లి బిక్షం,నాయక్,షేక్ ఫర్జానా,జ్యోతి,అంజమ్మ, రేపాక శోభారాణి,శ్వేత,బిక్షపమ్మ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## భీంపల్లి గ్రామీణ వైద్యుడు వడదెబ్బతో మృతి

**కమలాపూర్: ప్రభాత వార్త.**



భీంపల్లి గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు బండారి చంద్రమోళి (48) శుక్రవారం వడదెబ్బ బారిన పడి అస్వస్థతకు గురయ్యారు. వెంటనే కుటుంబ సభ్యులు ఆయనను హుజరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న సమయంలో పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు ఆయనను హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం చంద్రమోళి మృతి చెందారు. కుటుంబానికి పెద్దదిక్కైన ఆయన మరణంతో ఆ ఇల్లు శోకసంద్రంలో మునిగిపోయింది. నిరుపేద కుటుంబానికి చెందిన చంద్రమోళి దీర్ఘకాలంగా గ్రామంలోని ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ అందరి అభిమానం పొందారు. ఆయన మరణం పట్ల గ్రామస్తులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబాన్ని ప్రభుత్వం తరఫున ఆదుకోవాలని, తగిన సాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మృగశిర కార్తె - విశిష్టత

**ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్. (సాయిబాబా మందిర ధర్మకర్త)**

**జూన్ 07, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:తెలుగు సంప్రదాయంలో మృగశిర కార్తెకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది అని ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ అన్నారు. సాధారణంగా జ్యేష్ఠ మాసంలో వచ్చే ఈ కార్తెతో వర్షాకాలం ప్రారంభమవుతుందని రైతులు భావిస్తారు. మృగశిర కార్తె రోజున పడే వర్షాలు వ్యవసాయానికి ఎంతో మేలు చేస్తాయని నమ్మకం. అందువల్ల దీనిని రైతుల పండుగగా కూడా పరిగణిస్తారు. మృగశిర కార్తె రోజున ప్రజలు తెల్లవారుజామున స్నానం చేసి దేవునికి పూజలు చేస్తారు. ముఖ్యంగా రైతులు తమ వ్యవసాయ పనులకు శ్రీకారం చుడతారు. విత్తనాలను సిద్ధం చేసుకోవడం, పొలాలను దున్నడం వంటి పనులు ప్రారంభిస్తారు. కొందరు మృగశిర కార్తె రోజున చేపలు, లేదా ప్రత్యేక ఆహార పదార్థాలు తింటే ఆరోగ్యం బాగుంటుందని విశ్వసిస్తారు. మృగశిర కార్తె ప్రకృతికి, వ్యవసాయానికి, ఆరోగ్యానికి సంబంధించిన సంప్రదాయాలను గుర్తు చేసే ముఖ్యమైన రోజు. ప్రకృతిని గౌరవిస్తూ, మంచి ఆలోచనలతో కొత్త పనులను ప్రారంభించడం ఈ రోజు ప్రధాన సందేశం, సారాంశం : మృగశిర కార్తె రైతులకు ఆశలు నింపే శుభదినం. వర్షాకాల ఆరంభానికి సంకేతంగా భావించే ఈ రోజున భక్తితో పూజలు చేసి, వ్యవసాయ పనులను ప్రారంభించడం శ్రేయస్కరం. మరొక విశేషమేమిటంటే బత్తిని సోదరులు వందల సంవత్సరాలుగా ఉబ్బసం వ్యాధి గ్రస్తులకు ఉచితంగా పంపిణీ చేసే చేపమందు నేడు హైదరాబాదును లక్షలాదిమందికి పంపిణీ చేయనున్నారు ఈ మందు కోసం దేశ విదేశాలనుండి హైదరాబాద్ చేరుకోవటం ఒక విశేషం

## నవదిన ప్రార్ధనలో భాగంగా పునీత అంతోని వారికి ప్రదక్షణ

**ధర్మసాగర్, జూన్ 7 (ప్రభాతవార్త):**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని అద్భుతాల పునీత అంతోని వారి దేవాలయంలో జూన్ 13న జరగనున్న పునీత అంతోని వారి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న నవదిన ప్రార్థనల్లో భాగంగా ఆదివారం 3వ రోజు కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.విచారణ గురువులు ఫాదర్ జోజి బాబు, సెంట్ జేవియర్ సెమినరీ రెక్టర్ ఫాదర్ మారపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో దివ్య సత్ప్రసాద ఆరాధన ఊరేగింపు దివ్య పూజా బలి నిర్వహించారు.3వ వార్డు సభ్యులతో కలిసి పునీత అంతోని వారి స్వరూపాన్ని ప్రదక్షిణ నిర్వహించారు. దివ్య పూజాబలిలో గురువులు ప్రసంగిస్తూ క్రీస్తు శరీర రక్తముల పండుగ విశిష్టత,దివ్య ప్రసాదం గొప్పతనం, పునీత అంతోని వారి అద్భుతాలు మరియు వారి ఆధ్యాత్మిక సేవలను కొనియాడారు.విశ్వాసులు ప్రార్థనల్లో పాల్గొని కుటుంబాల శ్రేయస్సు,సమాజ శాంతి,సౌభ్రాతృత్వం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ భక్తులు,స ంఘస్తులు,విశ్వాసులు,మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.




## ఉప సర్పంచ్ల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మజ్జిగ నరేష్ ఎన్నిక



**ఆత్మకూరు ఎం జూన్ 7 ప్రభాతవార్త**

రాష్ట్ర ఉప సర్పంచ్ల ఫోరం కార్యవర్గ సమావేశంలో కార్యవర్గం తో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండల కేంద్రానికి చెందిన ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్ ను రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవంగా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు కార్యవర్గానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులుగా బొట్ల కార్తీక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కటకం స్వప్న, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మామిడి కవిత శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దుశకుమార్, కార్యవర్గానికి ప్రతి ఒక్కరికి నన్ను ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు ,నాపై విశ్వాసం ఉంచి ఉప సర్పంచ్ల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు పూర్తిగా ఆత్మవిశ్వాసంతో పని చేస్తానని నరేష్ హామీ ఇచ్చారు. గ్రామ సమస్యలు గ్రామంలో ఉన్న ఇతర సమస్యలు కూడా అంకితభావంతో పని చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## మంత్రి పొన్నం తో ఇక ఉండలేము...

**. హన్మకొండ బ్యూరో. జూన్ 7. (ప్రభాత వార్త.)**

హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తన అధికార బలంతో స్థానిక నాయకత్వాన్ని పూర్తిగా అణచివేస్తున్నారని రంగయ్యపల్లి గ్రామానికి చెందిన నాయకులు లక్కిరెడ్డి తిరుపతి రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. తన రాజకీయ స్వార్థం కోసం ఎదుగుతున్న నాయకులను దెబ్బతీయడమే లక్ష్యంగా మంత్రి కుట్రలు పన్నుతున్నారని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బతుకమ్మ కుంట భూమి వివాదం – అసలు ఏం జరిగింది? గత 50 ఏళ్లుగా రంగయ్యపల్లి గ్రామంలో మహిళలు బతుకమ్మ ఆడుకోవడానికి సరైన స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు, గత గ్రామ పంచాయతీ ఎన్నికల సమయంలో లక్కిరెడ్డి తిరుపతి రెడ్డి తన సొంత భూమిని ఖబతుకమ్మ కుంటఖ కోసం కేటాయించారు. ఈ భూమి పూజ కార్యక్రమానికి స్వయంగా ప్రస్తుత మంత్రి, స్థానిక ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ హాజరై తిరుపతి రెడ్డి చేసిన సత్కార్యాన్ని ఎంతగానో అభినందించారు. అయితే, ఈ దాన గుణం వల్ల తిరుపతి రెడ్డికి ప్రజల్లో మంచి పేరు వచ్చి, రాజకీయంగా ఎదుగుతారనే అసూయతో మంత్రి తన వైఖరిని మార్చుకున్నారని ఆరోపించారు. ప్రస్తుత అధికార బలంతో ఆ భూమికి క్లియర్ టైటిల్ రాకుండా వెనుక నుండి అడ్డుపడుతున్నారని తిరుపతి రెడ్డి స్పష్టం చేశారు. సొంత పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యేలపై కుట్రలు పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ ఎమ్మెల్యేగా, మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి నియోజకవర్గంలో స్థానిక నాయకులకు కనీస విలువ లేకుండా పోయిందని తిరుపతి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. “మంత్రి కుటుంబ సభ్యులే భీమదేవరపల్లి మండలాన్ని శాసిస్తూ, స్థానిక నాయకత్వాన్ని తొక్కిపెడుతున్నారు. మండలంలో ఎదుగుతున్న స్థానిక నాయకులను, చివరకు మాజీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను సైతం రాజకీయంగా దెబ్బతీయడమే లక్ష్యంగా మంత్రి వ్యూహాలు సాగుతున్నాయి. దీనిపై గత కొన్ని నెలలుగా నేను గళమెత్తినందుకే నాపై కక్షగట్టారు,“ అని ఆయన పేర్కొన్నారు. అధికారుల తప్పుదోవ – అక్రమ కేసుల పర్వం తాను దానం చేసిన బతుకమ్మ స్థలాన్ని గ్రామ పంచాయతీ పేరిట రిజిస్ట్రేషన్ చేయించడానికి గత ఐదు నెలలుగా రెవెన్యూ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తిరుపతి రెడ్డి తెలిపారు. అయితే, తనకు చెడ్డపేరు తేవాలనే కుట్రతో, రంగయ్యపల్లి క్రేసులు బనాయించారని తిరుపతి రెడ్డి ఆరోపించారు. సొంత మండలంలో తప్పుడు కేసులతో తనను బద్నాం చేసి, రాజకీయ భవిష్యత్తును నాశనం ంటి బీఫారాలు ఇవ్వకూడదు

# విజయవంతమైన ఉచిత మెగా క్యాన్సర్ క్యాంప్.

**చండూరు, జూన్ 7, ప్రభాతవార్త:**
స్టార్ హాస్పిటల్స్ హైదరాబాద్ సౌజన్యంతో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు సహకారంతో ఉచిత మెగా క్యాన్సర్ క్యాంప్‌ను ఆదివారం గాంధీజీ విద్యాసంస్థలలో నిర్వహించారు. క్యాంపు నందు చండూరు వాస్తవ్యులు డాక్టర్ చిలుకూరి రామకృష్ణ ప్రసాద్(క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు), డాక్టర్ శిరీష(బ్రెస్ట్ సర్జరీ స్పెషలిస్ట్) సుమారు 150 మందికి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ చిలుకూరి రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పొగాకు క్యాన్సర్‌కు కారకమని, పొగాకువల్ల నోటి క్యాన్సర్ వస్తుందని తెలిపారు. కనుక ప్రజలందరూ పొగాకును విడనాడాలని సూచించారు. క్యాన్సర్‌ను మొదటి దశలో గుర్తిస్తే భయపడవలసిన అవసరం లేదని, చికిత్స ద్వారా నయం చేయవచ్చునని అన్నారు. ఈ క్యాంపులో మహిళలు ఎక్కువ పాల్గొన్నారని, వీళ్ళందరికీ టెస్టులు చేశామని మూడు రోజుల్లో ఫలితాలు





వచ్చిన తర్వాత ఎంతమంది పేషెంట్లు ఉన్నారో తెలుస్తుందని తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ స్టార్ హాస్పిటల్స్ హైదరాబాద్ వారు ఉచిత మెగా క్యాన్సర్ క్యాంప్‌ను ఏర్పాటు చేసి, ఒక్కొక్కరికి పదివేల రూపాయల విలువగల పరీక్షలను ఉచితంగా చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి క్యాంపులు నిర్వహించడానికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, అదేవిధంగా భవిష్యత్తులో వివిధ రకాల ఉచిత మెగా క్యాంపులను నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టార్ హాస్పిటల్స్ మేనేజర్ సుమన్, మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ్, మున్సిపల్ కౌన్సిలర్లు బుషిపాక వాసు, కటకం రమేష్, తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, కొండ్రెడ్డి మధు, సిపిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రాపోలు ప్రభాకర్, కర్నాటి శీను, చిలుకూరి అశోక్, గజ్జల కృష్ణారెడ్డి, సరికొండ వెంకన్న, నెల్లూరి శ్రీనివాసులు, పున్న సైదులు, పున్న ధర్మేందర్, తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరులు రాజకీయంగా ఎదగాలి

**కొండమల్లేపల్లి, జూన్ 7, ప్రభాతవార్త:**
నల్గొండ జిల్లా కన్వీనర్ రాధారావు భిక్షపతి దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జ్ తోటపల్లి కిరణ్ దేవరకొండ నియోజకవర్గం ఎనిమిది మండలాల సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నల్గొండ జిల్లా కన్వీనర్ రాధారపు భిక్షపతి, దేవరకొండ నియోజకవర్గం కన్వీనర్ తోటపల్లి కిరణ్ అన్నారు. ఈ నెల 30న కొండమల్లేపల్లిలో సాయి కృప ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే సర్వసభ్య సమావేశ కరపత్రాన్ని ఆదివారం కొండమల్లేపల్లిలో ఆవిష్కరించారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ కుమ్మరులు ఐక్యంగా ఉండి రాజకీయంగా ఎదగాలన్నారు. దేవరకొండ నియోజకవర్గం పరిధిలోని ఎనిమిది మండలాలలో గ్రామ కమిటీలు, కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. కుమ్మరుల హక్కుల సాధన కోసం కలిసికట్టుగా పోరాడాలన్నారు. ఈ కరపత్ర ఆవిష్కరణలో నిదానంపల్లి వెంకటస్వామి, నిమ్మనగోటి వెంకన్న, చిట్టిమల్ల ఆంజనేయులు, కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు ఏరుకొండ రాము, గణపురం వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి దశరథం, తోటపల్లి వెంకటయ్య, నెల్లికంటి గోపి, తోటపల్లి శ్రీనివాస్, బత్తుల ఎల్లయ్య, బొడ్డుపల్లి మల్లయ్య, బొడ్డుపల్లి వెంకటేష్, బత్తుల ప్రసాద్, తోటపల్లి వెంకటేష్, బొడ్డుపల్లి బాలకృష్ణ,, బొడ్డుపల్లి మల్లేష్‌తదితరులు పాల్గొన్నారు.

# అవసరమైన ప్రతి ఒక్కరూ కంటి ఆపరేషన్లు చేయించుకోండి

**మర్రిగూడ, జూన్ 7, ప్రభాతవార్త:**
మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మర్రిగూడ మండల ప్రజలకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రెండవసారి ఏర్పాటుచేసిన 14వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి ్మ రాజగోపాల్ రెడ్డి. వైద్య శిబిరానికి కంటి పరీక్షలు చేయించుకోవడానికి వచ్చిన ప్రతి ఒక్క మహిళలను వృద్ధులను ఆత్మీయంగా పలకరించి వ్యక్తిగత బాగోగులు కుటుంబ బాగోగులు అడిగి తెలుసుకున్నారు. కంటి చికిత్సకు ఎంపికైన వారికి భయపడకుండా చికిత్స చేయించుకోండని ధైర్యం చెప్పారు. కంటి ఆపరేషన్ చేయించుకుంటే ప్రతి ఒక్కరికి చూపు బాగా కనిపిస్తుందని, ఆపరేషన్





అవసరంలేని వారికి పరీక్షలు చేసి కళ్ళజోళ్ళు కూడా ఇస్తామన్నారు. ఆపరేషన్లకు వెళ్లేవారు టెన్షన్ పడకుండా, భయపడకుండా ఉంటేనే ఆపరేషన్ సక్సెస్ అవుతుందని, సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే 9766 మందికి కంటి పరీక్షలు చేయించి, 2198 మందికి ఆపరేషన్లు పూర్తి చేయించామని, 4227 మందికి కళ్ళజోళ్ళు పంపిణీ చేశామని గుర్తు చేశారు. వేలమందికి ఆపరేషన్ చేయించామని ముందు ముందు ఇంకా చేయిస్తామని, ఆపరేషన్లకు ఎంపికైన వారు భయపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన సదుపాయం కల్పించి స్వయంగా భోజనం వడ్డించారు లక్ష్మి రాజగోపాల్ రెడ్డి. ఈ శిభిరంలో 678మందికి పరీక్షలు నిర్వహించగా ,171మంది కంటి ఆపరేషన్ అవసరమని గుర్తించినట్లు, అందులో 108మందిని కంటి ఆపరేషన్‌కు హైద్రాబాద్ తరలించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల, స్థానిక నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.




## నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా కుంభం ఇంద్రసేనారెడ్డి

**మునుగోడు జూన్ 07(ప్రభాతవార్త)**



టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కమిటీ అనుబంధమైన నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా కుంభం ఇంద్రసేనారెడ్డిని నియమిస్తూ టీయూడబ్ల్యూజే (ఐజేయు) నల్గొండ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి శనివారం రాత్రి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ లక్ష్యంగా జిల్లా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇటీవల నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన జిల్లా మహాసభల్లో జిల్లా కమిటీతో పాటు నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని కూడా ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు వెల్లడించారు. జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా నియమితులైన కుంభం ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ,జిల్లా నాయకత్వానికి, వివిధ హోదాలలో ఉన్న సంఘం బాధ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు వీరహత్ హాలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ, జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మాదరి యాదగిరి, ఏరెడ్ల చంద్రశేఖర్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. సంఘం బలోతమే లక్ష్యంగా, అందరి సహకారంతో ముందుకు సాగుతాననీ తెలిపారు. జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా ఎంపిక అయిన కుంభం ఇంద్రసేనారెడ్డికి మండల, జిల్లా వ్యాప్తంగా పలువురు జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## నల్గొండలో ఎన్టీఆర్ విగ్రహంపై దాడికి ఖండన

**కట్టంగూర్, జూన్ 7, ప్రభాతవార్త,**
నల్గొండలో తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహంపై జరిగిన దాడిని దళిత విభాగం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు మాజీ దళిత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, భువనగిరి పార్లమెంట్ అడ్‌హాక్ కమిటీ సభ్యులు గద్దపాటీ వెంకటేశ్వర్లు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ కేవలం ఒక ప్రాంతానికి చెందిన వ్యక్తి కాదని, యావత్ తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక అని కొనియాడారు. తెలంగాణకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో తెలంగాణ ప్రాంతంలో శతాబ్దాలుగా వేళ్లూనుకున్న పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేసి, ఇక్కడి ప్రజలకు నిజమైన సామాజిక స్వాతంత్రం కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్ అని గుర్తుచేశారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం, వారి సంక్షేమం కోసం నిరంతరం శ్రమించిన అటువంటి మహోన్నత వ్యక్తిని, కొందరు నీచులు ఒక ప్రాంతానికి పరిమితం చేస్తూ ముద్ర వేయాలని చూడటం అత్యంత హేయమైన చర్య అని మండిపడ్డారు. నల్గొండలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే గుర్తించి, వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని దళిత విభాగం రాష్ట్ర కమిటీ తరపున తెలంగాణ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అలాగే తెలుగు జాతి గర్వించదగ్గ నాయకుడిపై జరిగిన ఈ దాడిని ఎన్టీఆర్ అభిమానులు, తెలుగు ప్రజలందరూ ముక్తకంఠంతో స్పందించి, తీవ్రంగా ఖండించాలని గద్దపాటీ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.

## జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

**మర్రిగూడ, జూన్ 7, ప్రభాతవార్త:**
తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా 20వ మహాసభలు జూన్ 12న తిప్పర్తి మండలంలోని దుప్పలపల్లి కెఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరుగుతుందని, మహాసభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి కర్నాటి సుధాకర్ అన్నారు. ఆదివారం మర్రిగూడ మండల పరిధిలోని ఇందుర్తి. గ్రామంలోమహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని పాత చట్టాన్ని యధావిధిగా అమలు చేయాలని కోరుతూ పోరాట కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. సంఘం ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాల కాలంలో నిర్వహించిన పోరాటాలు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై జరిగిన ఆందోళనలు సమీక్షి ంచి భవిష్యత్ మూడు సంవత్సరాల పోరాటాలకు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని



తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతాంగ కార్మిక వ్యవసాయ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై రైతులు వ్యవసాయ కార్మికులు కలిసి ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావలసిన ఆవశ్యకత మహాసభలో చర్చించడం జరుగుతుందని అన్నారు. ఉపాధి హామీ కూలీల పెండింగ్ బిల్లులు పని ప్రదేశాలలో ప్రమాదాలు పనిముట్లు పంపిణీ కోసం పట్టణ ప్రాంతాలలో ఉపాధి వర్తింపచేయడం కోసం చర్చించడం జరుగుతుంద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇస్తామని ప్రకటించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏర్పుల యాదయ్య, దొడ్డి అనిత. గిరి యాదమ్మ గిరి సరిత దొడ్డి పద్మ. గుయ్యని సునీత, బండారి పార్వతమ్మ, దొడ్డి సాలమ్మ. చేపూరి రాములమ్మ, లలిత, ఎనమల్ల ఇందిరమ్మ, తదితరులు

# ముగిసిన వేసవి ఉచిత హాకీ శిక్షణ శిబిరం

చిట్యాల రూరల్, జూన్ 03, ప్రభాతవార్త

చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం, రాష్ట్ర యువజన మరియు క్రీడా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గత నెల 24నుండి తెలంగాణ క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్న వేసవి ఉచిత హాకీ శిక్షణా శిబిరం ఆదివారం ముగిసింది. ఈముగింపు కార్యక్రమానికి సర్పంచ్ సాగర్ల భానుశ్రీ భిక్షం ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ క్రీడ అయిన హాకీకి సంబంధించిన శిక్షణా శిబిరాన్ని గ్రామంలో నిర్వహించడం ఆనందదాయకమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన హాకీ శిక్షణ అందించడం గర్వకారణమన్నారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ,



పోటీతత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఇలాంటి ఉచిత శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకుని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారుల వేదిక జిల్లా అధ్యక్షుడు పల్లపు బుద్ధుడు, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పోలగోని స్వామి, కాంగ్రెస్ నాయకుడు పోలగోని నర్సింహలతో కలిసి సర్పంచ్ క్రీడాకారులకు హాకీ స్టిక్స్ లను పంపిణీ చేశారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు క్రీడాకారులకు స్పోర్ట్స్ యూనిఫామ్‌లను, గ్రామానికి చెందిన మద్ది ప్రవీణ్ కుమార్ రెడ్డి క్రీడాకారులకు సాక్స్‌లను అందజేశారు. ఎస్ఎంఎస్ ఫ్రెండ్స్ గ్రూప్, ఆగ్రామానికి చెందిన పట్ల నరసింహ శిక్షణ పొందిన విద్యార్థులకు అల్పాహారాన్ని వేర్వేరుగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉయ్యాల నరేష్, ఏఈఓ మందుగుల శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు గంగాపురం రాము, మర్రి కల్పన, మర్రి సంధ్య, సీనియర్ క్రీడాకారులు జనగాం స్వామి, గంగాపురం వెంకన్న, జనపాల రాము, వార్డు సభ్యురాలు స్వాతి శ్రీనివాస్, ఈర్ల గోపాల్, పట్ల జనార్దన్, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# స్నేహితులను కాపాడి వీరమరణం పొందిన అనురూప్ రెడ్డి..

శాలిగౌరారం జూన్ 7 (ప్రభతవార్త)

ముగ్గురు స్నేహితుల ప్రాణాలు కాపాడి తాను ప్రాణాలు కోల్పోయిన అనురూఫ్ రెడ్డి. ఈయన స్వస్థలం నల్గొండ జిల్లా శాలిగౌరారం కాగా భౌతికకాయం స్వదేశానికి చేరుకుంది. అమెరికాలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి కొన్ని వారాలే అయిన అనురూఫ్ రెడ్డి గత నెల 29న స్నేహితులతో కలిసి టోలెడో బెండ్ రిజర్వాయర్ వద్ద ఈతకు వెళ్ళాడు. నీటి ప్రవాహంలో చిక్కుకొని మునిగిపోతున్న తన ముగ్గురు స్నేహితులను మంచి ఈతగాడైన అనురూఫ్ ఒక్కొక్కరిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చాడు. తాను తిరిగి బయటకు వస్తుండగా అతని కాళ్ళకు నీటి అడుగున ఉన్న ఫిషింగ్ వైర్ చిక్కుకోవడంతో బలమైన ప్రవాహంలో కొట్టుకుపోయి ప్రాణాలు విడిచాడు. అనురూప్ రెడ్డి తల్లిదండ్రులు కోడూరు రాజేందర్ రెడ్డి దుర్గాభవాని హైదరాబాద్ శివారు లోని అబ్దుల్లాపూర్మెట్ మండలం కావడిపల్లి లో నివసిస్తున్నారు. కావడిపల్లిలోనే అనురూప్ రెడ్డి అంతక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 9న ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు చేసేందుకు విమానాశ్రయం నుండి అనురూఫ్ రెడ్డి భౌతికయానికి ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం అధికారిక గౌరవాలతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అమెరిక నుండి భౌతిక కాయం తీసుకురావడానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కీలకంగా సహకరించారు ప్రభుత్వ అధికారుల సమన్వయం పర్యావేక్షణలో కావడిపల్లిలో ఈనెల 9న ఉదయం 11 గంటలకు అంతక్రియలు జరగనున్నాయి. వీరమరణం పొందిన అనురూప్ రెడ్డి త్యాగానికి గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో నివాళులు అర్పించనుంది ఆయన మరణ వార్త తెలిసినప్పటి నుండి శాలిగౌరారం మండల కేంద్రం తో పాటు కావడిపల్లి గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది. మృతుని కుటుంబ సభ్యులు నూకల పద్మా రెడ్డి మాట్లాడుతూ ఎయిర్పోర్టు నుండి ప్రభుత్వ



ప్రోటోకాల్ ప్రకారం అధికారిక గౌరవాలతో అంత్యక్రియలు నిర్వహించేందుకు సహాయ సహకారాలు అందించిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆయన మరణం పట్ల రెడ్డి సంఘం నాయకులు చాడ లోకేందర్ రెడ్డి, చాడ రమేష్ చందర్ రెడ్డి, చాడ సురేష్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

## ఎన్టీఆర్ విగ్రహంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా:

నార్కట్పల్లి ప్రభాతవార్త , జూన్ 07

నల్లగొండ జిల్లాలో జూన్ 6న దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగు ప్రజల ఆరాధ్య నేత నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) విగ్రహంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ భువనగిరి పార్లమెంట్ మాజీ కార్యదర్శి లింగాల యాదయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టకముందు గ్రామీణ ప్రాంత ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు జిల్లా కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. అధికారులను కలిసేందుకు కార్యాలయాల వద్దే వంట చేసుకుని రెండు మూడు రోజులు ఉండాల్సిన దుస్థితి సామాన్య ప్రజలకు ఎదురయ్యేదని గుర్తు చేశారు. ఆ పరిస్థితిని మార్చేందుకు ఎన్టీఆర్ మండల వ్యవస్థను ప్రవేశపెట్టి అధికార వికేంద్రీకరణకు శ్రీకారం చుట్టారని, పరిపాలనను ప్రజలకు చేరువ చేశారని పేర్కొన్నారు. అలాగే పేదల కోసం రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని అమలు చేసి, అధికారులను ప్రజల గడప వద్దకు చేర్చి వారి సమస్యలు వినే విధానాన్ని తీసుకువచ్చారని అన్నారు. నల్లగొండ జిల్లాతో ఎన్టీఆర్‌కు ప్రత్యేక అనుబంధం ఉందని, ఆయన నల్లగొండ నుంచి పోటీ చేసినప్పుడు జిల్లా ప్రజలు అఖండ మెజార్టీతో గెలిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారని చెప్పారు. నల్లగొండ ప్రజలు చూపిన ప్రేమ, విశ్వాసాన్ని ఎన్టీఆర్ జీవితాంతం మరువలేదన్నారు. అలాంటి మహనీయుడి విగ్రహంపై దాడి చేయడం దురదృష్టకరమని, కొందరు వ్యక్తులు రెండు రాష్ట్రాల ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే గుర్తించి, కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ పార్లమెంట్ మాజీ కార్యదర్శి లింగాల యాదయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## మరణించిన మిత్రుని కుటుంబానికి చేయూత



నార్కెట్ పల్లి ప్రభాతవార్త జూన్ 07

ఇటీవలే గోపాలాయిపల్లి నివాసితుడు, నార్కెట్పల్లి గ్రామ పంచాయతీ బిల్ కలెక్టర్ గోషిక వెంకటేష్ అనారోగ్యంతో అకాల మరణం చెందిన విషయం తెలిసిందే. ఆయన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనందు 1988-89 ఎస్ఎస్సి బ్యాచ్ కు చెందినవారు. అతని క్లాసుమేట్సు దాసరి శ్రీరాములు, బైరోజు బిక్షమాచారి, పాండురంగారెడ్డి, కె. సిద్దయ్య, లాయర్ రవి, సప్పిడి నర్స రెడ్డి మొదలైన మిత్రులు కలిసి ఆదివారం అతని భార్యను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. పదివేల రూపాయలు ఆర్థిక సహకారం అందించారు. క్లాస్మెట్ నాగార్జున సాగర్ లో ప్రభుత్వ జూ. కళాశాలలోన అధ్యాపకులు దాసరి శ్రీరాములు మాట్లాడుతూ.. మరణించిన మిత్రుని తిరిగి తీసుకరాలేము గానీ ఇలా ఆపదలో ఉన్న మిత్రునికి తోటి మిత్రులు కలిసి మానవత్వంతో ఆదుకోవచ్చని తెలిపి, ఇలా ఆదుకోవడం అభినందనీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.




## పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలి

: చిట్యాల, జూన్ 7, ప్రభాతవా ర్త



కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ జూన్ 10న కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఐ చిట్యాల మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు పెంచుతూ ప్రజల పైన పెనుభారం మోపడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలు అమలు జరపకుండా కాలయాపన చేయడం సరి అయింది కాదని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్, మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, మండల కౌన్సిల్ సభ్యులు ఎస్కే షరీఫ్, బొలుగూరి లింగయ్య, దేశగాని బాలరాజు, గుండాల సత్తయ్య, రావుల వెంకన్న, కడకంచి రామలింగయ్య, నర్రా శేఖర్రెడ్డి, దండిగానరసింహ తదితరులు ఉన్నారు.

## మహా ధర్నాను విజయవంతం చేయాలి :

చిట్యాల, జూన్ 7, ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇవ్వాలని, 25వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, బస్సు పాసు, రైలు పాసు ఉచిత సౌకర్యం కల్పించాలని, 10 లక్షల వరకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని, 10 కోట్లతో తెలంగాణ ఉద్యమకారుల బోర్డు ఏర్పాటు చేయాలని, తెలంగాణ ఉద్యమ కారుని యొక్క ఇంట్లో ఒక్కరికి ప్రైవేటు గాని గవర్నమెంట్ పరంగా ఒక ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు ఇందిరా పార్కు వద్ద పెద్ద ఎత్తున నిర్వహించే మహా ధర్నాకు రాష్ట్ర నలుమూలల నుండి తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో చికిలం మెట్ల అశోక్ కోరారు.

## గుండెపోటుతో రైతు మృతి రైతు

చిట్యాల రూరల్, జూన్ 7, ప్రభాతవార్త :



రంగారెడ్డి జిల్లా కోహెడలో ఏర్పాటు చేయనున్న అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్‌కు ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి శనివారం శంకుస్థాపన చేసిన సందర్భంగా నిర్వహించిన సభకు హాజరై తిరుగు ప్రయాణంలో బస్సులో వస్తుండగా గుండెపోటుతో మృతి చెందిన చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన రైతు పప్పుల ఎల్లయ్య మృతిపై ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం వట్టిమర్తి గ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి ఎల్లయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున మృతుడి కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సహాయ చెక్కుతో పాటు ఎమ్మెల్యే తన వ్యక్తిగత సహాయంగా రూ.50 వేల నగదును అందించి కుటుంబానికి అండగా నిలిచారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు ఎల్లయ్య మృతి బాధాకరమని పేర్కొన్నారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, తహసీల్దార్ విజయ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కాటం వెంకటేశం, ఆర్ఐ షరీఫ్, చిట్యాల పీఏసీఎస్ డైరెక్టర్ నర్రా మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, నాయకులు మేడి శ్రీను, కోనేటి యాదగిరి, బట్టు అయిలేష్, అందే రాములు, తదితరులు పాల్గొన్నారు.

## చెత్త సేకరణకు ఇక నాలుగు డబ్బాలు....

.రాజపేట, జూన్ 7: ప్రభాతవా

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు చెత్త నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు గ్రామపంచాయతీలు కొత్త విధానాన్ని అమలు చేస్తున్నాయి. ఇకపై ఇంటింటి నుంచి వచ్చే చెత్తను నాలుగు వేర్వేరు డబ్బాల్లో సేకరించేలా చర్యలు చేపడుతున్నారు. ఈ విధానం ద్వారా తడి, పొడి, ప్లాస్టిక్, ప్రమాదకర వ్యర్థాలను వేర్వేరుగా సేకరించి శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించనున్నారు. ప్రస్తుతం చాలా చోట్ల అన్ని రకాల వ్యర్థాలను ఒకే చోట వేయడం వల్ల చెత్త నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనివల్ల పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు రీసైక్లింగ్ ప్రక్రియ కూడా ప్రభావితమవుతోంది. ఈ సమస్యలకు పరిష్కారంగా నాలుగు డబ్బాల విధానాన్ని అమలు చేయాలని అధికారులు నిర్ణయించారు. కొత్త విధానం ప్రకారం ఆకుకూరల అవశేషాలు, ఆహార పదార్థాల మిగులు వంటి తడి చెత్తను ఒక డబ్బాలో, కాగితాలు, గుడ్డలు, ఇతర పొడి వ్యర్థాలను మరో డబ్బాలో వేయాలి. ప్లాస్టిక్ వస్తువులను ప్రత్యేక డబ్బాలో, బ్యాటరీలు, బల్బులు, ఇతర ప్రమాదకర వ్యర్థాలను మరో డబ్బాలో వేయాల్సి ఉంటుంది. ఈ విధానం అమలుతో చెత్తను సులభంగా వర్గీకరించి రీసైక్లింగ్‌కు పంపించవచ్చని అధికారులు చెబుతున్నారు. తడి చెత్తతో సేంద్రియ ఎరువుల తయారీకి అవకాశం ఉండగా, ప్లాస్టిక్ వ్యర్థాలను పునర్వినియోగానికి ఉపయోగించవచ్చు. దీంతో చెత్త పరిమాణం తగ్గి పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందనుంది. గ్రామాల్లో పరిశుభ్రతను కాపాడేందుకు ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రతి ఇంటి వారు చెత్తను సరైన డబ్బాల్లో వేస్తే గ్రామాలు మరింత పరిశుభ్రంగా మారడంతో పాటు స్వచ్ఛ గ్రామాల లక్ష్యం సాకారం అవుతుందని పేర్కొంటున్నారు. నాలుగు డబ్బాల విధానం విజయవంతమైతే గ్రామీణ ప్రాంతాల్లో చెత్త నిర్వహణలో గణనీయమైన మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు.

# గురువులే నా జీవితానికి మార్గదర్శకులు

రాజాపేట జూన్ 7 ప్రభాతవార్త

మనిషి జీవితంలో తల్లిదండ్రులు జన్మనిస్తే, గురువులు జీవితానికి దిశానిర్దేశం చేస్తారని తుర్కపల్లి మండలం దేవోజ్ తండాకు చెందిన ఉపాధ్యాయురాలు ధీరవత్ రజిత అన్నారు. తన జీవితంలో గురువులు శేఖర్ సార్, నిర్మల మేడమ్ పాత్రను గుర్తు చేసుకుంటూ ఆమె భావోద్వేగానికి గురయ్యారు. తుర్కపల్లి మండలం దేవోజ్ తండాకు చెందిన ధీరవత్ మోతీరం, ధీరవత్ శాంతి దంపతుల కుమార్తె అయిన రజిత మారుమూల గ్రామంలో జన్మించి పెరిగారు. సాధారణ కుటుంబ నేపథ్యం ఉన్నప్పటికీ ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగారు. 2024 డీఎస్సీ లో ఉపాధ్యాయ ఉద్యోగం సాధించి ప్రస్తుతం రాజాపేట మండలం లక్ష్మక్కపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. బొమ్మలరామారం మండలం కందిళ్లకుంట తండాకు చెందిన శ్రీనుతో ఆమె వివాహం జరిగింది. భర్త ప్రోత్సాహం సైతం సెల్యూట్ చేస్తుంది. ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ, "ముందుగా నా తల్లిదండ్రులు ధీరవత్ మోతీరం, ధీరవత్ శాంతి గారికి పాదాభివందనాలు. నన్ను కన్నది వారు



అయినప్పటికీ, నేడు నేను సమాజంలో గౌరవప్రదమైన స్థాయిలో నిలబడేందుకు కారణమైన వారు నా గురువులు శేఖర్ సార్, నిర్మల మేడమ్" అని తెలిపారు. తనలోని ప్రతిభను గుర్తించి, నాపై నాకే నమ్మకం కలిగించిన వారు తన గురువులేనని ఆమె పేర్కొన్నారు. నిరుత్సాహానికి గురైన ప్రతిసారి ధైర్యం చెప్పి లక్ష్యం వైపు నడిపించారని, ప్రతి అడుగులోనూ అండగా నిలిచి తన విజయాన్ని తమ విజయంగా భావించారని తెలిపారు. నాకు ఉపాధ్యాయ ఉద్యోగం వచ్చిన రోజు నా కంటే, నా తల్లిదండ్రుల కంటే ఎక్కువ సంతోషించింది నా గురువులే. వారి కళ్లలో కనిపించిన ఆనందం జీవితాంతం మరచిపోలేని జ్ఞాపకం" అని రజిత భావోద్వేగంతో చెప్పారు. శేఖర్ సార్ గురించి మాట్లాడుతూ, "ప్రతి విద్యార్థి చదువుకోవాలి.. జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలి" అనేదే ఆయన తపన అని తెలిపారు. విద్యార్థుల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ, అవసరమైన వారికి సహాయం చేయడంలో ఎప్పుడూ ముందుంటారని కొనియాడారు. స్వార్థం, కల్మషం లేని వ్యక్తిత్వంతో ఎందరో విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. అదేవిధంగా నిర్మల మేడమ్ విద్యార్థుల పట్ల అపారమైన ప్రేమ, ఆప్యాయత చూపిస్తూ తల్లి మమకారంతో ప్రోత్సహిస్తారని, విద్యార్థుల విజయాలను తమ కుటుంబ విజయాలుగా భావించే అరుదైన గురువుల్లో ఆమె ఒకరని తెలిపారు. తల్లిదండ్రులు నాకు జన్మనిస్తే, నా గురువులు నాకు జీవితాన్ని ప్రసాదించారు. వారి ఆశీస్సులు, మార్గదర్శకత్వం నా జీవితాంతం నాకు ప్రేరణగా నిలుస్తాయి. నేను కూడా ఉపాధ్యాయురాలిగా మరెందరో విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తాను" అని ధీరవత్ రజిత పేర్కొన్నారు.

# ప్రత్యేక అవసరాలు గల పిల్లలకి భవిత కేంద్రాలు ఓ వరం..

## . లక్ష్యాలను నెరవేస్తున్న రాజపేట సెంటర్...

.. రాజాపేట, జూన్ 7 ప్రభాతవార్త

జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర శిక్ష విభాగం ఆధ్వర్యంలో నడుస్తున్న భవిత కేంద్రాలు ప్రత్యేక అవసరాలు గల పిల్లల పాలిట ఒక గొప్ప వరంగా మారింది. . దివ్యాంగ, మానసిక శారీరక సవాళ్లు ఎదుర్కొంటున్న చిన్నారులకు సాధారణ జీవితాన్ని, నాణ్యమైన విద్యను అందించడమే ఈ కేంద్రాల ముఖ్య ఉద్దేశం. ఈ కేంద్రాలకు సంబంధించిన ముఖ్యమైన విషయాలు, వాటిని ఉపయోగించుకునే విధానం కింద ఇవ్వబడింది. భవిత కేంద్రాల ముఖ్యమైన విషయాలు : భవిత కేంద్రాలు కేవలం చదువు చెప్పే పాఠశాలలు మాత్రమే కావు, ఇవి పిల్లల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడే పునరావాస కేంద్రాలు. ప్రత్యేక ఉపాధ్యాయుల పర్యవేక్షణ: ప్రతి కేంద్రంలో వైద్య విధానాలు, ప్రత్యేక బోధనలో శిక్షణ పొందిన ఐ.ఈ.ఆర్.పి, ప్రత్యేక ఉపాధ్యాయులు అందుబాటులో ఉంటారు. వీరు పిల్లల మానసిక, శారీరక స్థితిని బట్టి ప్రత్యేక బోధనా పద్ధతుల ద్వారా శిక్షణ ఇస్తారు. థెరపీ సేవలు: పిల్లల్లో శారీరక



చలనాలను మెరుగుపరచడానికి వారానికి ఒకసారి నిపుణులైన ఫిజియోథెరపిస్టుల ద్వారా ఉచితంగా ఫిజియోథెరపీ సేవలు అందిస్తారు. ఫిజియోథెరపిస్ట్ రాజపేట భవిత సెంటర్కు మచ్చ స్రవంతి విశేష సేవలు అందిస్తున్నారు. అవసరమైన చోట స్పీచ్ థెరపీ (మాటల శిక్షణ) కూడా ఇస్తారు. ఉచిత ఉపకరణాల పంపిణీ: అలింకో వంటి ప్రభుత్వ సంస్థల సహకారంతో విద్యార్థుల అవసరాలకు తగ్గట్టుగా ఉచితంగా వీల్ చైర్స్, వినికిడి యంత్రాలు ట్రై సైకిళ్లు, క్రచెస్, బ్రెయిలీ కిట్లను అసెస్మెంట్ క్యాంపుల ద్వారా పంపిణీ చేస్తారు. పాఠశాల సంసిద్ధత : తీవ్రమైన వైకల్యం



ఉన్న పిల్లలకు నేరుగా పాఠశాల వాతావరణం అలవాటు కావడం కష్టం. కాబట్టి, భవిత కేంద్రాలలో వారికి కనీస జీవన నైపుణ్యాలు (స్నానం చేయడం, బట్టలు వేసుకోవడం, తినడం వంటివి) సామాజిక నైపుణ్యాలు నేర్పి, ఆపై సాధారణ పాఠశాలల్లో చేర్పించడానికి సిద్ధం చేస్తారు. హోమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ : అసలు కేంద్రానికి రాలేని తీవ్రమైన వైకల్యం గల పిల్లల కోసం వారాంతాల్లో (ఉదాహరణకు శనివారాల్లో) ఐ.ఈ.ఆర్.పి లు నేరుగా వారి ఇంటికే వెళ్లి విద్యాబుద్ధులు, నైపుణ్యాలు నేర్పుతారు. ప్రభుత్వ ఆర్థిక సహాయాలు అలవెన్సులు: భవిత కేంద్రాలలో నమోదైన విద్యార్థులకు ప్రభుత్వం పలు రకాల ఆర్థిక సదుపాయాలను కల్పిస్తుంది: అలవెన్స్ / సదుపాయంవివరాలు రవాణా భత్యం కేంద్రానికి వచ్చి వెళ్లడానికి నెలకు సుమారు ..500 అందిస్తారు. ఎస్కార్ట్ అలవెన్స్ తోడుగా వచ్చే తల్లిదండ్రులు, సంరక్షకునికి నెలకు ..550 ఇస్తారు. గర్ల్స్ స్టైఫండ్ ప్రత్యేక అవసరాలు గల బాలికల ప్రోత్సాహానికి నెలకు ..200 అందిస్తారు. రీడర్ అలవెన్స్ దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు చదివి వినిపించే వారికి రీడర్ అలవెన్స్ ఉంటుంది. స్కాలర్‌షిప్‌లు ఉ న ్ న త తరగతుల (9 నుంచి 12వ తరగతి) దివ్యాంగ విద్యార్థులకు వార్షిక స్కాలర్‌షిప్‌లు అందుతాయి. మధ్యాహ్న భోజనం కేంద్రానికి వచ్చే పిల్లలందరికీ సమీప ప్రభుత్వ పాఠశాలల ద్వారా ఉచిత మధ్యాహ్న భోజనం అందుతుంది. భవిత కేంద్రాలను ఉపయోగించుకునే విధానం : గ్రామంలో లేదా పరిసర ప్రాంతాలలో ఎవరైనా ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఉంటే, వారిని భవిత కేంద్రంలో చేర్పించడానికి ఈ విధానాన్ని అనుసరించాలి: సమీప కేంద్రాన్ని గుర్తించడం మండల పరిధిలోప్రతి మండల కేంద్రంలో, ఒక ముఖ్యమైన ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో భవిత కేంద్రం ఉంటుంది. స్థానిక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని, మండల విద్యాధికారిని సంప్రదించి కేంద్రం ఎక్కడుందో తెలుసుకోవచ్చు. ఐ.ఈ.ఆర్.పి ల సంప్రదింపు ప్రాథమిక పరిశీల నకేంద్రంలోని ప్రత్యేక ఉపాధ్యాయుడిని కలిసి బాపతు గల బాబు/పాపను చూపించాలి. వారు ఆ పిల్లాడికున్న సమస్య (వినికిడి లోపం, దృష్టి లోపం, బుద్ధిమాంద్యం, అంగవైకల్యం లేదా ఆటిజం) ఏంటో ప్రాథమికంగా అంచనా వేస్తారు. సదరం సర్టిఫికెట్ నమోదు ప్రభుత్వ గుర్తింపు కొరకు పిల్లల వైకల్య శాతాన్ని ధృవీకరించే సదరం సర్టిఫికేట్, ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలను భవిత కేంద్రంలో సమర్పించి పేరు నమోదు చేసుకోవాలి. (సదరం సర్టిఫికేట్ లేకపోతే ఐ.ఈ.ఆర్.పి లు క్యాంపుల ద్వారా ఇప్పించడానికి సహాయం చేస్తారు). సౌకర్యాలు, శిక్షణ పొందడం రోజువారీ ప్రణాళిక పేరు నమోదు పూర్తయ్యాక, పిల్లల మానసిక స్థితిని బట్టి వారిని రోజువారీ క్లాసులకు, వారానికి కొన్ని రోజులు థెరపీల కోసం కేంద్రానికి తీసుకురావచ్చు. తీవ్రత ఎక్కువగా ఉంటే హోమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ కోసం ఉపాధ్యాయులను కోరవచ్చు. ముఖ్య గమనిక: ప్రభుత్వం నిర్వహించే మెడికల్ అసెస్మెంట్ క్యాంపుల ద్వారా ఈ పిల్లలకు ఉచితంగా జైపూర్ కాళ్లు, వినికిడి మిషన్లు అందడమే కాకుండా, శస్త్రచికిత్సలు అవసరమైన పిల్లలను గుర్తించి ఆరోగ్యశ్రీ, సర్వశిక్షా నిధులతో ఉచితంగా ఆపరేషన్లు కూడా



చేయిస్తారు. తల్లిదండ్రులు ఓపికతో, నమ్మకంతో భవిత కేంద్రాల సేవలను ఉపయోగించుకుంటే, ప్రత్యేక అవసరాలు గల పిల్లలు కూడా సమాజంలో తమ కాళ్లపై తాము నిలబడగలిగేలా ప్రయోజకులవుతారు. లక్ష్య సాధన దిశగా రాజాపేట : రాజపేట మండలంలోని భవిత సెంటర్ ప్రభుత్వ లక్ష్య సాధన దిశగా కొనసాగుతోంది. వేసవి సెలవులలో ఎంఈఓ చందా రమేష్ పర్యవేక్షణలో ఫిజియోథెరపీ పర్యవేక్షణలో జరిగింది. దివ్యాంగ విద్యార్థులకు ప్రతి సంవత్సరము అలింపు సంస్థ ద్వారా సహాయ ఉపకారణాలను అందిస్తున్నట్లు ఐ ఈ ఆర్ టి సంధ్యారాణి తెలిపారు.

## తోటి స్నేహితుల మధ్య కరాటే బాలు జన్మదిన వేడుకలు

రాజాపేట జూన్ 7 ప్రభాతవార్త

రాజాపేట మండలం రేణిగుంట గ్రామానికి చెందిన నీరటి బాల నర్సయ్య కరాటే బాలు జన్మదిన వేడుకలు చిన్ననాటి స్నేహితుల మధ్య జరిగింది. ఆదివారం మదన దుర్గమ్మ దగ్గర 1982 83 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల మధ్య ఘనంగా సంబరాలను జరుపుకున్నారు. సంబరాల్లో వారాల శ్రీనివాసు, ఎం. ఎస్. సత్యనారాయణ దాస్, గాండ్ల నరసింహారావు, ఊట్కూరి రమేష్ గౌడ్, ధర్మ మహేందర్ రెడ్డి, కె చంద్రయ్య బుడమ సత్యనారాయణ గుప్తా, తదితరులు పాల్గొన్నారు. మిత్రులందరికీ కేక్ కట్ చేయగా తోటి స్నేహితులు శాలువా పుష్పగుచ్చాలతో కరాటే బాలును సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# అర్హులైన వారికి ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

:కందుల హనుమంతు

రామన్నపేట, జూన్ 7 ప్రభాతవార్త

అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, వృద్ధాప్య పింఛన్లు ఇవ్వాలని ఏం పార్టీ మండల కార్యవర్గ సభ్యులు కందుల హనుమంతు, పట్టణ కార్యదర్శి మునుకుంట్ల లెనిన్ లు డిమాండ్ చేశారు. ఆదివారం జరిగిన సిపిఎం పట్టణ కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో జరిగిన గ్రామ సభల్లో నాలుగు వందల మంది ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకున్నారని,అర్హులైన పేదలను గుర్తించి ఇండ్లను మంజూరు చేయాలని అన్నారు. పట్టణంలో అపరిష్కృతంగా నెలకొన్న సమస్యలను అధికారులు పరిష్కరించాలని, పద్మశాలి కాలనీలో మంచినీటి నూతన ట్యాంకు నిర్మించాలని, సాకరికుంట నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకు వరద కాలువ నిర్మించాలన్నారు. 14వ వార్డులో కోర్టు కాలనీ నుండి పెద్దమోరి వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించాలని, నేతాజీ క్లబ్ స్థలం అన్యాక్రాంతం కాకుండా కాపాడి అందులో జిమ్మును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.



ఈ సమావేశంలో సిపిఎం నాయకులు భావండ్లపల్లి బాలరాజు గాదె నరేందర్, గొరిగె సోములు, వల్లే సత్యం, ఆముద ఆంజనేయులు, తరిగొప్పుల వెంకటరెడ్డి గంజి అశోక్,కొండూరు వెంకటేశం, రాసాల రమేష్, అప్పం సంతోష్, కదారి రాములు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు పనులు పూర్తి చేయాలని బి.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో

మోత్కూర్ జూన్ 7 ప్రభాతవార్త

మోత్కూర్ నుండి రాజన్న గూడెం వరకు నిలిపివేసిన రోడ్డు పనులను పూర్తి చేయాలని బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం పనకబండ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఐదు కోట్ల 80 లక్షల రూపాయలు మంజూరు చేయించి ప్రధాన రహదారి పనులు ప్రారంభిస్తే ఎన్నికల నిబంధనలతో పనులు ఆగిపోయాయని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 30 నెలలు కావస్తున్న రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయక ప్రయాణికులకు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఎలాంటి అభివృద్ధి చేయకపోగా నిర్మాణ పనులను కూడా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఆర్ అండ్ బి అధికారులు ఫోన్లో మాట్లాడి ఈనెల 15 తారీకు వరకు రోడ్డు పనులు పూర్తి చేస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకోని విరమించారు. ఈ కార్యక్రమంలో మండలం పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ మున్సిపల్ అధ్యక్షులు జంగా శీను మాజీ మార్కెట్ చైర్మన్ కొనతం యాకోబు రెడ్డి రైతు బంధు మాజీ అధ్యక్షులు కొండ సోమల్లు మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్ మాజీ సర్పంచ్ భయాన్ని పిచ్చయ్య రాంపాక నాగయ్య మూడో వార్డు కౌన్సిలర్ సుల్తాన్ స్వామి ఎస్సి ఎస్టి మానిటరింగ్ మెంబర్ దాసరి తిరుమలేష్ సింగిల్ విండో డైరెక్టర్ సామ పద్మా రెడ్డి మండల మున్సిపాలిటీ నాయకులు కంచర్ల కాంత్ కుమార్ రెడ్డి కూరెళ్ల పరమేష్ జంగా శివ



మొరిగాల శ్రీను బొడిగ శ్రీను వెంకన్న కోక బిక్షం చేతరాశి చంద్రయ్య లోతుకుంట స్వామి అన్నందాస్ విద్యాసాగర్ తాటి లక్ష్మణ్ పొన్నెబోయిన మచ్చ గిరి జంగ నరేష్ కూరెళ్ల రమేష్ చుక్క అశోక్ దాసరి నరేష్ దాసరి నవీన్ కొంపెల్లి మల్లేష్ బొడిగ మల్లేష్ పసునూరి యాదయ్య చెడిపల్లి ఆనందు నాగరాజు బోడ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ హిందూ కళాశాలలో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రామన్నపేట, జూన్ 7 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీ హిందూ డిగ్రీ కళాశాలలో 2012 2015 విద్యా సంవత్సరంలో బీకాం కంప్యూటర్స్ అభ్యసించిన విద్యార్థినీ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. వారు చదివిన నాటి జ్ఞాపకాలను, గురువులు వారికి బోధించిన జీవిత ప్రమాణాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. నాటి గురువులు నేర్పిన విద్య వల్లనే తాము ప్రభుత్వ రంగ, ప్రైవేటు రంగ సంస్థలలో , సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ కార్యక్రమాలలో ఉండటానికి ప్రధాన కారణమన్నారు. తమ తమ కుటుంబాలతో కలిసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని వారు తెలిపారు అనంతరం కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ పనకంటి భాస్కరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ జీవితంలో విద్య గొప్ప జీవిత ప్రమాణాలను నేర్పిస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చంద్రశేఖర్, అధ్యాపకులు శ్రీదేవి, కే .నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



బీబీనగర్, జూన్ 7 ప్రభాతవార్త:

బీబీనగర్ మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ బీబీనగర పదో తరగతి(20002001) పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2026(సిల్వర్ జూబ్లీ)లో తాము చదువుకున్న పూర్వ విద్యార్థులు, విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయని ఉపాధ్యాయులు కలుసుకొని తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తాము చదువుకున్న పూర్వ విద్యార్థులలో ఎవరికి ఏ ఆపద వచ్చిన అందరం ముందుండాలని, ఆర్థిక ఇబ్బందులున్న వారికి వెల్ఫేర్ ద్వారా సహాయ సహకారాలు అందించాలని ఈ కార్యక్రమం ద్వారా తీర్మానించుకున్నారు. గురువులు తమ పూర్వ విద్యార్థులను కలిసినందుకు వారు వివిధ అభివృద్ధి రంగాలలో రాణిస్తున్న వారిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు సుదర్శన్ సార్, రామ్మూర్తిసార్, భారతమ్మ మేడమ్, గుత్తా రవీందర్ రెడ్డి, పూర్వ విద్యార్థులు, మంచాల రవికుమార్, దవడి కుమార్, ఎర్రబోతు భాస్కర్, తలారి సునీల్, చంద్రగిరి సురేష్, తుపెల్లి రఘురాంరెడ్డి, లింగారెడ్డి, నాగరాజు, వినోద్, విష్ణువర్ధన్ రెడ్డి, సంతోష్, బుల్లదు సతీష్, మారబోయిన సురేష్, లావణ్య రెడ్డి, గీతా, కవిత, రేణుక, మల్లేశ్వరి, ధన రేఖ, మాళవిక, కవిత, తదితరులు పాల్గొన్నారు.

## తోటి మిత్రుడి కి ఆర్థిక సాయం

మోత్కూర్ జూన్ 7 ప్రభాతవార్త



జిల్లా పరిషత్ మోత్కూర్ 2005 2006 10వ తరగతి బ్యాచ్ కి చెందిన కందుకూరు రాజు డయాలసిస్ వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న తోటి మిత్రులు 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని స్నేహితుని భార్య కందుకూరు సుజాతకు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కూరెళ్ళ రాజశేఖర్, ఎడ్ల యాకు, బుంగపట్ల మహేష్, కడమంచి ధనుంజయ్, గొలుసుల శేఖర్, కందుల కవిత, తదితరులు పాల్గొన్నారు

## వెంకటాపూర్ వద్ద 700 ఎంఎం ప్రధాన పైప్‌లైన్‌కు భారీ లీకేజీలు

రెండు రోజులపాటు మరమ్మత్తులు.142 ఆవాసాలకు నీటి సరఫరా నిలిపివే ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు పంచాయతీలకు ఆదేశాలు

యాదాద్రి భువనగిరిబ్యూరో , ప్రభాతవార్త :

జిల్లా వ్యాప్తంగా గోదావరి తాగునీటి సరఫరా తాత్కాలికంగా నిలిపివేయబడనున్న నేపథ్యంలో ప్రజలు, స్థానిక సంస్థలు అప్రమత్తమయ్యాయి. తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామ శివారులో మిషన్ భగీరథకు చెందిన 700 ఎంఎం డి.ఐ ప్రధాన పైప్‌లైన్‌లో భారీ లీకేజీలు ఏర్పడటంతో అత్యవసర మరమ్మత్తు పనులు చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. ఈ కారణంగా నేడు, రేపు గోదావరి నీటి సరఫరా పూర్తిగా నిలిపివేస్తున్నట్లు మిషన్ భగీరథ శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ పి. కరుణాకరన్ ప్రకటించారు. ఈ మరమ్మత్తుల ప్రభావం జిల్లాలోని 8 మండలాలపై పడనుంది. ఆలేరు, ఆత్మకూర్(ఎం), భువనగిరి, మోటకొండూరు, యాదగిరిగుట్ట, రాజాపేట, గుండాల, తుర్కపల్లి మండలాల పరిధిలోని మొత్తం 142 ఆవాసాలకు తాగునీటి సరఫరా నిలిచిపోనుంది. మండలాల వారీగా ఆలేరు మండలంలో 18, ఆత్మకూర్(ఎం)లో 12, భువనగిరిలో 1, మోటకొండూరులో 24, యాదగిరిగుట్టలో 26, రాజాపేటలో 33, గుండాలలో 23, తుర్కపల్లిలో 5 ఆవాసాలు ప్రభావితమవుతున్నట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, యాదగిరిగుట్ట మున్సిపాలిటీ, ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో కూడా తాగునీటి సరఫరా నిలిచిపోనుంది. ముఖ్యంగా వేసవి కాలం కొనసాగుతుండటం, యాదాద్రి దేవస్థానానికి ప్రతిరోజూ వేలాది మంది భక్తులు తరలివస్తుండటంతో నీటి అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. పైప్‌లైన్‌లో ఏర్పడిన లీకేజీలు మరింత విస్తరించే ప్రమాదం ఉండటంతో అత్యవసరంగా మరమ్మత్తులు చేపడుతున్నామని అధికారులు తెలిపారు. భారీ సామర్థ్యం గల ప్రధాన పైప్‌లైన్ కావడంతో ప్రత్యేక యంత్రాలు, సాంకేతిక సిబ్బందిని రంగంలోకి దింపినట్లు సమాచారం. పనులు పూర్తయిన వెంటనే దశలవారీగా సరఫరాను పునరుద్ధరిస్తామని మిషన్ భగీరథ శాఖ వెల్లడించింది. నీటి సరఫరా నిలిచిపోనున్న నేపథ్యంలో గ్రామ పంచాయతీలు, మున్సిపల్ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ అయ్యాయి. స్థానిక బోర్లు, నీటి వనరులను వినియోగించుకోవాలని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా నిర్వహించేందుకు కూడా చర్యలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. ఇక ప్రజలు అవసరమైన మేరకు ముందుగానే తాగునీటిని నిల్వ చేసుకోవాలని, నీటిని వృథా చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో మరమ్మత్తు పనులను వేగంగా పూర్తిచేసి గోదావరి నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని అధికారులు తెలిపారు.

## కిడ్నీ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

దుమ్ముగూడెం ప్రభాత వార్త :

మండల పరిధిలోని ఏకే నగర్ కాలనీలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న కుటుంబానికి నరసాపురం గ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్న అరుణాచల వ్యవస్థాపకుడు శివ నాగ స్వామి ఆధ్వర్యంలో శనివారం 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు ఏకే నగర్ కాలనీకి చెందిన ఈతలపాక అలివేలు అనే మహిళ కిడ్నీ వ్యాధితో బాధపడుతుందని తెలిసి ఈ ఆర్థిక సహాయాన్ని యలమంచి శ్రీనుబాబు చేతులమీదుగా అందించారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మహేష్ శివగణం నవీన్ రెడ్డి పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు




# ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభం సొంతింటి కల

వేములపల్లి, జూన్ 7 ప్రభాత వార్తతెలంగాణ

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కల సాకారమవుతోందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు.ఆదివారం వేములపల్లి మండలంలోని ఆమనగల్లు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన 14 మంది లబ్ధిదారులు నిర్మాణ పనులు పూర్తి చేయడంతో, వారి నూతన గృహాలను వారు ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరేలా కృషి చేస్తామని తెలిపారు.జిల్లాలో 931 మహిళా భవనాలు మంజూరై ప్రారంభ దశలో ఉన్నాయని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నల్లగొండ జిల్లా రాష్ట్రంలోనే ముందంజలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణారెడ్డి, డీఎస్పీ రాజశేఖర్ రాజు, సిఐ పి ఎన్ డి ప్రసాద్, తహసీల్దార్ హేమలత, ఎంపీడీవో జితేందర్ రెడ్డి, ఎస్ ఐ



వెంకటేశ్వర్లు, పిసిసి సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలికాంతరెడ్డి, సర్పంచులు పిల్లల సందీప్, ఎలికంటి భరత్ పాల్గొన్నారు

# బస్సు సౌకర్యం కల్పించాలని వినతిపత్రం అందచేత

మాడుగులపల్లి, జూన్ 07 ప్రభాత వార్త

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టా త్మాకంగా అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లో భాగంగా, మాడుగులపల్లి మండలం లోని, కుక్కడం మీదుగా, గండ్ర వాని గూడెం,తోపు చర్ల ,బొమ్మకల్, భీమన పల్లి, కల్వల పాలెం, పాముల పాడు మీదుగా సూర్యాపేట వరకు ఆయా, గ్రామాల ప్రయాణికుల సౌకర్యార్థం బస్సు సౌకర్యం కల్పించాలని మిర్యాలగూడ ఆర్టీసీ డిపో మేనేజర్ రాం మోహన్ రెడ్డి కీ, వినతిపత్రం అందచేసిన భీమన పల్లి మాజీ సర్పంచ్ కంది మళ్ల మోహన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో కూడ పలు మార్లు నల్లగొండ నుంచి బొమ్మకల్ మీదుగా, నల్లగొండ బస్సు ను. మిర్యాలగూడ నుంచి తోపుచర్ల, పాముల పాడు మీదుగా సూర్యాపేట వరకు, ఆయా గ్రామాలను కలుపు కొని బస్సు ను నడపాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి, తెలియ పరిచినట్లు, ఇది రెండు మండలాల లోని దాదాపు 15 గ్రామాల ప్రజలకు, ప్రయాణికు లకు, సౌకర్యం కల్పించిన వారవుతారని, తక్షణమే బస్సు



ఏర్పాటుకు చొరవ తీసుకోవలని కోరారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు, యువత తదితరులున్నారు.

# ప్రతిష్టాపన మహోత్సవ కరపత్ర ఆవిష్కరణ

మిర్యాలగూడ, జూన్ 7. ప్రభాతవార్త:.



మిర్యాలగూడ పట్టణంలోని సబ్ జైల్ రోడ్డు శ్రీ మహాలక్ష్మి నగర్ నందు వెలసిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో ఈనెల 29న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమ ఆహ్వాన కరపత్రికను ఆదివారం దేవాలయ గౌరవాధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కోడి వెంకట్ యాదవ్, బెజ్జం వెంకటేశ్వర్లు మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంత భక్తుల మనో వాంఛలతోపాటు కోరిన కోరికలు తీర్చి కొంగుబంగారమై వెలిసిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలన్నారు. ఆలయ అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా ప్రశాంతమైన వాతావరణం కల్పించేందుకు ఆలయాన్ని తీర్చిదిద్దను న్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కోశాధికారి కర్నాటి శ్రీనివాసరావు, డివిపి సుబ్బారావు, అశోక్, సత్రాం, సైదా నాయక్, దామోదర్ రెడ్డి, పూలమ్మ, గీత,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ బంగారు మైసమ్మ తల్లి పండగ మహోత్సవ వేడుకలు



మిర్యాలగూడ, జూన్ 7. ప్రభాతవార్త:.

ప్రజలందరూ ఆధ్యాత్మిక భక్తి భావనతో మెలిగి సుఖశాంతమైన ప్రశాంతమైన జీవనాన్ని అలవర్చుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్ ) అన్నారు. ఆదివారం పట్టణంలోని బంగారుగడ్డలో భక్తుల కోరికలు తీర్చే కొంగుబంగారమై వెలిసి కొలువైయున్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి పండుగ మహోత్సవం వేడుకలు సంప్రదాయబద్ధంగా అత్యంత వైభవంగా భక్తుశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకలలో మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి లతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ, ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు.అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వారు అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారి కృపా కరుణాకటాక్షాలతో సర్వ మానవాళి అష్టయి రారోగ్యాలు, పాడి పంటలు మంగళకరములు అందజేయాలని మనస్ఫూర్తిగా వేడుకున్నారు. భక్తుల సౌకర్యార్థం దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆలగడప విజయకుమారి గిరిధర్, షేక్ జావిద్, దేశిడి శ్రీశేఖశేఖర్ రెడ్డి తదితరులున్నారు.

# ప్రయివేటు పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి

మాడుగులపల్లి, జూన్ 07 ప్రభాత వార్త



విద్యా సంస్థలు ప్రారంభం అవుతున్న వేళ, ప్రైవేటు విద్యా సంస్థలు ఆర్థిక దోపిడీకీ పాల్పడుతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని, ఈ ఫీజుల నిలువు దోపిడీని అరికట్టాలని లేని పక్షం లో, డీవైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో, డిఈఓ, ఎంఈఓ కార్యాల యాలను ముట్టడి చేయ ఎన్నున్నట్లు, డివై ఎఫ్ ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీను డిమాండ్ చేశారు.క్షేత్ర స్థాయిలో ప్రభుత్వాలు ఫీజుల కట్టడికి చర్యలు తీసుకుంటున్నట్లు చెబుతున్న అది ఎక్కడ కనబడటం లేదని, ఇకనైనా ప్రభుత్వం, ప్రయివేటు పాఠశాల ల విషయం లో కఠినంగా వ్యవహరించి, ప్రభుత్వ పాఠశాల ల భాలోపేతానికి కృషి చేయాలనీ కోరారు

# సమస్యలకు నిలయం గజలాపురం

మాడుగులపల్లి, జూన్ 07 ప్రభాత వార్త

మండలంలోని, గజలాపురం గ్రామం సమస్యలకు నిలయంగా



మారిందని, గ్రామంలో పలు కూడళ్ల లో, నడి దారి లో, కరెంటు స్థంబాలు ఉన్నా పట్టించుకునే నాధుడు లేదని, సీసీ రోడ్లు వేసిన నాణ్యత ప్రమాణాలు పాటించకుండా, కనీసం క్యూరింగ్ కూడా చేయకుండా అధిక మొతాదులో డస్ట్ వాడినట్లు ఆరోపణలు ఉన్నాయని, మహిళల భాలోపేతానికి సంఘ బంధం భవనానికి స్థలం ఉన్న, పనులు సున్నా.అసలు సర్పంచ్ ఉన్నారా,, ఉంటే సమస్యలు కనపడటం లేదా అంటూ, గ్రామస్థులు, సామాజిక ఉద్యమ కారుడు జక్కా నాగరాజు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు పోతానని పత్రిక ప్రకటనలో తెలిపారు.

# మంట కలిసిన మానవత్వం

మిర్యాలగూడ, జూన్ 7 ప్రభాతవార్త



మానవత్వం మంట కలిసింది. మతి స్థిమితం కోల్పోయి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళని ఏరియా ఆసుపత్రి సిబ్బంది నిర్దయతో బస్టాండ్ ఎదుట వదిలి వెళ్లి పోగా...సమీపంలోని ఫాస్ట్ ఫుడ్ వద్ద తిని పారేసిన వ్యర్థాలు తింటూ కనిపించింది. వివరాలు పరిశీలి స్తే....నాలుగు నెలల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు మతిస్థిమితం లేని ఓ మహిళను మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్లో వదిలి వెళ్లారు. హాస్పటల్ సిబ్బంది ఆమెను ఒక గదిలో ఉంచి నర్సులే స్నానం చేయించి అన్నం పెట్టి సపర్యలు చేసేవారు. కాగా నాలుగు రోజుల క్రితం హెడ్ నర్సు స్వర్ణలత, సూపర్వైజర్ నాగరాజు, సైదులు ముగ్గురు కలిసి మతిస్థిమితం లేని మహిళను ఏరియా ఆసుపత్రి నుండి రాత్రికి రాత్రి ఆటోలో తెచ్చి బస్టాండ్ దగ్గర వదిలి వెళ్లారు. దీంతో మతి స్థిమితం లేని మహిళ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ దగ్గర పారవేసిన వ్యర్థాలు తింటోంది. మతిస్థిమితం లేని మహిళని బయటకి గెంటి వేసిన సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.

## బాటసారులకు పెరుగన్నం, మజ్జిగ, తాగునీరు పంపిణీ

*నేరేడుచర్ల జూన్ 7 ప్రభాతవార్త*

ప్రస్తుత వేసవి కాలంలో దాహార్తిని తీర్చడం కోసం నేరడుచర్లలో వాసవి,



వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రంలో 20 రోజులు ఆదివారం స్థానిక ప్రముఖ వ్యాపారవేత్త భువనగిరి అంజయ్య, కళావతి ల సహకారంతో పెరుగన్నం మజ్జిగ తాగునీరు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు నీల రామ్మూర్తి కార్యదర్శి చెరుకు రాము కోశాధికారి చార గుండ్ల వెంకటేశ్వర్ల, మాజీ డిస్టిక్ ఇన్చార్జులు కొత్త లక్ష్మణ్ ,రాచకొండ శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు అనంతుల సత్యనారాయణ పాల్వాయి గోపాలకృష్ణ నోముల రామారావు చందా కిషన్ అనిల్ గుప్తా తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీలక్ష్మీతిరుపతమ్మ అమ్మవారికి కుంకుమార్చనలు

*మేళ్ళచెరువు జూన్ 7 ప్రభాతవార్త:*

స్థానిక శ్రీలక్ష్మీ మ్మతిరుపతమ్మ గోపయ్య స్వామి ఆలయములో ఆదివారం సంధర్భముగా సహస్రనామ కుంకుమార్చనలు, హారతులు, వివిధ పూజాకార్యక్రమాలు శాస్త్రోక్తంగా ఘనంగా జరిగాయి. శ్రీ ముత్యాలమ్మ తల్లి, అంకమ్మతల్లి, బంగారమ్మతల్లి, గ్రామదేవతల ఆలయాలలో బోనాల సమర్పణ, కుంకుమ పూజలు, దీపారాధనలు, వివిధ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీస్వయంభూ శంభులిం గేశ్వరస్వామి, శ్రీ గోదాభూనీల సమేత వెంకటేశ్వరస్వామి, శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయాలలో సూర్య అర్చనలు, సూర్య నమస్కారములు, గోమాతకు ప్రత్యేక పూజలు, గుడిసేవలు, వివిధ పూజాకార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహ ణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధ నుంజయశర్మ, బానుకిరణ్ శర్మ, సాయిమహేశ్ శర్మ, నరగిరినాధుని నరసింహాచార్యులు, రంగబట్టరా చార్యులు, సుధర్శ నం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నాల్లొన్చక్రవర్తుల వెంకటప్రసాదా చార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బొడ్రాయి నిర్మాణ పనులకు శంకుస్థాపన

*హుజూర్ నగర్ రూరల్, జూన్ 07 , ప్రభాతవార్త:*

మండలంలోని వేపలసింగారం గ్రామంలోని మిట్టగూడెం లో బొడ్రాయి నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ చక్కర సైదమ్మ వీరారెడ్డి శంకుస్థాపన కార్యక్రమం ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఇటీవల జీర్ణోద్ధరణ పనులు చేపట్టిన మద్దిరావమ్మ ,ముత్యాలమ్మ ,అంకమ్మ ,పెద్దమ్మ దేవతల ఆలయాల పునర్నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. నూతనంగా నిర్మించిన ఆలయాలతోపాటు శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం లోని జీవ ధ్వజ ప్రతిష్ఠాపన మహోత్సవాలు ఈ నెల23 నుంచి25 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నందిగామ వెంకటేశ్వర్లు , వార్డ్ మెంబర్లు , పోలగాని రమేష్ ,షైక్ సైదులు, ఉల్లెందుల సత్యనారాయణ , భూషిపల్లి మల్లారెడ్డి ,కదిర వెంకటరెడ్డి, కుందూరు శ్రీనివాస రెడ్డి ,కదిర నాగిరెడ్డి ,గ్రామస్తులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.....

*హుజూర్ నగర్ టౌన్, జూన్ 7, ప్రభాతవార్త :*

హుజూర్ నగర్ పట్టణంలోని ప్రియదర్శిని జూనియర్ కళాశాల లో 20052007లో బైపీసీ గ్రూప్ చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీ య



సమ్మేళనం ఎంతో ఆహ్లాద కరం గా ఉత్తేజితంగా ఆదివారం కళాశా లలో నిర్వహించారు. ఈ సందర్భం గా విద్యార్థులు తమకు నాడు బోధించిన అధ్యాపకులను శాలువా లు మెమొంటోలతో సత్కరించి వారితో ఆడుతూ పాడుతూ ఉల్లా సంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ పశ్య శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ చింతలపూడి విద్యాకర్, జి వెంకటేశ్వర్లు, హైమావతి ఇమా మ్ హసన్, రాగం గురవయ్య మాసంపల్లి సైదులు, వేణువర్ధన్ జక్కుల లక్ష్మణ్, ఎల్లావుల సైద య్య, జక్కుల నాగేశ్వరరావు, రవీందర్, పూర్వ విద్యార్థులు, స్వా తి శరత్ చంద్ర ప్రసాద్, దేవరకొండ శ్రీకాంత్, నరేందర్, దుగ్గి శ్రీను అరుణ తదితరులు పాల్గొన్నారు

## మంత్రి ఉత్తమ్ చిత్రపటానికి పాలాభిషేకం.

*మఠంపల్లి. మే 7 ప్రభాతవార్త:*

మఠంపల్లి మండల కేంద్రంలోని శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవం అనంతరం జరిగే 16 రోజుల పండుగ ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉదయం నుండి మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలతో దేవాలయం వద్ద చేరుకొని దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయంలో మొక్కులు చెల్లించుకున్నారు. భారీ నీటిపారుదల



పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి మండల కేంద్రంలో గౌడ సోదరులకు 49 లక్షలతో కమ్యూనిటీ హాల్ మంజూరు చేయడంతో జానపాడు రోడ్లో గౌడ సంఘం సభ్యులు మహిళలు పెద్ద సంఖ్యలో మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గుడి ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి కమ్యూనిటీ హాల్ మంజూరు చేస్తానని ఇచ్చిన హామీ మేరకు సంవత్సరం తిరిగే లోపే కమ్యూనిటీ హాల్ మంజూరు చేయడంతో గౌడ సంఘం సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏష మల్ల వీరలక్ష్మి మ్మ పాపయ్య ఉప సర్పంచ్ శౌరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదురి కిషోర్ రెడ్డి వల్లపు దాసు మహేష్ గౌడ్ వల్లపు దాసు హనుమంతు గౌడ్ తాందారుపల్లి వెంకన్న గౌడ్ కాసాని ఎల్లయ్య గౌడ్ వల్లపు దాసు జోష్ గౌడ్. ఎరగని నరేష్ గౌడ్. బుడిగ వీరస్వామి గౌడ్. వల్లపు దాసు చిన్న హనుమంతు గౌడ్. వల్లపు దాసు వీరస్వామి గౌడ్ కాసాని మట్టపల్లి గౌడ్, బుడిగ విష్ణుమూర్తి పెద్ద సంఖ్యలో గౌడ సంఘం సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శోభాయాత్ర ముగిసిన వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

*హుజూర్‌నగర్ జూన్ 7, ప్రభాతవార్త:*

హుజూర్‌నగర్ పట్టణంలోని మట్టపల్లి బైపాస్ రోడ్ లో ఉన్న శ్రీ గోదా పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి 15 వ వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిసాయి. ఆదివారం చివరి రోజు ఆలయ ప్రాంగణంలో అశేష భక్తజనం మధ్య వేద పండితు ల సమక్షం లో శ్రీ గోదా సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వార్ల ఉత్సవ మూర్తులకు చక్ర స్నానం నిర్వహించి అశ్వ గజ హంస వాహనాలపై ఉత్సవ మూర్తులగా ప్రత్యేక అలంకర ణ చేసి పట్టణంలో మేళా తాళాలతో వైభవంగా శోభా యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ కమిటీ అధ్యక్షులు దేవరం అమృతారెడ్డి, ప్రధాన కార్యదర్శి తమ్మన నాగేశ్వర రావు, కోశాధికారి చిల్లంచర్ల ఆనంద్ కుమార్, సభ్యులు తెలుకుంట్ల శ్రీనివాస్, జక్కుల మల్లయ్య, గుండా శ్రీనివాస్, బెల్లంకొండ శ్రీనివాస్, చిట్టిపోలు నాగేశ్వరరావు, ప్రతికంఠం భారతి, పచ్చిపాల మల్లికార్జునరావు, కొప్పుల ప్రమీల రాంరెడ్డి, తమ్మన సుజాత ప్రమీలరెడ్డి భక్తులు పాల్గొన్నారు.






## గౌడ సొసైటీ నూతన చైర్మన్‌గా పండ్ల హుస్సేన్ గౌడ్

*హుజూర్ నగర్ టౌన్, జూన్ 7, ప్రభాతవార్త :*

హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీ కంఠ మహేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం గౌడ సంఘం ముఖ్య నాయకుల ప్రము ఖుల పెద్దల ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య సమావేశంలో హుజూర్ నగర్ గౌడ (గీత కార్మిక) సొసైటీ నూతన చైర్మన్‌గా పట్టణానికి చెందిన యువ



నాయకుడు పండ్ల హుస్సేన్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు.

ఈ ఎన్నికల ప్రక్రియ గౌడ సంఘం నాయకులు, మున్సిపల్ ఛైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, బెల్లం కొండ చిరంజీవి గౌడ్, తండు ఉపేందర్ గౌడ్, సోమగాని భాస్కర్ గౌడ్, ఐల లక్ష్మణ్ గౌడ్, గౌడ యువ జన సంఘం అధ్యక్షులు బెల్లంకొండ అమర్ గౌడ్, మాజీ ఎంపీపీ నర్సింగ్ వెంకటేశ్వర్లు, గుండు వెంకటేశ్వర్లు, పాలకూరి బా బు, దొంతగాని నాగే శ్వరరావు గౌడ్, బెల్లంకొండ రామ చంద్ర గౌడ్, వల్లపు దాసు కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా గౌడ సంఘం

చైర్మన్‌గా ఎన్నికైన పండ్ల హుస్సేన్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతాయు తమైన కుల సంక్షేమ సంఘం పదవిని అప్పగించిన గౌడ పెద్దలకు, కుల బాంధవులకు ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు. అందరి సూచనలు సలహాలు మార్గ దర్శకత్వంలో పట్టణ పరిధిలోని గీత కార్మికుల సంక్షేమం తో పాటు సమ స్యల పరిష్కారానికి నిరంత రం కృషి చేస్తానని తెలిపారు. ప్రమాదవశాత్తు గీత కార్మికులు గాయపడ్డ చనిపోయిన సొసైటీ తరఫున తక్షణ సహాయం అందేలా చూస్తానని, ప్రభుత్వ సంక్షేమ పథ కాలు, బీమా సౌకర్యాలు ప్రతి ఒక్క రికీ సకాలంలో అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని స్పష్టం చేశారు. అలాగే, పట్టణంలోని శ్రీ కంఠ మహే శ్వర స్వామి ఆలయ నిర్మాణానికి కుల ఐక్యతకు అందరిని కలుపు కొని ముందుకు సాగుతానని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు ఈ సందర్భంగా నూతన చైర్మన్ పండ్ల హుస్సేన్ గౌడ్ గారిని సమావే శానికి విచ్చేసిన గౌడ సంఘం పెద్ద లు, నాయకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు గౌడ సంఘ, యువజన నాయకులు పాల్గొన్నారు

# అధికమాస అన్న పూజా, సామూహిక కుంకుమార్చన మహోత్సవము

**రాజాపేట జూన్ 7 ప్రభాత వార్త**

రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరములో అధికమాసం పురస్కరించుకొని ఈనెల 8వ తేదీ సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శాశ్వత బియ్యం దాత పుల్లూరు ఉపేందర్ సూర్య కళ దంపతులు, దాతల సహకారంతో నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు తెలిపారు.స్వస్తిశ్రీ పరాభవ నామ సంవత్సర అధిక జ్యేష్ఠ బహుళ అష్టమి సోమవారం రోజున సాయంత్రం ఐదు గంటల



నుండి రామకృష్ణ సాయి మందిరంలో అధిక జేష్ఠ మాసము పురస్కరించుకొని విశేష పూజా కార్యక్రమములు నిర్వహించబడుతున్నా యన్నారు. ఐదు గంటలకు గణపతి పూజ లఘున్యాస పూర్వక రుద్రాభిషేకములు అన్న పూజ , అమ్మవారికి సామూహిక కుంకుమార్చనలు మంగళ హారతి, మంత్రపుష్పం ,తీర్థ ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. అధికస్య అధికం ఫలం అన్నారు. అధికమాసంలో చేసే ఏ చిన్న పూజా కార్యక్రమం అయినా అధిక ఫలం కలుగజేస్తుందని, అధికమాసంలో చేసే శివ పూజ విశేష ఫలితాలను ఇస్తుందని, భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి పార్వతీ పరమేశ్వరుల కృపకు పాత్రులు కావాలని కోరారు. ఆలయ అర్చకులు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వైదిక నిర్వహణలో జరుగుతుందన్నారు.

# ప్రజల క్షేమం కోసమే సేంద్రీయ వ్యవసాయం....

**రాజాపేట జూన్ 7 ప్రభాతవార్త**

ప్రజల ఆరోగ్య పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ, నేల ఆరోగ్యం కోసం సేంద్రీయ వ్యవసాయ పద్ధతి కొనసాగిస్తున్నట్లు ఇతర రైతుల కూడా అదే బాటలో నడవాలని ఆదర్శ రైతు సేంద్రీయ వ్యవసాయ సేద్యం చేస్తున్న ఠాగూర్ స్వరన్ పాల్ సింగ్ అన్నారు. అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ శంకుస్థాపన కార్యక్రమం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో సేంద్రియ రైతు ఠాగూర్ స్వరన్ పాల్ సింగ్ మాట్లాడారు. గత తొమ్మిది సంవత్సరాల నుండి పండ్ల తోటల పెంపకం తో పాటు వ్యవసాయాన్ని కొనసాగిస్తున్నట్లు పూర్తి సేంద్రీయ పద్ధతిలోనే



మామిడి కూరగాయలు దేశవాళీ వరి రకాల పంటలను సేద్యం చేస్తున్నట్లు వివరించారు. పర్యావరణ నేల ఆరోగ్య సంరక్షణ ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు తన వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు ఇతర రైతులు కూడా సేంద్రియ పద్ధతిలో వ్యవసాయాన్ని చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. సేంద్రీయ వ్యవసాయంతో విలువైన ఉత్పత్తులు వస్తాయని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ ఆర్టికల్చర్ శాఖ ప్రోత్సహిస్తున్న తీరు సంతోషకరమని యువ రైతులను కూడా ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి సమక్షంలో తాను సేద్యం చేస్తున్న సేంద్రీయ పద్ధతిని వివరించడం సంతోషంగా ఉందని ఠాగూర్ స్వరణ్ పాల్ సింగ్ చెప్పారు. ఈ సందర్భంగా పాల్గొన్న పలువురు ప్రముఖులు స్వరన్ పాల్ సింగ్ కొనసాగిస్తున్న సేంద్రీయ వ్యవసాయ పద్ధతిని ప్రత్యేకంగా అభినందిస్తూ యువత ఇతర రైతుల కూడా స్వరన్ పాల్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

# మైకు టైసన్లుగా మారిన కాంగ్రెస్ ప్రతినిధులు

**రాజాపేట, జూన్ 7 ప్రభాతవార్త**



ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం, అధికారులు పూర్తిగా విఫలం అయ్యారని మాటల్లో ఖిఖిమైక్ఖిఖి టైసన్లుగా మారి చేతల్లో మాత్రం శూన్యం ఉందని రైతు ప్రభుత్వం అని చెబుకుంటూ వారి ఉసురుపోసుకుంటున్నారని ప్రభుత్వ మాజీ విప్ ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి విమర్శించారు. ఆదివారం రాజాపేట మండలం రేణిగుంట గ్రామంలో మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి లతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రారంభోత్స్ వాలపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదని ధాన్యం కొనుగోలు పేరుతో క్వింటాలుకు 10 కిలోలు కోత విధిస్తున్నారని ఆరోపించారు. ధాన్యం కొనుగోలు విషయంలో పూర్తిగా ఆలస్యం జరుగుతోందని 40 రోజులు దాటినప్పటికీ రైతుల నుండి ధాన్యం కొనుగోలు జరగడంలేదని, రైతులకు న్యాయం జరిగే వరకూ ఉద్యమించనున్నట్లు హెచ్చరించారు. వర్షాలు పడి ధాన్యం తడిసినప్పటికీ కొనుగోలు చేస్తామని ప్రతినిధులు చెప్పడం ఎంతవరకు న్యాయమని వర్షాలు రాకముందే పూర్తి ధాన్యం కొనుగోలు చేస్తే బాగుండుందని సలహా ఇచ్చారు. రైతులు, ప్రజల సమస్యల పరిష్కారం కోసం టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అండగా ఉంటూ ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, మాజీ మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, రఘునాథపురం సర్పంచి పల్లె సంతోష్ గౌడ్, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నర్సింలు, మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, రాజాపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెడిదే వీరేశం, మండల ఉపాధ్యక్షులు మెలుగు సోమలింగం, గజ్జల రాజు, మర్ల నాగరాజు, రామచంద్రారెడ్డి, పరమేష్ తదితరులు ఉన్నారు. అంతకుముందు మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్ మనవడు మనమరాలు ఫంక్షన్ లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. రేణిగుంట గ్రామానికి చెందిన బూరుగు నర్సిరెడ్డి తల్లి కమలమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటం వద్ద నివాళులర్పించారు. రాజాపేటకు చెందిన అంకతి సుదర్శన్ ఇటీవల మరణించగా కుటుంబాన్ని పరామర్శించారు.

## జిల్లా కలెక్టరేట్ ముట్టడి ధర్నాను విజయవంతం చేయాలి

**ఆలేరు, జూన్ 7 (ప్రభాతవార్త):**

10న నిర్వహించనున్న జిల్లా కలెక్టరేట్ ముట్టడి ధర్నాను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ పిలుపునిచ్చారు. ఆదివారం సమావేశంలో మాట్లాడుతూ.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్‌తో పాటు నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ 10న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.2014లో పెట్రోల్ ధర లీటరుకు సుమారు రూ.72 ఉండగా ప్రస్తుతం రూ.118కు చేరుకుందని, డీజిల్ ధర లీటరుకు రూ.55 నుంచి ప్రస్తుతం రూ.103కు పెరిగిందన్నారు. ఇంధన ధరల పెరుగుదల కారణంగా రవాణా వ్యయాలు అధికమై, నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగి సామాన్య ప్రజలపై తీవ్ర భారం పడుతోందని విమర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చౌడబోయిన పరశురాములు, కందుల మధు, తెడ్డు ఆంజనేయులు, పొట్టి పాముల రాజు, బొడ్డు ఆంజనేయులు, ఇరబోయిన స్వామి, కొనుబోయిన రవి, జంగసారల, చింతల నీలమ్మ, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.




## కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసిన మధు.



**. రాజాపేట జూన్ 7 ప్రభాతవార్త**

రాజాపేట గ్రామ సర్పంచ్ కోయ మధు జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ తో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిఆదివారం కలిసి రాజాపేట గ్రామ పంచాయితీకి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తు త్వరలోనే నిధులు కేటాయిస్తానని హామి ఇచ్చినట్లు సర్పంచ్ కోయ మధు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దావేపల్లి రాజు, కుమ్మరి లక్ష్మణ్,బింగి శ్రీనివాస్, దావేపల్లి శ్రీనివాస్,వార్డు సభ్యులు సట్టు రవిందర్,బీర్రు సురేశ్, మల్యాల భరత్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి హరీష్‌రావును కలిసిన మోత్కుపల్లి బాలకృష్ణ.

**రాజాపేట, జూన్ 7: ప్రభాతవా**



ఆలేరు నియోజకవర్గ బీఆర్ఎస్వీ సెక్రటరీ జనరల్ మోత్కుపల్లి బాలకృష్ణ ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ను కలిశారు. హరీష్‌రావుకు బాలకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని, ప్రజలతో నిరంతరం మమేకమై సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని హరీష్‌రావు సూచించినట్లు తెలిపారు. మాజీ మంత్రి హరీష్‌రావును కలిసినందుకు సంతోషం వ్యక్తం చేసిన బాలకృష్ణ, పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి కొనసాగిస్తానని తెలిపారు.

## అప్పులు, అభివృద్ధిపై ప్రజలు చర్చించాలి...

### నాలుగు నియోజకవర్గాలలోనే అభివృద్ధి.

**రాజాపేట, జూన్ 7 ప్రభాతవార్త**

రేవంత్ రెడ్డి 30 నెలల పాలనలో అప్పులు అభివృద్ధిపై ప్రజలు చర్చించుకోవాలని, అభివృద్ధి నిధుల కేటాయింపులో ఆలేరు వాటాను ప్రకటించాలని, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి సవాల్ చేశారు. ఆదివారం రాజాపేట మండలం రేణిగుంట గ్రామంలో మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి లతో కలిసి ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కేవలం రేవంత్ రెడ్డి, బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు నియోజకవర్గాలలో మాత్రమే అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆరోపించారు. పక్షపాత ధోరణి వీడి ఆలేరు నియోజకవర్గానికి నిధులు కేటాయించాలని అన్ని నియోజకవర్గాలలో అభివృద్ధి జరగాలని డిమాండ్ చేశారు. గాలి మాటలు మాని అభివృద్ధి పై దృష్టి సారించాలని కల్లూరి రామచంద్రారెడ్డి విమర్శించారు. . ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, మాజీ మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, రఘునాథపురం సర్పంచి పల్లె సంతోష్ గౌడ్, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నర్సింలు, మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, రాజాపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెడిదే వీరేశం, మండల ఉపాధ్యక్షులు మెలుగు సోమలింగం, గజ్జల రాజు, మర్ల నాగరాజు, రామచంద్రారెడ్డి, పరమేష్ తదితరులు ఉన్నారు.

## గ్రామ పారిశుద్ధ్యానికి అడుగులు.

. మురుగునీటి కాలువ నిర్మాణ పనుల ప్రారంభం

**జాజిరెడ్డిగూడెం, జూన్ 07 (ప్రభాత వార్త):**



జాజిరెడ్డిగూడెం మండలంలోని రామన్నగూడెం గ్రామంలో గ్రామపంచాయతీ నిధులతో చేపట్టిన మురుగునీటి కాలువ నిర్మాణ పనులను శనివారం గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. మురుగునీటి కాలువలు లేకపోవడంతో మురుగునీరు వీధుల గుండా ప్రవహించి అపరిశుభ్ర వాతావరణం ఏర్పడుతోందని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు కాలువల నిర్మాణాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు.గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల అభివృద్ధికి గ్రామపంచాయతీ కట్టుబడి ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లింగంపల్లి రవీందర్, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, వార్డు సభ్యులు ఆలకుంట్ల నర్సింహా, మాగి మీనాక్షి, మగ్రి లతీఫ్, గంట రవి, తవిటి సైదులు, శారద నాగరాజు, నాయకులు పొట్టెపాక సైదులు, ఓర్సు వెంకన్న, తవిటి నాగరాజు, వనం భాస్కర్, ముఢావత్ సంజీవ, గ్రామ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**వేములపల్లి, జూన్ 07 ప్రభాతవార్త**



పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని, ఎమ్మెల్యే అన్నారు. ఆమనగల్లు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం అనంతరం ఆయన అట్లాడుతూ, పేద ప్రజల సొంత ఇంటి కలను నెరవేర్చలనే సదుద్దేశ్యం తో, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, సన్న బియ్యం పంపిణి, ఉచిత విద్యుత్, తెల్ల రేషన్ కార్డుల పంపిణి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళలకు సంఘ బంధం భవనాలు వంటి అనేక పథకాలను పేదలకు, మహిళలకు, రేవంత్ రెడ్డి సారద్యం అందిస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని అన్నారు. కార్యక్రమం లో వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి కాంత రెడ్డి, అమనగల్ సర్పంచ్ సందీప్ , లక్ష్మి దేవి గూడెం సర్పంచ్ ఎలికట్టి భరత్, పత్తి పాటి స్వరాజ్య లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు, తది తరులున్నారు.

## ఆకాష్ మెటల్ ఇండస్ట్రీలో దొంగతనం

**భూదాన్ పోచంపల్లి,జూన్07, ప్రభాతవార్త:**



మున్సిపల్ కేంద్రంలోని ఆకాష్ మెటల్ ఇండస్ట్రీలో శనివారం దొంగతనం జరిగినట్లుగా ఆకాష్ మెటల్ ఇండస్ట్రీ మేనేజింగ్ యజమాని పోలోజు రాజశేఖర్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది, స్థానిక ఎస్ఐ భాస్కర్ రెడ్డి కంపెనీలో పని చేసే సిబ్బంది దొంగతనానికి పాల్పడినట్లుగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది.

## అనుముల మండల విద్యాశాఖాధికారిగా రామచంద్రయ్య నియామకం

**హాలియా,ప్రభాతవార్త, జూన్ 7:**

అనుముల మండల నూతన విద్యాశాఖాధికరిగా రమావత్ రామచంద్రయ్య బాధ్యతలు స్వీకరిం చారు. రామచంద్రయ్య ప్రస్తుతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతగూడెంలో ప్రధానోపాధ్యాయులుగా (బిబీలీ) సేవలందిస్తున్న ఆయనను ఉన్నతాది .కారుల ఉత్తర్వుల మేరకు అనుముల మండల విద్యాశాఖాధికారిగా నియమిస్తూ జిల్లా విద్యాశాఖాధికారి ఉత్తర్వులు జారీ చేశారు. విద్యా రంగంలో సుదీర్ఘ అనుభవం, పాఠశాలల నిర్వహణలో మంచి గుర్తింపు ఉన్న రామచంద్రయ్య నియామకం పట్ల మండలంలోని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రామచంద్రయ్యమాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అనుముల మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదలకు, ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజల నమ్మకాన్ని పెంపొందించుటకు నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. మండలంలో ప్రభుత్వ విద్యా పథకాలను క్షేత్రస్థాయిలోకి సమర్థవంతంగా తీసుకెళ్లేందుకు అందరి సహకారంతో పనిచేస్తానన్నారు. ఆయన నియామకం పట్ల పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, తోటి ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు



## లోయపల్లిలో బడిబాట కార్యక్రమం విజయవంతం



**జాజిరెడ్డిగూడెం, జూన్ 07 (ప్రభాత వార్త):**

మండల పరిధిలోని లోయపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్) ఆధ్వర్యంలో ఆదివారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగయ్య, ఏపీసీ చైర్‌పర్సన్ చెడె సరస్వతి, ప్రధానోపాధ్యాయులు గంట ఎల్లయ్య, సహాయ ఉపాధ్యాయులు కె. లింగయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ గంగయ్య ప్రత్యేక చొరవ తీసుకుని గ్రామంలోని తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను వివరించారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు సహకరించాలని కోరారు. గ్రామంలోని పలువురు తల్లిదండ్రులు సానుకూలంగా స్పందించి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు ముందుకు వచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండల అధ్యక్షుడుగా ఏ బుచ్చయ్య ఎన్నిక

**ఆత్మకూరు ఎం జూన్ 7 ప్రభాతవార్త**

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నేతృత్వంలోని తెలంగాణ రాజ్యాధికారి పార్టీ ఆత్మకూరు ఎం మండల అధ్యక్షునిగా ఎలిమినేట్ బుచ్చయ్య ను నియమించారు. మండల కేంద్రానికి చెందిన ఎలిమి నేటి బుచ్చయ్యను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజిని కుమార్, ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్, ఆధ్వర్యంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంకితభావంతో నీతి నియమాలతో నిబంధనకు పనిచేసి పార్టీ రాజ్యాధికారం భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తానని అన్నారు. పార్టీని బలోపేతం చేసి సంస్థ గత నిర్మాణానికి కృషి చేస్తానని బుచ్చయ్య తెలిపారు. నాపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర పార్టీ జిల్లా మండల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.






## డాగ్ స్క్వాడ్ తో పోలీసుల విస్తృత తనిఖీలు

**తుంగతుర్తి. జూన్ 7. జూన్ 7, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో ఎస్ఐ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో ఆదివారం నార్కోటిక్ లో ప్రత్యేక శిక్షణ పొందిన డాగ్ స్క్వాడ్ తో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్కోటిక్స్ లో ప్రత్యేక శిక్షణ పొందిన డాగ్ స్క్వాడ్‌తో అన్ని షాపులు, పరిసర ప్రాంతాలను జల్లెడ పట్టారు. మాదకద్రవ్యాల నిర్మూలనకే ఈ తనిఖీలు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ డాగ్‌కు మత్తు పదార్థాల వాసనను పసిగట్టి, వాటిని సులభంగా గుర్తించే ప్రత్యేక సామర్థం ఉందని పేర్కొన్నారు. గ్రామాల్లో ఎక్కడ ఎటువంటి సంఘటన జరిగిన తక్షణమే పోలీస్ శాఖకు తెలియపరచాలని కోరారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

ఎస్పీ కె. నరసింహ

**.సూర్యాపేట, జూన్ 7, ప్రభాతవార్త:**

ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కె. నరసింహ కోరారు. రాజీయే రాజమార్గమని పేర్కొంటూ, రాజీ పడదగిన కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన వివాదాలు, కుటుంబ సంబంధిత కేసులు, డ్రంకన్ డ్రైవ్ కేసులు, మోటారు వాహన చట్ట ఉల్లంఘన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన వివాదాలు, బ్యాంకు రికవరీ కేసులు, చెక్ బౌన్స్ కేసులు వంటి రాజీ పడదగిన వ్యవహారాలను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. చిన్నచిన్న కేసుల కారణంగా కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, ధనం వృథా చేసుకోవద్దని సూచించారు. న్యాయశాఖ కల్పించిన ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకుని పరస్పర రాజీ ద్వారా సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.జిల్లాలోని పోలీసు అధికారులు, కోర్టు విధులు నిర్వహించే సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారికి కౌన్సిలింగ్ నిర్వహించి అవగాహన కల్పించాలని ఆదేశించారు. తమ కేసుల్లో రాజీకి సిద్ధంగా ఉన్న వారు సంబంధిత పోలీసు అధికారులను సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వర న్యాయం అందుతుందని ఎస్పీ తెలిపారు.

## ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం

**హుజూర్ నగర్ క్రైమ్ , జూన్ 07 , ప్రభాతవార్త :**

ప్రమాదవశాత్తూ గడ్డివాములకు మంటలు అంటుకుని దగ్ధమైన ఘటన ఆదివారం హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో చోటుచేసుకుంది. బాదితుల వివరాల ప్రకారం శ్రీనగర్ కాలనీ లో ఎన్ ఎస్పీ కెనాల్ ప్రక్కన ఉన్న గడ్డివాములకు ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నాయి. మంటలను ఆర్పేందుకు కాలనీ వాసులు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. గడ్డివాముల అగ్ని కీలల వేడికి పక్కనే ఉన్న కర్నే చుక్కయ్య ఇంటి గోడ కూలి పోయింది. అగ్ని కీలలు ఇంట్లోకి వ్యాపించడంతో కొన్ని సామానులు కాలి బూడిదయ్యాయి. స్థానికులు అగ్నిమాపక అదికారులకు సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించి ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తేవడంతో పెను ప్రమాదం తప్పింది.ఈ ప్రమాదంలో ములకపల్లి సీతారాములు ,శంకర్ ,ఆతుకూరి సతీష్ లకు చెందిన సుమారు వెయ్యి గడ్డి మోపులు పూర్తిగా కాలిబూడిదయ్యాయి .సుమారు రూ.90 వేల విలువైన గడ్డి కాలిపోయినట్లు చుక్కయ్య ఇంటి గోడ కూలి సామానులు కాలిబూడిదవ్వటంతో రూ50 వేలు బూడిదయినట్లు బాధితులు తెలిపారు .

# ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టులకు దరఖాస్తులు

**రాజాపేట , జూన్ 7 ప్రభాతవార్త**

ప్రీ ప్రైమరీ పాఠశాలలలో ఇన్స్ట్రక్టర్,ఆయా పోస్టుల (అర్హులైన మహిలా అభ్యర్థుల నుంచి) భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు, మండలంలో 8 పాఠ శాలలకు ప్రీప్రైమరీ విభాగానికి ఒక ఇన్స్ట్రక్టర్, ఒక ఆయా పోస్టు మంజూరు ప్రభుత్వం మంజూరు చేసినట్లు రాజాపేట మండల విధ్యాధికారి చందా రమేష్ తెలిపారు. దరఖాస్తులు ఈ నెల 16 తేదీ వరకు దరఖాస్తులు ఇవ్వాలని తెలిపారు. నియామకాలు పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన నియమించడం జరుగు తుందని తెలిపారు. ప్రతి విద్యా సంవత్సరంలో 10 నెలల పాటు మాత్రమే గౌరవ వేతనం చెల్లించబడుతుంద న్నారు. ఈ నియామక ప్రక్రియ కోసం నలుగురు సభ్యు లతో మండల స్థాయి కమిటీ ఏర్పాటు, అట్టి కమిటీలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపిడీవో), మండల విద్యాధికారి(ఎంఈవో), కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయుడు, మంజూరు కాబడిన ప్రీ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఇన్స్ట్రక్టర్కు గౌరవ వేతనం రూ. 8,000/, ఆయాకు రూ.6,000/లు ప్రతి నెలకు గౌరవ



వేతనాన్ని ప్రతి విద్యా సంవత్సరంలో 10నెలల పాటు ఏపీపీసీ నిధుల ద్వారా చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఇన్స్ట్రక్టర్కు అర్హతలు ఇంటర్మీడియట్, డీఈడీ, ప్రాథమిక బోధనలో అర్హత కలిగిన వారికి ప్రధాన్యత, ఆయాకు అర్హతలు 7వ తరగతి ఉత్తీర్ణత ఉండాలని, వయస్సు 18 సంవత్సరాలు నుంచి 44సంవత్సరాల మధ్య ఉండాలన్నారు. అదే గ్రామానికి చెందిన వారు అయి ఉండి నివాసం ఉండాలి. అవసరమైన పత్రాలు.. విద్యార్హతల సర్టిఫికెట్లు, బోనా ఫైడ్, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, నివాస ధృవీ కరణ పత్రం, పాస్ పోర్టు సైజ్ ఫొటోలు అర్హులైన మహిళా అభ్యర్థులు తమ దరఖాస్తులను సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుల కార్యాలయంలో సమర్పించగలని తెలియజేశారు. రాజాపేట మండలంలోని సింగారం, పాముకుంట, బొందుగుల, పుట్టగూడెం,, చల్లూరు, దూది వెంకటాపురం, రఘునాథపురం, బేగంపేట గ్రామ పాఠ శాలలో ఖాళీలు ఉన్నాయని, అభ్యర్థులు అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాలల్లో ఎంపికైన అభ్యర్థులు తమ విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ప్రీ ప్రైమరీ పాఠశాలలో ఆయాలుగా (మహిళలు) పనిచేయుటకు 8 పోస్టులు ఖాళీలు ఉన్నట్లు ఎంఈవో తెలిపారు. స్థానిక మండలానికి చెందిన వ్యక్తిగా తహసీల్దార్ నుంచి ధ్రువీకరణ పత్రం చూయించాల్సి ఉంటుందని తెలిపారు. మండల పరిధిలోని స్థానికులకు మొదటి ప్రాదాన్యత ఇవ్వబడుతుందని చెప్పారు.

# భక్తులతో నిండిన యాదగిరి కొండ

**యాదగిరిగుట్ట జూన్ 07,(ప్రభాత వార్త ):**

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మి నారసింహ స్వామి దేవస్థానం లో ఆదివారం అందులోనూ వేసవి సెలవులు దగ్గర పడుతుండడం త్వరలో పాఠశాలల ప్రారంభం కాబోతుండడంతో అనూహ్యంగా భక్తుల రద్దీ పెరిగింది. ఈ సందర్భంగా భక్తుల రద్దీ పెరిగిందని దేవస్థానం అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు గర్భాలయం, క్యూలైన్లు, ప్రత్యేక





దర్శనం లైన్లు,ప్రసాద విక్రయశాల క్యూలైన్లు, కొండ కింద గల విష్ణు పుష్కరిణి, సత్యనారాయణ వ్రత మండపం, అన్నదాన సత్రం, తదితర దేవస్థాన ఆలయ పరిసరాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. స్వామివారి పుష్కరి ణిలో భక్తులు పుణ్యస్నా నాలు ఆచరించి స్వామి అమ్మ వార్లను దర్శించుకున్నారు. సెలవు దినం పురస్కరించుకొని భక్తులు ఉదయం నుంచి క్యూలైన్లలో భక్తులు నిలుచు న్నారు. స్వామి వారి దర్శ నానికి సుమారు 5 గంట ల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. స్వామి అమ్మవార్ల ను సుమారు 45 వేల మంది భక్తులు దర్శించు కున్నట్లు దేవస్థానం అధికా రులు తెలిపారు. సత్యనారా యణ వ్రత మండపం కళ్యాణకట్ట విష్ణు పుష్కరిణి తది తర ప్రాంతాలన్నీ భక్తులతో నిండిపోయాయి. నైరుతి రుతుపవనాల కారణంగా కురిసిన వర్షాలు చల్లదనాన్ని ఇవ్వడంతో భక్తులు స్వామి వారి దర్శనానికి మెట్ల మార్గాన కొండపైకి చేరుకు న్నారు. చిన్నారులు వృద్ధుల కోసం దేవస్థానం ప్రత్యేక బ్యాటరీల సహాయంతో నడిచే వాహనాలను దేవస్థానం అందుబాటులోకి



తెచ్చింది. వీటి సహాయంతో కొండ పైన గల బస్టాండ్ వద్ద నుంచి స్వామి వారి తూర్పు రాజ గోపురం వరకు చేరుకున్నారు.

# ఆలయంలో సుదర్శన హోమం

**యాదగిరిగుట్ట జూన్ 07 (ప్రభాత వార్త):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో ఆది వారం స్వామి అమ్మ వార్ల కు సుదర్శన నరసింహ హోమాన్ని ఆలయ అర్చకులు నిర్వహించారు. సందర్భంగా స్వామి అమ్మవార్ల కు విశేష పూజలను, యాగశాలలో హోమాలను, స్వామి అమ్మ వార్లకు విశేష సేవను నిర్వహించారు. ఈ సంద ర్భంగా స్వామి అమ్మ వార్లకు ఉదయం పంచామృ తాలతో అభిషేకం గావించారు. అనం తరం స్వామి అమ్మ వార్లకు పట్టు వస్త్రాలను ధరింపజేసి వివిధ రకాల పుష్పమాలి కలతో శుబాయ మానం గా అలంకారంచేశారు. అనంతరం స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలను చేసిన అనంతరం ఉత్సవమూర్తులను సేవలో అధి ష్టింపజేసి ఆలయ తిరు మాడ వీధులలో ఊరేగింపు నిర్వహిం చారు. యాగశా లలో సుదర్శనం నారసింహం లక్ష్మీ గరుడ వంటి దేవతల మూలమం త్రాలతో హవనం నిర్వహించారు. అలాగే సాయంత్రం వేళ అమ్మవారిని ప్రత్యేక సేవలో అదిష్టింపజేసి ఆలయ తిరుమడ వీధులలో మంగళ వాయిద్యాలతో భాజ భజంత్రీలతో వేద పండితుల వేదనాధాలు,వేదమంత్రాల మధ్య



సుమారు గంట పాటు సేవను ఊరేగింపు చేశారు . ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సురేంద్ర చార్యులు, కిరణ్ కుమార్ ఆచార్యులు, శ్రీధరాచార్యు లు, వజ్జల లక్ష్మణాచార్యులు, నరేష్ కుమార్ ఆచార్యులు, ఆలయ అధికారులు సురేం దర్ రెడ్డి చంద్రమోళి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మాన్ని పాటిస్తేనే లోకానికి రక్షణ : స్వామి పరిపూర్ణానంద



**ఆలేరు, జూన్ 7 ప్రభాతవార్త:**

ధర్మాన్ని మనం పాటిస్తే అది మనల్ని రక్షిస్తుందని, ధర్మాన్ని అనుసరించే వారిని కాపాడితే లోకకల్యాణం జరుగుతుందని కాకినాడ శ్రీపీఠాధిపతి స్వామి పరిపూర్ణానంద అన్నారు. ఆదివారం ఆలేరు మండలం కొలనుపాకలోని శ్రీ మాతా పితృ గోక్షేత్రంలో వారం రోజులుగా నిర్వహించిన శ్రీమద్భాగవత సప్తాహ మహోత్సవాల పూర్ణాహుతి సందర్భంగా ఆయన ఫోన్ సందేశం ద్వారా భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. అందరి సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ శ్రీ మాతా పితృ గోక్షేత్రంలో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. శ్రీ మాతా పితృ గోక్షేత్రం అధ్యక్షులు బిజుమళ్ల బిందుమాధవ శర్మ మాట్లాడుతూ, గోక్షేత్రంలో విశేషంగా నిర్వహించిన భాగవత సప్తాహంలో ఆలేరు, కొలనుపాకతో పాటు హైదరాబాద్కు చెందిన వందలాది మంది భక్తులు పాల్గొన్నారని తెలిపారు. వారం రోజుల పాటు జరిగిన కార్యక్రమాలు భక్తులను ఆధ్యాత్మిక చింతన వైపు నడిపించాయని అన్నారు. సప్తాహ మహోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం చండీహోమం, పూర్ణాహుతి, మహా అన్నదాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**తుర్కపల్లి, జూన్ 7 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004 2005 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. 21 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు ఒకరినొకరు కలుసుకొని గత జ్ఞాపకాలను గుర్తుచేసుకొని, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, శ్రీనివాస్, దినేష్, అరుణ, వీనిల లను పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయిలో స్థిరపడితే మొదటగా సంతోషపడేది గురువులే అని అన్నారు. ప్రభుత్వ బడుల్లో చదివే పేద విద్యార్థులకు ఏదోరకంగా సహాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు కర్రే ఉపేందర్ గౌడ్ ,కనకరాజు లు మాట్లాడుతూ 64 మందికి గాను 50 మంది విద్యార్థులు చదువుకున్న ప్రభుత్వ బడిలోనే కలుసుకున్నామన్నారు. చదువుకున్న ప్రభుత్వ పాఠశాలకు ఏదైనా చేయాలని తలంపుతో పూర్వ విద్యార్థులు సొంత ఖర్చులతో అంద వికారంగా ఉన్న తరగతి గదులకు పెయింటింగ్ వేయించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అండగా ఉంటామని అన్నారు. వివిధ రకాల వంటకాలతో అందరూ భోజనాలు ముగించుకొని ఉదయం నుండి సాయంత్రం వరకు ఉల్లాసంగా గడిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# రూ. 2.67 కోట్ల రూపాయల మెయింటెనెన్స్ పనుల్లో అనుమానాలు

**రాజాపేట జూన్ 7 ప్రభాతవా**

రాజపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల లో మెయింటెనెన్స్ పనుల్లో నాణ్యత లోపం ఉందని బిజెపి మాజీ ఎంపీటీసీ దాచేపల్లి రాజు ఆరోపించారు. ఆదివారం ఆయన వివరాలు తెలుపుతూ అంతకు ముందు రోజు బృందం పనులను పరిశీలించిన అతి చెప్పారు. 2.67 కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయినట్లు వివరించారు. స్థానికంగా పెయింటర్స్ కి అవకాశం కలిగించకపోవడం పట్ల కొద్దిసేపు పనులను రాజపేట పెయింటర్స్ అసోసియేషన్ అడ్డుకున్నారు. మెయింటెనెన్స్ పనులపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి పరిశీలించి చర్యలు తీసుకోవాలని దాచేపల్లి రాజు డిమాండ్ చేశారు

## ఎన్టీఆర్ విగ్రహంపై దాడి హేయమైన చర్య

**చ్యిట్యాల రూరల్, జూన్ 7, ప్రభాతవార్త**

:తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) విగ్రహంపై జరిగిన దాడి హేయమైన చర్య అని చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన టీడీపీ గ్రామశాఖ అధ్యక్షుడు లోడె సైదులు గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ప్రజారంజక, సంక్షేమ పాలన అందించి తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రూ.2 కిలో బియ్యం పథకాన్ని అమలు చేశారని, మహిళలకు ఆస్తి హక్కులు కల్పించడంలో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని గుర్తు చేశారు. గ్రామీణ ప్రజలకు పరిపాలనను చేరువ చేసేందుకు మండల వ్యవస్థను ప్రవేశపెట్టి అధికార వికేంద్రీకరణకు శ్రీకారం చుట్టారని తెలిపారు. అంతేకాకుండా విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి రంగాలకు ప్రాధాన్యతనిస్తూ అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పేదల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. నల్లగొండ జిల్లాతో ఎన్టీఆర్‌కు ప్రత్యేక అనుబంధం ఉందని, జిల్లా ప్రజలు ఆయనపై విశేష అభిమానాన్ని కలిగి ఉన్నారని పేర్కొన్నారు. అలాంటి మహనీయుడి విగ్రహాన్ని ధ్వంసం చేయడం బాధాకరమని, ఈ ఘటనకు పాల్పడిన దుండగులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల మనోభావాలను దెబ్బతీసే ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన ఆర్టిఐ కమిషనర్



**తుర్కపల్లి ,జూన్ 7 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామ మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి మాతృమూర్తి మాజీ సర్పంచ్ సోక్కుల యశోదమ్మ మరణించడంతో ఆమె పార్థివ దేహానికి తెలంగాణ రాష్ట్ర ఆర్టిఐ కమీషనర్ బో రెడ్డి అయోధ్య రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు .ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బిచ్చు నాయక్, గ్రామస్తులు రాళ్ల బండి సుగ్రీవ చారి ,సతీష్ కుమార్, శ్రీశైలం, కనకరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు

## ˜ఏఐ.ప్రొఫ్ కెరీర్ గైడెన్స్ కు మంచి స్పందన..

**నల్లగొండ, జూన్ 7, ప్రభాతవార్త,˜**

ఏఐ.ప్రొఫ్ సంస్థ నల్లగొండ లోని ఐటీ టవర్ లో ఆదివారం నిర్వహించిన ఇంజనీరింగ్ కెరీర్ కౌన్సిలింగ్ గైడెన్స్ కు మంచి స్పందన లభించింది. నల్లగొండ పరిసర ప్రాంతాల నుండి ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు ఈ కెరీర్ గైడెన్స్ కౌన్సెలింగ్ కు హాజరై వారి భవిష్యత్ కెరీర్ పై ఉన్న సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన˜ఏఐ.ప్రొఫ్ సంస్థ ప్రతినిధి పైళ్ల సాయిచరణ్ రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఏఐ ఆధారిత బీటెక్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. లక్షలు వెచ్చించి నాలుగేళ్ల పాటు అనేక వ్యయ ప్రయాసలకోర్చి శ్రమించినా లక్ష్యాన్ని చేరుకోవడంలో ఎంతోమంది విద్యార్థులు విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. నల్లగొండ స్థానికుడైన సాందీప్ కోణం తన సొంత నేల మీద మమకారంతో గ్రామీణ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలన్న సంకల్పంతోనే ఈ ఇంజనీరింగ్ కెరీర్ కౌన్సిలింగ్ గైడెన్స్ ను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ˜ఏఐ.ప్రొఫ్అనేది విద్యార్థుల భవిష్యత్తును సురక్షితం చేసే ఒక సరికొత్త ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత బీటెక్ ఎడ్యుకేషన్ ఇకోసిస్టమ్ అని ప్రఖ్యాత కార్నెగీ మెలన్ యూనివర్సిటీ విద్యా ప్రమాణాల స్ఫూర్తితో, హైదరాబాద్ జేఎన్‌టీయూ భాగస్వామ్యంతో తెలంగాణలో ఈ ప్రాజెక్ట్ ప్రారంభమైందని వివరించారు. దేశంలోనే ప్రప్రథమంగా˜ఏఐ ఆధారిత బీటెక్ ఎకోసిస్టమ్ తో రూపొందించిన˜ఏఐ.ప్రొఫ్ కంపెనీ సేవలను వినియోగించుకోవటం ద్వారా మెరుగైన ఫలితాలను సాధించవచ్చని తెలిపారు. ఇంజినీరింగ్ విద్యార్థుల ఆశలను నిజం చేస్తూ వారి తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఏఐ ప్రొఫ్ అనూహ్యంగా దోహదపడుతుం దని పేర్కొన్నారు. ఈకార్యక్రమం లో సంస్థ ప్రతినిధులు అజ్మీర భాను ప్రకాష్,కోణం ఫౌండేషన్ ప్రతినిధులు స్నేత, నవ్య, శ్రీనివాస్, అంజి, పరశురామ్ పాల్గొన్నారు. ఆయన హాజరై

## భక్తి శ్రద్ధలతో వేణుగోపాల స్వామి మాస కల్యాణోత్సవం



**నార్కట్పల్లి ప్రభాతవార్త జూన్ 07**

నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వారిజాల వేణుగోపాలస్వామి మాస కల్యాణ మహోత్సవం భక్తుల హరినామ స్మరణల మధ్య ఘనంగా నిర్వహించారు. దేవాలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్ మరియు కమిటీ సభ్యుల పర్యవేక్షణలో ఆలయ అర్చకులు కారంపూడి వేణాచార్యులు, అర్చకబృందం వేదమంత్రోచ్ఛరణల మధ్య ఆధ్యాత్మిక వాతావరణంలో కార్యక్రమం కొనసాగింది. స్వామి అమ్మవార్లను వధూవరులుగా అలంకరించి ఆలయ మహా మండపంలో వేంచేయింపజేసి కళ్యాణ ఘట్టాలను భక్తులకు వివరిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారి కల్యాణంలో భక్తులు పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. పట్టణ మహిళలు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లకు ప్రీతికరమైనటువంటి పారాయణలు,భజనలు, పాడుతూ, తమమొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి కల్యాణంలో ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్ విశాలాక్ష్మి దంపతులు, రేపాల్ శివ శంకర్ చైతన్య దంపతులు, పసునూరి రమేష్ పద్మ దంపతులు పాల్గొన్నారు. కళ్యాణ్ ఉత్సవం అనంతరం భక్తులకు స్వామీ అమ్మవారి తీర్థప్రసాదాలు అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.

## కేంద్రం పెంచిన గ్యాస్, పెట్రోల్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలి

**కట్టంగూర్, జూన్ 7, ప్రభాతవార్త,**

కేంద్ర ప్రభుత్వం గ్యాస్, పెట్రోల్ ధరలను విపరీతంగా పెంచుతూ ప్రజలపై మోపుతున్న అదనపు భారాన్ని తక్షణమే ఉపసంహరిం చుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు గజ్జి రవి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తాజాగా 14.5 కేజీల గ్యాస్ సిలిండర్‌పై రూ. 29 పెంచడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం కట్టంగూరు లో ఒక ప్రకటన విడుదల చేస్తూ నిరంతరం పెరుగుతున్న గ్యాస్, పెట్రోల్ ధరల మూలంగా పేద, మధ్యతరగతి ప్రజానీకం బతుకులు ఛిన్నభిన్నమవుతు న్నాయని, వారు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం నల్లగొండ జిల్లాలోనే ఈ పెరిగిన గ్యాస్ ధరల వల్ల ప్రజలపై సుమారు రూ. 1.30 కోట్ల అదనపు భారం పడుతోందని ఆయన లెక్కలతో సహా వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలు ప్రజా వ్యతిరేకంగా ఉన్నాయని గజ్జి రవి విమర్శించారు. అహోరాత్రులు, ఆరుగాలం కష్టపడి రైతు పండించిన పంటకు కనీస గిట్టుబాటు ధర కల్పించలేని ఈ ప్రభుత్వాలు ప్రజలపై, రైతులపై మాత్రం గ్యాస్, పెట్రోల్ భారాన్ని మోపుతూ వారి నడ్డి విరుస్తున్నా యని ఆయన మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, రైతు వ్యతిరేక విధానాలపై ప్రజలంతా సంఘటితం కావాలని ఆయన పిలుపునిచ్చారు. హక్కుల సాధన కోసం, పెంచిన ధరలు తగ్గేంత వరకు ప్రభుత్వాలపై రాజీలేని పోరాటానికి ప్రజలు సిద్ధం కావాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, పెంచిన గ్యాస్ ధరను తగ్గించి పేద ప్రజలకు ఉపశమనం కలిగించాలని గజ్జి రవి డిమాండ్ చేశారు.

విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు దిశా నిర్దేశం చేసారు. లక్షలు వెచ్చించి నాలుగేళ్ల అనేక వ్యయ ప్రయాసలకోర్చి ఇంజనీరింగ్ పూర్తి చేసినప్పటికీ ఉపాధి అవకాశాలు లేక ఎంతోమంది విద్యార్థులు ఆవేదన చెందుతున్నారన్నారు. నల్లగొండ స్థానికుడైన సాందీప్ కోణం తన సొంత నేల మీద మమకారంతో గ్రామీణ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలన్న సంకల్పంతోనే ఈ ఇంజనీరింగ్ కెరీర్ కౌన్సిలింగ్ గైడెన్స్ ను నిర్వహిస్తున్నట్లు వివరించారు. రాబోయే రోజుల్లో ఏఐ ప్రభంజనం విపరీతంగా ఉండబోతోందని చెప్పారు. దేశంలోనే ప్రప్రథమంగా ˜ఏఐ ఆధారిత బీటెక్ ఎకోసిస్టమ్‌తో రూపొందించిన ఏఐ ప్రొఫ్ కంపెనీ సేవలను వినియోగించు కోవటం మెరుగైన ఫలితాలను ఇస్తుందని తెలిపారు. ఇంజినీరింగ్ విద్యార్థుల ఆశలను నిజం చేస్తూ వారి తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఏఐ ప్రొఫ్ అనూహ్యంగా దోహదపడు తుందని పేర్కొన్నారు. ఏఐ బీటెక్ ఇంజినీరింగ్ విద్యార్థులను లక్ష్యం వైపుకు తీసుకెళ్లడమే కాకుండా విజయం సాధించేలా చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు అజ్మీర భాను ప్రకాష్, మనీష్, కోణం ఫౌండేషన్ ప్రతినిధులు స్నేత, నవ్య, శ్రీనివాస్, అంజి, పరశురామ్ పాల్గొన్నారు.

## పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షునిగా పెండెం శ్రీనివాస్



**యాదగిరిగుట్ట, జూన్ 7 ప్రభాతవార్త**

తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షునిగా పెండెం శ్రీనివాసు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో ఎన్నికల అధికారి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి చేరాల మురళీ కృష్ణ ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించి నియామక పత్రాన్ని అందజేశారు. కార్యదర్శిగా రచ్చ గణేష్ ప్రసాద్, సహా అధ్యక్షులుగా బడుగు పాండు, ఉపాధ్యక్షులుగా ఉదారు బలరాం, మేడిశెట్టి జీవన్ కుమార్, కైరం కొండ బాలమణి, సహాయ కార్యదర్శులుగా పాసికంటి పవన్ కుమార్, ఎలగందుల శ్రీకాంత్ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా నుంచు వెంకటయ్య, గంజి నాగేశ్వరరావు, ప్రచార కార్యదర్శిగా బింగి చక్రపాణి, కార్యవర్గ సభ్యులు మీన సురేందర్, తుమ్మ కృష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు పెండెం శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశాలి ఉద్యోగులు ఐక్యంగా ఉండాలని ,రాబోవు రోజుల్లో టిపియూఎస్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు , పద్మశాలి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈనెల 13, 14 వ తేదీల్లో నిర్వహించే రాష్ట్రస్థాయి పద్మశాలి ఉద్యోగ ప్రతినిధుల 4 వ సమావేశానికి పద్మశాలి ఉద్యోగుల సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

## గోదావరి నీటి సరఫరా రెండు రోజులు నిలిపివేత

**తుర్కపల్లి, జూన్ 7 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలోని 700 ఎం ఎం, ఎం ఎం డి ఐ పైప్ లైన్ లో పెద్ద లీకేజీలు ఏర్పడిన కారణంగా మరమ్మత్తుల పనులు చేపట్టడం జరుగుతుందని మిషన్ భగీరథ కార్యనిర్వాహక ఇంజనీర్ కరుణాకరన్ తెలిపారు. ఈ మరమ్మత్తుల కారణంగా గోదావరి నీటి సరఫరాను 8 వ తేదీ నుండి 9 వ తేదీ వరకు తాత్కాలికంగా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. దీనివల్ల జిల్లాలోని ఆలేరు (18) ఆత్మకూరు ( 12) భువనగిరి ( 1) మోటకొండూర్ (24) యాదగిరిగుట్ట (26) రాజాపేట (33) గుండాల ( 23) తుర్కపల్లి ( 5) మండలాల్లో గ్రామాల్లో, యాదగిరిగుట్ట దేవస్థానం, యాదగిరిగుట్ట మున్సిపాలిటీ, ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం ( 142 )ఆవాసాలకు నీటి సరఫరా నిలిపివేయబడుతుందని అన్నారు. అందువల్ల ప్రత్యామ్నాయంగా స్థానిక నీటి వనరులను వినియోగించుకోవాలని సర్పంచులు, సెక్రటరీలను కోరుతున్నట్లు, గోదావరి నీటి సరఫరా తాత్కాలికంగా నిలిపివేయబడుతున్నందున ప్రజలు సహకరించాలని కోరుతున్నట్లు తెలిపారు

## పెట్రోల్, డిజిల్ ధరలు తగ్గేవరకు పోరాటం ఆగదు



**్డి మోటకొండూర్, జూన్ 07, ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించే వరకు పోరాటాలు ఆగవని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. ఆయన సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ ధర్నా పిలుపు మేరకు మండల కేంద్రంలో ఆదివారం కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా విజయవంతం చేయాలని కోరారు. అన్ని కార్మిక సంఘాలు ప్రజలు ధర్నాలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ,జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్,సిపిఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం, మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, బీరకాయల మల్లేష్,బొలగాని అశోక్,రేగు పాండు, జీవికలపల్లి గణేష్, ఏఐవైఎఫ్ అధ్యక్షులు కార్యదర్శులు బీరకాయల మధు, గొట్టిపాముల సునీల్, గిరబోయిన సుదర్శన్, గట్టి కొప్పుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# గుడిసె ఉంటే ఇల్లు ఖాయం

- అసంపూర్తి గృహాలకూ ఇందిరమ్మ అండ
- రెండో విడత మార్గదర్శకాలతో జిల్లాలో కొత్త ఆశలు
- 361 గుడిసె కుటుంబాలకు తొలి ప్రాధాన్యత..
- నిలిచిపోయిన నిర్మాణాలకూ ఆర్థిక సాయం
- 9,618 ఇళ్లలో ఇంకా 1,110 ప్రారంభం కాని నిర్మాణాలు.

**యాదాద్రి భువనగిరి బ్యూరో , ప్రభాతవార్త:**
పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం రెండో విడతలో కీలక మార్పులు చోటుచేసుకోవడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో వేలాది కుటుంబాలకు ఊరట లభించనుంది. ముఖ్యంగా గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు గతంలో వివిధ కారణాలతో అసంపూర్తిగా మిగిలిపోయిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకునేందుకు కూడా ప్రభుత్వ సహాయం అందించనున్నట్లు స్పష్టత రావడంతో గ్రామీణ ప్రాంతాల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మే 29న జారీ చేసిన ప్రత్యేక మార్గదర్శకాల ప్రకారం గుడిసెలేని గ్రామాలుగా, గృహ రహిత కుటుంబాలు లేని తెలంగాణ లక్ష్యంతో రెండో విడత అమలుకు శ్రీకారం చుట్టింది. జిల్లాలో ఇప్పటికే కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల భాగంగా మొత్తం 9,618 ఇళ్లు మంజూరి అయితే అందులో 1,110 ఇళ్లు ఇప్పటికీ ప్రారంభం కాలేదు. మరోవైపు 3,372 ఇళ్లు మాత్రమే పూర్తిస్థాయిలో నిర్మాణం పూర్తిచేసుకుని గృహప్రవేశాలకు చేరుకున్నాయి. మిగిలిన వేలాది ఇళ్లు వివిధ దశల్లో నిలిచిపోయి ఉన్నాయి. కొన్నిచోట్ల పునాదులు మాత్రమే వేయగా, మరికొన్ని చోట్ల గోడల వరకు నిర్మాణం జరిగి ఆగిపోయింది. ఇంకొన్ని ఇళ్లు పైకప్పు దశలో నిలిచిపోయాయి.

### జిల్లాలో 361 గుడిసెల కుటుంబాల గుర్తింపు..

రెండో విడతలో భాగంగా జిల్లాలో గృహరహితుల గుర్తింపు ప్రక్రియను అధికారులు వేగవంతం చేశారు. గ్రామ సభలు, క్షేత్రస్థాయి తనిఖీలు, ప్రజాప్రతినిధుల సూచనల ఆధారంగా ఇప్పటివరకు 361 కుటుంబాలు గుడిసెల్లోనే నివసిస్తున్నట్లు అధికారికంగా నిర్ధారించారు. వీరందరికీ రెండో విడతలో ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. వర్షాకాలంలో లీకేజీలు, ఎండాకాలంలో తీవ్ర ఉష్ణోగ్రతలు, పాములు, కీటకాల బెడదల మధ్య జీవనం సాగిస్తున్న కుటుంబాలను ముందుగా పక్కా ఇళ్లలోకి తీసుకురావాలన్నది ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలు ఏ రాజకీయ, సామాజిక ప్రభావాలకు అతీతంగా నేరుగా లబ్ధిదారుల జాబితాలోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

### అసంపూర్తి ఇళ్లకు ఊరటనిచ్చిన నిర్ణయం...

ఇప్పటివరకు నిర్మాణం ప్రారంభించి మధ్యలో ఆగిపోయిన ఇళ్ల యజమానులకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అత్యంత కీలకంగా మారింది. గతంలో పలు గృహ పథకాల కింద మంజూరైన ఇళ్లు, వ్యక్తిగతంగా నిర్మాణం ప్రారంభించి ఆర్థిక సమస్యలతో నిలిపివేసిన గృహాలు జిల్లాలో వేల సంఖ్యలో ఉన్నాయి. నిర్మాణ సామగ్రి ధరల పెరుగుదల, సిమెంట్, ఇనుము వ్యయాలు పెరగడం, కూలీల ఖర్చులు అధికమవడం, బ్యాంకు రుణాలు అందకపోవడం వంటి కారణాలతో అనేక మంది మధ్యలోనే నిర్మాణాలను నిలిపివేశారు. ఇలాంటి నిర్మాణాలను పూర్తి చేసుకుంటే ఇందిరమ్మ పథకం కింద ఆర్థిక సహాయం అందించేలా ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేయడం గృహ నిర్మాణ రంగంలో పెద్ద మార్పుగా భావిస్తున్నారు. దీంతో సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలు పూర్తయ్యే అవకాశాలు మెరుగుపడ్డాయి.

### నియోజకవర్గానికి రెండు వేల ఇళ్ల లక్ష్యం..

. రాష్ట్ర ప్రభుత్వం రెండో విడతలో ప్రతి నియోజకవర్గానికి సుమారు రెండు వేల ఇళ్ల చొప్పున మంజూరు చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో కొత్త లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ మరింత కఠినంగా మారనుంది. అర్హతలు, కుటుంబ ఆర్థిక పరిస్థితి, భూమి యాజమాన్యం, నివాస పరిస్థితులను సమగ్రంగా పరిశీలించిన తర్వాతే జాబితాలు ఖరారు చేయనున్నట్లు సమాచారం. జిల్లాలో ఇప్పటికే గ్రామ స్థాయి కమిటీలు, మండల స్థాయి అధికారులు లబ్ధిదారుల వివరాల సేకరణలో నిమగ్నమయ్యారు. గుడిసెల్లో నివసించే కుటుంబాలు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, అత్యంత పేద కుటుంబాలకు అధిక ప్రాధాన్యత దక్కే అవకాశం కనిపిస్తోంది.

### ఇలా నిర్మాణంలో ఆలేరు నియోజకవర్గం ముందంజ.

.. నిర్మాణం పూర్తిచేసుకున్న ఇళ్ల గణాంకాలను పరిశీలిస్తే జిల్లాలోని నియోజకవర్గాల మధ్య గణనీయమైన వ్యత్యాసం కనిపిస్తోంది.అత్యధికంగా ఆలేరు నియోజకవర్గంలో 1,524 ఇళ్లు పూర్తయ్యాయి. ఆ తర్వాత



భువనగిరి నియోజకవర్గంలో 1,040 ఇళ్లు పూర్తి అయ్యాయి. మునుగోడు నియోజకవర్గ పరిధిలో 418, తుంగతుర్తి పరిధిలో 210, నకిరేకల్ పరిధిలో 179 ఇళ్లు పూర్తైనట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. ఈ గణాంకాలు జిల్లాలో నిర్మాణాల వేగం ప్రాంతానికొకలా ఉన్నట్లు సూచిస్తున్నాయి. కొన్ని మండలాల్లో అధికారులు, ప్రజాప్రతినిధుల పర్యవేక్షణతో నిర్మాణాలు వేగంగా పూర్తవుతుండగా, మరికొన్ని ప్రాంతాల్లో నిధుల కొరత, సాంకేతిక సమస్యలు, లబ్ధిదారుల ఆర్థిక ఇబ్బందులతో పనులు నత్తనడకన సాగుతున్నాయి.

### వెయ్యికి పైగా ఇళ్లు ఎందుకు ప్రారంభం కాలేదు?.

.అధికార వర్గాల్లోనే ప్రస్తుతం చర్చనీయాంశంగా మారిన అంశం 1,110 ఇళ్లు ఇంకా ప్రారంభం కాకపోవడమే. లబ్ధిదారులకు భూమి వివాదాలు, కుటుంబ అంతర్గత సమస్యలు, ప్రభుత్వ సాయంతో మాత్రమే ఇల్లు పూర్తి కాదనే ఆర్థిక ఆందోళనలు, నిర్మాణ వ్యయాల పెరుగుదల వంటి అంశాలు ఇందుకు ప్రధాన కారణాలుగా భావిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో మంజూరైన ఇళ్ల స్థలాలపై వివాదాలు ఉండగా, మరికొన్ని చోట్ల లబ్ధిదారులు వలస వెళ్లడం వల్ల కూడా నిర్మాణాలు ప్రారంభం కాలేదని సమాచారం. ఈ సమస్యలను పరిష్కరించకపోతే రెండో విడత అమలులో కూడా ఇలాంటి పరిస్థితులు తలెత్తే ప్రమాదం ఉందని అధికారులు అంగీకరిస్తున్నారు.

### గుడిసెలేని గ్రామాల దిశగా అడుగులు...

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గుడిసెలేని గ్రామాలలక్ష్యం విజయవంతమైతే గ్రామీణ తెలంగాణ రూపురేఖలు మారనున్నాయి. జిల్లాలో ప్రస్తుతం గుర్తించిన 361 గుడిసె కుటుంబాలతో పాటు ఇంకా అర్హులైన కుటుంబాలను గుర్తించే ప్రక్రియ కొనసాగుతోంది. గ్రామాల వారీగా ప్రత్యేక సర్వేలు నిర్వహించి ఒక్క కుటుంబం కూడా మిగలకుండా పక్కా గృహాలు అందించాలన్న లక్ష్యంతో అధికారులు పనిచేస్తున్నారు. అయితే గతంలో కూడా గృహ పథకాల అమలులో ఎదురైన సమస్యలు, నిర్మాణ వ్యయాల పెరుగుదల, నిధుల విడుదలలో జాప్యం వంటి అంశాలు ఈసారి కూడా సవాళ్లుగా మారే అవకాశాలు ఉన్నాయి. అయినప్పటికీ తాజా మార్గదర్శకాలు పేదలలో కొత్త నమ్మకాన్ని నింపుతున్నాయి.

### ఇప్పుడు అందరి చూపు రెండో విడత జాబితాలపైనే.

.. గుడిసెల్లో జీవనం సాగిస్తున్న కుటుంబాలు, అసంపూర్తి ఇళ్ల యజమానులు, కొత్తగా దరఖాస్తు చేసుకున్న నిరుపేదలు ఇప్పుడు రెండో విడత లబ్ధిదారుల జాబితాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన లక్ష్యాలు క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో అమలైతే యాదాద్రి భువనగిరి జిల్లాలో వేలాది కుటుంబాలు శాశ్వత నివాస భద్రతను పొందనున్నాయి. పేదల జీవితాల్లో నిజమైన మార్పుకు ఇందిరమ్మ ఇండ్ల రెండో విడత కీలక మలుపు కానుందని స్పష్టమవుతోంది.

## పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షునిగా పెండెం శ్రీనివాస్ ఎన్నిక

**యాదగిరిగుట్ట, జూన్ 7 ప్రభాతవార్త**
తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షునిగా పెండెం శ్రీనివాసు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో ఎన్నికల అధికారి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి చేరాల మురళీ కృష్ణ ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించి నియామక పత్రాన్ని అందజేశారు. కార్యదర్శిగా రచ్చ గణేష్ ప్రసాద్, సహా అధ్యక్షులుగా బడుగు పాండు, ఉపాధ్యక్షులుగా ఉదారు బలరాం, మేడిశెట్టి జీవన్ కుమార్, కైరం కొండ బాలమణి, సహాయ కార్యదర్శులుగా పాసికంటి పవన్ కుమార్, ఎలగందుల శ్రీకాంత్ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా నుంచు వెంకటయ్య, గంజి నాగేశ్వరరావు, ప్రచార కార్యదర్శిగా బింగి చక్రపాణి, కార్యవర్గ సభ్యులు మీన సురేందర్, తుమ్మ కృష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు పెండెం శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశాలి ఉద్యోగులు ఐక్యంగా ఉండాలని ,రాబోవు రోజుల్లో టిపియూఎస్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు , పద్మశాలి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈనెల 13, 14 వ తేదీల్లో నిర్వహించే రాష్ట్రస్థాయి పద్మశాలి ఉద్యోగ ప్రతినిధుల 4 వ సమావేశానికి పద్మశాలి ఉద్యోగుల సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

## ఈ ఎస్ ఐ సదుపాయం సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే బీఎల్ఆర్



**మిర్యాలగూడ, జూన్ 7 ప్రభాతవార్త**
నియోజకవర్గ పరిధిలో ఉన్న వివిధ రంగాల ఉద్యోగులు కార్మికులు ఈఎస్ఐ సదుపాయం సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి కోరారు. ఆదివారం పట్టణంలోని అంజిరెడ్డి రివర్ హాస్పిటల్లో ఈఎస్ఐ సేవా కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. వ్యాపార వాణిజ్య పరిశ్రమ రంగాల్లో మిర్యాలగూడ విస్తరించినందున పరిసర ప్రాంతాల్లోని వేలాది మంది ఈ ఎస్ ఐ కార్డు దారులకు కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యం అందుబాటులో తేవడం శుభసూచకం అన్నారు. ఈఎస్ఐ పరిధిలోకి వచ్చే కార్మికులు, వారి కుటుంబ సభ్యులు రూపాయి ఖర్చు లేకుండా నాణ్యమైన వైద్య సేవలు పొందవచ్చని, అనారోగ్యం బారిన పడిన వారు ఆధునిక వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఇంటర్నేషనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ వెంకట్రావు, ప్రముఖ ఇంటెన్సివిస్ట్, క్రిటికల్ కేర్ ఫిజిషియన్ డాక్టర్ మహేష్, ఇంటెన్సివ్ కేర్ క్రిటికల్ కేర్ ఐసీయూ స్పెషలిస్ట్ డాక్టర్ నరేష్, ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ సుబ్బారెడ్డి, ప్రముఖ ల్యాపరోస్కోపిక్ సర్జన్ డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ అంజిరెడ్డి గ్రూప్ చైర్మన్ డాక్టర్ అంజిరెడ్డి, సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డా. లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఆస్పత్రి సూపర్వైజర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారిని దర్శించుకున్న మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్



**యాదగిరిగుట్ట జూన్ 07, (ప్రభాత వార్త ):**
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం లో ఆది వారం శ్రీ స్వామి అమ్మవార్లను మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు పూలమాలతో స్వాగతం పలికారు. గర్భాలయం లోని స్వామి అమ్మవార్ల కు ప్రత్యేక పూజలతో పాటు స్వామివారి సువర్ణ పుష్పార్చనను గావించారు. అనంతరం ఆయనకు ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఘనంగా ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో భవాని శంకర్, ఆలయ ప్రధాన అర్చకులు సురేంద్రాచార్యులు, మాధవాచార్యులు శ్రీనాథ్ ఆచార్యులు శ్రీధరాచార్యులు నరేష్ కుమార్ ఆచార్యులు వేద పండితులు, అధికారులు శంకర్ నాయక్ శ్రవణ్ కుమార్, స్థానిక నాయకులు గుంటుపల్లి సత్యనారాయణ లింకలపల్లి శ్రీనివాస్ అశోక్ కుమార్ రంగా సత్యనారా యణ తదితరులు పాల్గొన్నారు.

## చెత్త సేకరణకు ఇక నాలుగు డబ్బాలు....

.రాజపేట, జూన్ 7: ప్రభాతవా

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు చెత్త నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు గ్రామపంచాయతీలు కొత్త విధానాన్ని అమలు చేస్తున్నాయి. ఇకపై ఇంటింటి నుంచి వచ్చే చెత్తను నాలుగు వేర్వేరు డబ్బాల్లో సేకరించేలా చర్యలు చేపడుతున్నారు. ఈ విధానం ద్వారా తడి, పొడి, ప్లాస్టిక్, ప్రమాదకర వ్యర్థాలను వేర్వేరుగా సేకరించి శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించనున్నారు. ప్రస్తుతం చాలా చోట్ల అన్ని రకాల వ్యర్థాలను ఒకే చోట వేయడం వల్ల చెత్త నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనివల్ల పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు రీసైక్లింగ్ ప్రక్రియ కూడా ప్రభావితమవుతోంది. ఈ సమస్యలకు పరిష్కారంగా నాలుగు డబ్బాల విధానాన్ని అమలు చేయాలని అధికారులు నిర్ణయించారు. కొత్త విధానం ప్రకారం ఆకుకూరల అవశేషాలు, ఆహార పదార్థాల మిగులు వంటి తడి చెత్తను ఒక డబ్బాలో, కాగితాలు, గుడ్డలు, ఇతర పొడి వ్యర్థాలను మరో డబ్బాలో వేయాలి. ప్లాస్టిక్ వస్తువులను ప్రత్యేక డబ్బాలో, బ్యాటరీలు, బల్బులు, ఇతర ప్రమాదకర వ్యర్థాలను మరో డబ్బాలో వేయాల్సి ఉంటుంది. ఈ విధానం అమలుతో చెత్తను సులభంగా వర్గీకరించి రీసైక్లింగ్‌కు పంపించవచ్చని అధికారులు చెబుతున్నారు. తడి చెత్తతో సేంద్రియ ఎరువుల తయారీకి అవకాశం ఉండగా, ప్లాస్టిక్ వ్యర్థాలను పునర్వినియోగానికి ఉపయోగించవచ్చు. దీంతో చెత్త పరిమాణం తగ్గి పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందనుంది. గ్రామాల్లో పరిశుభ్రతను కాపాడేందుకు ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రతి ఇంటి వారు చెత్తను సరైన డబ్బాల్లో వేస్తే గ్రామాలు మరింత పరిశుభ్రంగా మారడంతో పాటు స్వచ్ఛ గ్రామాల లక్ష్యం సాకారం అవుతుందని పేర్కొంటున్నారు. నాలుగు డబ్బాల విధానం విజయవంతమైతే గ్రామీణ ప్రాంతాల్లో చెత్త నిర్వహణలో గణనీయమైన మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు.

# గురువులే నా జీవితానికి మార్గదర్శకులు

రాజాపేట జూన్ 7 ప్రభాతవార్త

మనిషి జీవితంలో తల్లిదండ్రులు జన్మనిస్తే, గురువులు జీవితానికి దిశానిర్దేశం చేస్తారని తుర్కపల్లి మండలం దేవోజ్ తండాకు చెందిన ఉపాధ్యాయురాలు ధీరవత్ రజిత అన్నారు. తన జీవితంలో గురువులు శేఖర్ సార్, నిర్మల మేడమ్ పాత్రను గుర్తు చేసుకుంటూ ఆమె భావోద్వేగానికి గురయ్యారు. తుర్కపల్లి మండలం దేవోజ్ తండాకు చెందిన ధీరవత్ మోతీరం, ధీరవత్ శాంతి దంపతుల కుమార్తె అయిన రజిత మారుమూల గ్రామంలో జన్మించి పెరిగారు. సాధారణ కుటుంబ నేపథ్యం ఉన్నప్పటికీ ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగారు. 2024 డీఎస్సీలో ఉపాధ్యాయ ఉద్యోగం సాధించి ప్రస్తుతం రాజాపేట మండలం లక్ష్మక్కపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. బొమ్మలరామారం మండలం కందిళ్లకుంట తండాకు చెందిన శ్రీనుతో ఆమె వివాహం జరిగింది. భర్త ప్రోత్సాహం సైతం సెల్యూట్ చేస్తుంది. ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ, "ముందుగా నా తల్లిదండ్రులు ధీరవత్ మోతీరం, ధీరవత్ శాంతి గారికి పాదాభివందనాలు. నన్ను కన్నది వారు



అయినప్పటికీ, నేడు నేను సమాజంలో గౌరవప్రదమైన స్థాయిలో నిలబడేందుకు కారణమైన వారు నా గురువులు శేఖర్ సార్, నిర్మల మేడమ్" అని తెలిపారు. తనలోని ప్రతిభను గుర్తించి, నాపై నాకే నమ్మకం కలిగించిన వారు తన గురువులేనని ఆమె పేర్కొన్నారు. నిరుత్సాహానికి గురైన ప్రతిసారి ధైర్యం చెప్పి లక్ష్యం వైపు నడిపించారని, ప్రతి అడుగులోనూ అండగా నిలిచి తన విజయాన్ని తమ విజయంగా భావించారని తెలిపారు. నాకు ఉపాధ్యాయ ఉద్యోగం వచ్చిన రోజు నా కంటే, నా తల్లిదండ్రుల కంటే ఎక్కువ సంతోషించింది నా గురువులే. వారి కళ్లలో కనిపించిన ఆనందం జీవితాంతం మరచిపోలేని జ్ఞాపకం" అని రజిత భావోద్వేగంతో చెప్పారు. శేఖర్ సార్ గురించి మాట్లాడుతూ, "ప్రతి విద్యార్థి చదువుకోవాలి.. జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలి" అనేదే ఆయన తపన అని తెలిపారు. విద్యార్థుల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ, అవసరమైన వారికి సహాయం చేయడంలో ఎప్పుడూ ముందుంటారని కొనియాడారు. స్వార్థం, కల్మషం లేని వ్యక్తిత్వంతో ఎందరో విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. అదేవిధంగా నిర్మల మేడమ్ విద్యార్థుల పట్ల అపారమైన ప్రేమ, ఆప్యాయత చూపిస్తూ తల్లి మమకారంతో ప్రోత్సహిస్తారని, విద్యార్థుల విజయాలను తమ కుటుంబ విజయాలుగా భావించే అరుదైన గురువుల్లో ఆమె ఒకరని తెలిపారు. తల్లిదండ్రులు నాకు జన్మనిస్తే, నా గురువులు నాకు జీవితాన్ని ప్రసాదించారు. వారి ఆశీస్సులు, మార్గదర్శకత్వం నా జీవితాంతం నాకు ప్రేరణగా నిలుస్తాయి. నేను కూడా ఉపాధ్యాయురాలిగా మరెందరో విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తాను" అని ధీరవత్ రజిత పేర్కొన్నారు.

# ప్రత్యేక అవసరాలు గల పిల్లలకి భవిత కేంద్రాలు ఓ వరం..

## . లక్ష్యాలను నెరవేస్తున్న రాజపేట సెంటర్...

.. రాజాపేట, జూన్ 7 ప్రభాతవార్త

జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర శిక్ష విభాగం ఆధ్వర్యంలో నడుస్తున్న భవిత కేంద్రాలు ప్రత్యేక అవసరాలు గల పిల్లల పాలిట ఒక గొప్ప వరంగా మారింది. . దివ్యాంగ, మానసిక శారీరక సవాళ్లు ఎదుర్కొంటున్న చిన్నారులకు సాధారణ జీవితాన్ని, నాణ్యమైన విద్యను అందించడమే ఈ కేంద్రాల ముఖ్య ఉద్దేశం. ఈ కేంద్రాలకు సంబంధించిన ముఖ్యమైన విషయాలు, వాటిని ఉపయోగించుకునే విధానం కింద ఇవ్వబడింది. భవిత కేంద్రాల ముఖ్యమైన విషయాలు : భవిత కేంద్రాలు కేవలం చదువు చెప్పే పాఠశాలలు మాత్రమే కావు, ఇవి పిల్లల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడే పునరావాస కేంద్రాలు. ప్రత్యేక ఉపాధ్యాయుల పర్యవేక్షణ: ప్రతి కేంద్రంలో వైద్య విధానాలు, ప్రత్యేక బోధనలో శిక్షణ పొందిన ఐ.ఈ.ఆర్.పి, ప్రత్యేక ఉపాధ్యాయులు అందుబాటులో ఉంటారు. వీరు పిల్లల మానసిక, శారీరక స్థితిని బట్టి ప్రత్యేక బోధనా పద్ధతుల ద్వారా శిక్షణ ఇస్తారు. థెరపీ సేవలు: పిల్లల్లో శారీరక



చలనాలను మెరుగుపరచడానికి వారానికి ఒకసారి నిపుణులైన ఫిజియోథెరపిస్టుల ద్వారా ఉచితంగా ఫిజియోథెరపీ సేవలు అందిస్తారు. ఫిజియోథెరపిస్ట్ రాజపేట భవిత సెంటర్కు మచ్చ స్రవంతి విశేష సేవలు అందిస్తున్నారు. అవసరమైన చోట స్పీచ్ థెరపీ (మాటల శిక్షణ) కూడా ఇస్తారు. ఉచిత ఉపకరణాల పంపిణీ: అలింకో వంటి ప్రభుత్వ సంస్థల సహకారంతో విద్యార్థుల అవసరాలకు తగ్గట్టుగా ఉచితంగా వీల్ చైర్స్, వినికిడి యంత్రాలు ట్రై సైకిళ్లు, క్రచెస్, బ్రెయిలీ కిట్లను అసెస్మెంట్ క్యాంపుల ద్వారా పంపిణీ చేస్తారు. పాఠశాల సంసిద్ధత : తీవ్రమైన వైకల్యం



ఉన్న పిల్లలకు నేరుగా పాఠశాల వాతావరణం అలవాటు కావడం కష్టం. కాబట్టి, భవిత కేంద్రాలలో వారికి కనీస జీవన నైపుణ్యాలు (స్నానం చేయడం, బట్టలు వేసుకోవడం, తినడం వంటివి) సామాజిక నైపుణ్యాలు నేర్పి, ఆపై సాధారణ పాఠశాలల్లో చేర్పించడానికి సిద్ధం చేస్తారు. హోమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ : అసలు కేంద్రానికి రాలేని తీవ్రమైన వైకల్యం గల పిల్లల కోసం వారాంతాల్లో (ఉదాహరణకు శనివారాల్లో) ఐ.ఈ.ఆర్.పి లు నేరుగా వారి ఇంటికే వెళ్లి విద్యాబుద్ధులు, నైపుణ్యాలు నేర్పుతారు. ప్రభుత్వ ఆర్థిక సహాయాలు అలవెన్సులు: భవిత కేంద్రాలలో నమోదైన విద్యార్థులకు ప్రభుత్వం పలు రకాల ఆర్థిక సదుపాయాలను కల్పిస్తుంది: అలవెన్స్ / సదుపాయంవివరాలు రవాణా భత్యం కేంద్రానికి వచ్చి వెళ్లడానికి నెలకు సుమారు ..500 అందిస్తారు. ఎస్కార్ట్ అలవెన్స్ తోడుగా వచ్చే తల్లిదండ్రులు, సంరక్షకునికి నెలకు ..550 ఇస్తారు. గర్ల్స్ స్టైఫండ్ ప్రత్యేక అవసరాలు గల బాలికల ప్రోత్సాహానికి నెలకు ..200 అందిస్తారు. రీడర్ అలవెన్స్ దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు చదివి వినిపించే వారికి రీడర్ అలవెన్స్ ఉంటుంది. స్కాలర్‌షిప్‌లు ఉన్నత తరగతుల (9 నుంచి 12వ తరగతి) దివ్యాంగ విద్యార్థులకు వార్షిక స్కాలర్‌షిప్‌లు అందుతాయి. మధ్యాహ్న భోజనం కేంద్రానికి వచ్చే పిల్లలందరికీ సమీప ప్రభుత్వ పాఠశాలల ద్వారా ఉచిత మధ్యాహ్న భోజనం అందుతుంది. భవిత కేంద్రాలను ఉపయోగించుకునే విధానం : గ్రామంలో లేదా పరిసర ప్రాంతాలలో ఎవరైనా ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఉంటే, వారిని భవిత కేంద్రంలో చేర్పించడానికి ఈ విధానాన్ని అనుసరించాలి: సమీప కేంద్రాన్ని గుర్తించడం మండల పరిధిలోప్రతి మండల కేంద్రంలో, ఒక ముఖ్యమైన ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో భవిత కేంద్రం ఉంటుంది. స్థానిక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని, మండల విద్యాధికారిని సంప్రదించి కేంద్రం ఎక్కడుందో తెలుసుకోవచ్చు. ఐ.ఈ.ఆర్.పి ల సంప్రదింపు ప్రాథమిక పరిశీల నకేంద్రంలోని ప్రత్యేక ఉపాధ్యాయుడిని కలిసి బాపతు గల బాబు/పాపను చూపించాలి. వారు ఆ పిల్లాడికున్న సమస్య (వినికిడి లోపం, దృష్టి లోపం, బుద్ధిమాంద్యం, అంగవైకల్యం లేదా ఆటిజం) ఏంటో ప్రాథమికంగా అంచనా వేస్తారు. సదరం సర్టిఫికెట్ నమోదు ప్రభుత్వ గుర్తింపు కొరకు పిల్లల వైకల్య శాతాన్ని ధృవీకరించే సదరం సర్టిఫికేట్, ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలను భవిత కేంద్రంలో సమర్పించి పేరు నమోదు చేసుకోవాలి. (సదరం సర్టిఫికేట్ లేకపోతే ఐ.ఈ.ఆర్.పి లు క్యాంపుల ద్వారా ఇప్పించడానికి సహాయం చేస్తారు). సౌకర్యాలు, శిక్షణ పొందడం రోజువారీ ప్రణాళిక పేరు నమోదు పూర్తయ్యాక, పిల్లల మానసిక స్థితిని బట్టి వారిని రోజువారీ క్లాసులకు, వారానికి కొన్ని రోజులు థెరపీల కోసం కేంద్రానికి తీసుకురావచ్చు. తీవ్రత ఎక్కువగా ఉంటే హోమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ కోసం ఉపాధ్యాయులను కోరవచ్చు. ముఖ్య గమనిక: ప్రభుత్వం నిర్వహించే మెడికల్ అసెస్మెంట్ క్యాంపుల ద్వారా ఈ పిల్లలకు ఉచితంగా జైపూర్ కాళ్లు, వినికిడి మిషన్లు అందడమే కాకుండా, శస్త్రచికిత్సలు అవసరమైన పిల్లలను గుర్తించి ఆరోగ్యశ్రీ, సర్వశిక్షా నిధులతో ఉచితంగా ఆపరేషన్లు కూడా



చేయిస్తారు. తల్లిదండ్రులు ఓపికతో, నమ్మకంతో భవిత కేంద్రాల సేవలను ఉపయోగించుకుంటే, ప్రత్యేక అవసరాలు గల పిల్లలు కూడా సమాజంలో తమ కాళ్లపై తాము నిలబడగలిగేలా ప్రయోజకులవుతారు. లక్ష్య సాధన దిశగా రాజాపేట : రాజపేట మండలంలోని భవిత సెంటర్ ప్రభుత్వ లక్ష్య సాధన దిశగా కొనసాగుతోంది. వేసవి సెలవులలో ఎంఈఓ చందా రమేష్ పర్యవేక్షణలో ఫిజియోథెరపీ పర్యవేక్షణలో జరిగింది. దివ్యాంగ విద్యార్థులకు ప్రతి సంవత్సరము అలింపు సంస్థ ద్వారా సహాయ ఉపకారణాలను అందిస్తున్నట్లు ఐ ఈ ఆర్ టి సంధ్యారాణి తెలిపారు.

## తోటి స్నేహితుల మధ్య కరాటే బాలు జన్మదిన వేడుకలు

రాజాపేట జూన్ 7 ప్రభాతవార్త

రాజాపేట మండలం రేణిగుంట గ్రామానికి చెందిన నీరటి బాల నర్సయ్య కరాటే బాలు జన్మదిన వేడుకలు చిన్ననాటి స్నేహితుల మధ్య జరిగింది. ఆదివారం మదన దుర్గమ్మ దగ్గర 1982 83 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల మధ్య ఘనంగా సంబరాలను జరుపుకున్నారు. సంబరాల్లో వారాల శ్రీనివాసు, ఎం. ఎస్. సత్యనారాయణ దాస్, గాండ్ల నరసింహారావు, ఊట్కూరి రమేష్ గౌడ్, ధర్మ మహేందర్ రెడ్డి, కె చంద్రయ్య బుడమ సత్యనారాయణ గుప్తా, తదితరులు పాల్గొన్నారు. మిత్రులందరికీ కేక్ కట్ చేయగా తోటి స్నేహితులు శాలువా పుష్పగుచ్చాలతో కరాటే బాలును సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టులకు దరఖాస్తులు

రాజాపేట , జూన్ 7 ప్రభాతవార్త

ప్రీ ప్రైమరీ పాఠశాలలలో ఇన్స్ట్రక్టర్,ఆయా పోస్టుల (అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి) భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు, మండలంలో 8 పాఠ శాలలకు ప్రీప్రైమరీ విభాగానికి ఒక ఇన్స్ట్రక్టర్, ఒక ఆయా పోస్టు మంజూరు ప్రభుత్వం మంజూరు చేసినట్లు రాజాపేట మండల విద్యాధికారి చందా రమేష్ తెలిపారు. దరఖాస్తులు ఈ నెల 16 తేదీ వరకు దరఖాస్తులు ఇవ్వాలని తెలిపారు. నియామకాలు పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన నియమించడం జరుగు తుందని తెలిపారు. ప్రతి విద్యా సంవత్సరంలో 10 నెలల పాటు మాత్రమే గౌరవ వేతనం చెల్లించబడుతుంద న్నారు. ఈ నియామక ప్రక్రియ కోసం నలుగురు సభ్యు లతో మండల స్థాయి కమిటీ ఏర్పాటు, అట్టి కమిటీలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపిడీవో), మండల విద్యాధికారి(ఎంఈవో), కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయుడు, మంజూరు కాబడిన ప్రీ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఇన్స్ట్రక్టర్కు గౌరవ వేతనం రూ. 8,000/, ఆయాకు రూ.6,000/లు ప్రతి నెలకు గౌరవ



వేతనాన్ని ప్రతి విద్యా సంవత్సరంలో 10నెలల పాటు ఏపీపీసీ నిధుల ద్వారా చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఇన్స్ట్రక్టర్కు అర్హతలు ఇంటర్మీడియట్, డీఈడీ, ప్రాథమిక బోధనలో అర్హత కలిగిన వారికి ప్రధాన్యత, ఆయాకు అర్హతలు 7వ తరగతి ఉత్తీర్ణత ఉండాలని, వయస్సు 18 సంవత్సరాలు నుంచి 44సంవత్సరాల మధ్య ఉండాలన్నారు. అదే గ్రామానికి చెందిన వారు అయి ఉండి నివాసం ఉండాలి. అవసరమైన పత్రాలు.. విద్యార్హతల సర్టిఫికెట్లు, బోనా ఫైడ్, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, నివాస ధృవీ కరణ పత్రం, పాస్ పోర్టు సైజ్ ఫొటోలు అర్హులైన మహిళా అభ్యర్థులు తమ దరఖాస్తులను సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుల కార్యాలయంలో సమర్పించగలని తెలియజేశారు. రాజాపేట మండలంలోని సింగారం, పాముకుంట, బొందుగుల, పుట్టగూడెం,, చల్లూరు, దూది వెంకటాపురం, రఘునాథపురం, బేగంపేట గ్రామ పాఠ శాలలో ఖాళీలు ఉన్నాయని, అభ్యర్థులు అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాలల్లో ఎంపికైన అభ్యర్థులు తమ విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ప్రీ ప్రైమరీ పాఠశాలలో ఆయాలుగా (మహిళలు) పనిచేయుటకు 8 పోస్టులు ఖాళీలు ఉన్నట్లు ఎంఈవో తెలిపారు. స్థానిక మండలానికి చెందిన వ్యక్తిగా తహసీల్దార్ నుంచి ధ్రువీకరణ పత్రం చూయించాల్సి ఉంటుందని తెలిపారు. మండల పరిధిలోని స్థానికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని చెప్పారు.

## ధర్మాన్ని పాటిస్తేనే లోకానికి రక్షణ : స్వామి పరిపూర్ణానంద



ఆలేరు, జూన్ 7 ప్రభాతవార్త:

ధర్మాన్ని మనం పాటిస్తే అది మనల్ని రక్షిస్తుందని, ధర్మాన్ని అనుసరించే వారిని కాపాడితే లోకకల్యాణం జరుగుతుందని కాకినాడ శ్రీపీఠాధిపతి స్వామి పరిపూర్ణానంద అన్నారు. ఆదివారం ఆలేరు మండలం కొలనుపాకలోని శ్రీ మాతా పితృ గోక్షేత్రంలో వారం రోజులుగా నిర్వహించిన శ్రీమద్భాగవత సప్తాహ మహోత్సవాల పూర్ణాహుతి సందర్భంగా ఆయన ఫోన్ సందేశం ద్వారా భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. అందరి సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ శ్రీ మాతా పితృ గోక్షేత్రంలో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. శ్రీ మాతా పితృ గోక్షేత్రం అధ్యక్షులు బిజుమళ్ల బిందుమాధవ శర్మ మాట్లాడుతూ, గోక్షేత్రంలో విశేషంగా నిర్వహించిన భాగవత సప్తాహంలో ఆలేరు, కొలనుపాకతో పాటు హైదరాబాద్కు చెందిన వందలాది మంది భక్తులు పాల్గొన్నారని తెలిపారు. వారం రోజుల పాటు జరిగిన కార్యక్రమాలు భక్తులను ఆధ్యాత్మిక చింతన వైపు నడిపించాయని అన్నారు. సప్తాహ మహోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం చండీహోమం, పూర్ణాహుతి, మహా అన్నదాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# భక్తులతో నిండిన యాదగిరి కొండ

యాదగిరిగుట్ట జూన్ 07,(ప్రభాత వార్త ):

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మి నారసింహ స్వామి దేవస్థానం లో ఆదివారం అందులోనూ వేసవి సెలవులు దగ్గర పడుతుండడం త్వరలో పాఠశాలల ప్రారంభం కాబోతుండడంతో అనూహ్యంగా భక్తుల రద్దీ పెరిగింది.ఈ సందర్భంగా భక్తుల రద్దీ పెరిగిందని దేవస్థానం అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు గర్భాలయం, క్యూలైన్లు, ప్రత్యేక



దర్శనం లైన్లు,ప్రసాద విక్రయశాల క్యూలైన్లు, కొండ కింద గల విష్ణు పుష్కరిణి, సత్యనారా



యణ వ్రత మండపం, అన్నదాన సత్రం, తదితర దేవస్థాన ఆలయ పరిసరాలన్నీ భక్తులతో కిటకిట లాడాయి. స్వామివారి పుష్కరి ణిలో భక్తులు పుణ్యస్నా నాలు ఆచరించి స్వామి అమ్మ వార్లను దర్శించుకున్నారు. సెలవు దినం పురస్కరించు కొని భక్తులు ఉదయం నుంచి క్యూలైన్లలో భక్తులు నిలుచు న్నారు. స్వామి వారి దర్శ నానికి సుమారు 5 గంట ల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. స్వామి అమ్మవార్ల ను సుమారు 45 వేల మంది భక్తులు దర్శించు కున్నట్లు దేవస్థానం అధికా రులు తెలిపారు. సత్యనారా యణ వ్రత మండపం కళ్యాణకట్ట విష్ణు పుష్కరిణి తది తర ప్రాంతాలన్నీ భక్తులతో నిండిపోయాయి. నైరుతి రుతుపవనాల కారణంగా కురిసిన వర్షాలు చల్లదనాన్ని ఇవ్వడంతో భక్తులు స్వామి వారి దర్శనానికి మెట్ల మార్గాన కొండపైకి చేరుకు న్నారు. చిన్నారులు వృద్ధుల కోసం దేవస్థానం ప్రత్యేక బ్యాటరీల సహాయంతో నడిచే వాహనాలను దేవస్థానం అందుబాటులోకి



తెచ్చింది. వీటి సహాయంతో కొండ పైన గల బస్టాండ్ వద్ద నుంచి స్వామి వారి తూర్పు రాజ గోపురం వరకు చేరుకున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తుర్కపల్లి, జూన్ 7 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004 2005 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. 21 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు ఒకరినొకరు కలుసుకొని గత జ్ఞాపకాలను గుర్తుచేసుకొని, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, శ్రీనివాస్, దినేష్, అరుణ, వీనిల లను పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయిలో స్థిరపడితే మొదటగా సంతోషపడేది గురువులే అని అన్నారు. ప్రభుత్వ బడుల్లో చదివే పేద విద్యార్థులకు ఏదోరకంగా సహాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు కర్రే ఉపేందర్ గౌడ్ ,కనకరాజు లు మాట్లాడుతూ 64 మందికి గాను 50 మంది విద్యార్థులు చదువుకున్న ప్రభుత్వ బడిలోనే కలుసుకున్నామన్నారు. చదువుకున్న ప్రభుత్వ పాఠశాలకు ఏదైనా చేయాలని తలంపుతో పూర్వ విద్యార్థులు సొంత ఖర్చులతో అంద వికారంగా ఉన్న పదవ తరగతి గదులకు పెయింటింగ్ వేయించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అండగా ఉంటామని అన్నారు. వివిధ రకాల వంటకాలతో అందరూ భోజనాలు ముగించుకొని ఉదయం నుండి సాయంత్రం వరకు ఉల్లాసంగా గడిపినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# ఆలయంలో సుదర్శన హోమం

యాదగిరిగుట్ట జూన్ 07 (ప్రభాత వార్త):

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో ఆది వారం స్వామి అమ్మ వార్ల కు సుదర్శన నరసింహ హోమాన్ని ఆలయ అర్చకులు నిర్వహించారు. సందర్భంగా స్వామి అమ్మవార్ల కు విశేష పూజలను, యాగశాలలో హోమాలను, స్వామి అమ్మ వార్లకు విశేష సేవను నిర్వహించారు. ఈ సంద ర్భంగా స్వామి అమ్మ వార్లకు ఉదయం పంచామృ తాలతో అభిషేకం గావించారు. అనం తరం స్వామి అమ్మ వార్లకు పట్టు వస్త్రాలను ధరింపజేసి వివిధ రకాల పుష్పమాలి కలతో శుభాయ మానం గా అలంకారంచేశారు. అనంతరం స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలను చేసిన అనంతరం ఉత్సవమూర్తులను సేవలో అధి ష్ఠింపజేసి ఆలయ తిరు మాడ వీధులలో ఊరేగింపు నిర్వహించి చారు. యాగశా లలో సుదర్శన నారసింహం లక్ష్మీ గరుడ వంటి దేవతల మూలమం త్రాలతో హవనం నిర్వహించా రు.అలాగే సాయంత్రం వేళ అమ్మవారిని ప్రత్యేక సేవలో అదిష్టింపజేసి ఆలయ తిరుమడ వీధులలో మంగళ వాయిద్యాలతో భాజ భజంత్రీలతో వేద పండితుల వేదనాదాలు,వేదమంత్రాల మధ్య



సుమారు గంట పాటు సేవను ఊరేగింపు చేశారు . ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సురేంద్ర చార్యులు, కిరణ్ కుమార్ ఆచార్యులు, శ్రీధరాచార్యు లు, వజ్జల లక్ష్మణాచార్యులు, నరేష్ కుమార్ ఆచార్యులు, ఆలయ అధికారులు సురేం దర్ రెడ్డి చంద్రమోళి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 2.67 కోట్ల రూపాయల మెయింటెనెన్స్ పనుల్లో అనుమానాలు

రాజాపేట జూన్ 7 ప్రభాతవా

రాజాపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల లో మెయింటెనెన్స్ పనుల్లో నాణ్యత లోపం ఉందని బిజెపి మాజీ ఎంపీటీసీ దాచేపల్లి రాజు ఆరోపించారు. ఆదివారం ఆయన వివరాలు తెలుపుతూ అంతకు ముందు రోజు బృందం పనులను పరిశీలించిన అతి చెప్పారు. 2.67 కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయినట్లు వివరించారు. స్థానికంగా పెయింటర్స్ కి అవకాశం కలిగించకపోవడం పట్ల కొద్దిసేపు పనులను రాజాపేట పెయింటర్స్ అసోసియేషన్ అడ్డుకున్నారు. మెయింటెనెన్స్ పనులపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి పరిశీలించి చర్యలు తీసుకోవాలని దాచేపల్లి రాజు డిమాండ్ చేశారు